ఆదివారం
గత వారం వార్త ఆదివారంపై ఓ కన్నేయ్యండి
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com
WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

నేడు బీహార్ అసెంబ్లీలో నితీశ్ బలపరీక్ష
5లో

16న కార్మిక, కర్షక సంఘాల గ్రామీణ బంద్

తాడేపల్లిగూడెం
fb.com/vaartha
Published from Tadepalligudem, Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda,Srikakulam
12-2-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 10+4 పేజీలు: 12 వెల: 6.50

# లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి 370పైగా సీట్లు

## మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోడీ ధీమా



**జబువా, ఫిబ్రవరి 11:** వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి 370కి పైగా స్థానాలు కైవశం చేసుకుంటుందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ధీమా వ్యక్తం చేశారు. గత ఎన్నికలతో పోలిస్తే ఒక్కో బూత్‌లో 370 ఓట్లు అదనంగా పోలయ్యే చూడాలని, 370 స్థానాలకుపైగా బిజెపి గెలిచేలా ఆశీర్వదించాలని కార్యకర్తలను, ఓటర్లను కోరారు. ఆదివారం మధ్యప్రదేశ్‌లో పర్యటించిన ప్రధాని.. రూ. 7,550 కోట్లకుపైగా నిధులతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జబువా జిల్లాలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రసంగించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసమే తాను ఇక్కడికి రాలేదని.. ప్రజాసేవకుడిగా మాత్రమే వచ్చానని వ్యాఖ్యానించారు. మధ్యప్రదేశ్‌లోని డబుల్ ఇంజిన్ ప్రభుత్వం రెట్టింపు వేగంతో పనిచేస్తోందని కితాబు ఇచ్చారు. 'లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల మూడ్ ఎలా ఉండబోతోందో మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ద్వారా మీరు ఇప్పటికే చెప్పేశారు. అందుకే ఈసారి విపక్షాలకు చెందిన పెద్దనేతలు కూడా మళ్లీ మోడీ ప్రభుత్వమే వస్తుందని.. ఎన్డీయేకు 400 సీట్లు దాటుతాయని అంటున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన కాంగ్రెస్.. 2024లో తుడిచిపెట్టుకుపోవడం ఖాయం. ఆ పార్టీకి ఎన్నికల సమయం వస్తేనే గ్రామాలు, పేదలు, రైతులు గుర్తుకొస్తారు. సికిల్‌సెల్ అనీమియాకు వ్యతిరేకంగా పలు కార్యక్రమాలు చేపట్టింది ఆదివాసీ ప్రజల ఆరోగ్యం కోసమే. కాంగ్రెస్‌నినాదం దోచుకోవడం, విభజించడమే. గుజరాత్‌లో గిరిజన ప్రాంతాల్లో పాఠశాలలు లేకపోవడంతో విద్యాభ్యాసం కోసం పిల్లలు కిలోమీటర్ల మేర నడవడంచూశాను.నేను సిఎం అయ్యాక ఆయాప్రాంతాల్లో స్కూళ్లను తెరిపించాను.

# ఎన్నికల శిక్షణ నెలాఖరులోగా పూర్తి

## ఇవిఎంల భద్రతపై అధికారులకు సిఇఒ ముఖేష్‌కుమార్ మీనా సూచనలు



**విజయవాడ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి :** సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ త్వరలో ప్రకటించనున్న నేపథ్యంలో అన్ని రకాల బృందాల శిక్షణా కార్యక్రమాలను ఈ నెలాఖరు కల్లా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో ఆయన మీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ఎన్నికల సంసిద్ధతకు ఓటర్ల జాబితా నవీకరణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన వెంటనే అమల్లోకి వచ్చే ఎన్నికల నియమావళి ప్రకారం ఫ్లయింగ్ స్క్వాడ్లు స్టాటిక్ సెర్వెలెన్స్ టీములు, వీడియో వ్యూయింగ్ టీములు, ఎలక్షన్ ఎక్స్పెండిచర్ మేనేజ్మెంట్ టీములు మరియు ఇతర బృందాల కార్యకలాపాలు ప్రారంభం అవుతాయన్నారు. ఈ నేపథ్యంలో ఆయా బృందాలు నిర్వహించాల్సిన విధులపై సమగ్ర అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతో వుందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకొని అన్ని రకాల బృందాల శిక్షణా కార్యక్రమాలను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు ఆయన సూచించారు. ఎన్నికల నిర్వహణ కౌంటింగ్‌లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి అవసరమైన శిక్షణా కార్యక్రమాలను మార్చి మాసంలో నిర్వహించుకోవచ్చున్నారు. పలువురు అధికారులను ఆర్ఓలుగా, ఏఆర్ఓలుగా ఇఆర్ఓలుగా ఏఇఆర్ఓలుగా అన్ని జిల్లాల్లో నియమించడం జరిగిందని >>2

# సాగులో కొత్త సంస్కరణలు

## అక్వాహబ్‌లకు రూ.646.90 కోట్ల వ్యయం

## ఎంసియుల కోసం రూ.942.77 కోట్లు

## పిడిఎస్ కోసం 60 గోదాములు, 1483 సేకరణ కేంద్రాలు

## అభివృద్ధి ప్రాజెక్టులపై కేంద్రీకరణ: సిఎం జగన్



**విజయవాడ,ఫిబ్రవరి11,,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ దృష్టిని ఆకర్షించేదిశలో రాష్ట్రంలో వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేస్తున్నామని ఏపీ సీఎం జగన్ స్పష్టంచేసారు.ఇందులో భాగంగా రైతుల ప్రయోజనాల కోసం వ్యవసాయరంగంలో పలు ప్రాజెక్టులను ఏపీ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని వస్తోందని వివరించారు.ఇందులో భాగంగా వ్యవసాయ అనుబంధ రంగాల్లోను ప్రభుత్వం పలు నూతన సాంకేతిక విధానాలతో పాటుగా కీలక సంస్కరణలు చేపడుతుంది.వ్యవసాయ,సమాచార,సీఎంవో శాఖల ద్వారా లభించిన వివరాలను అనుసరించి ఆయా ప్రాజెక్టులపై విస్తృత ప్రచారం చేయాలని అధికార యంత్రాంగాన్నిసీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.అగ్రి ఇన్‌ఫ్రా ఫండ్ (ఎఐఎఫ్) ప్రాజెక్టులు,వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ మార్కెటింగ్, ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య (ఎపిడిడిసిఎఫ్), మత్స్యశాఖ, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, పశు సంవర్ధక విభాగాల్లో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి ప్రాజెక్టులపై పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీకరించాలని సీఎం జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.ఈ ప్రాజెక్టులన్నీ నిర్ణీత సమయంలో పూర్తి స్థాయిలో అమలులోకి రావాలని అవశ్యతను సీఎం జగన్ అధికారులకు ఆదేశించారు. గ్రామ సచివాలయాలు, ఆర్బీకేల మధ్య అనుసంధానం సమర్థవంతంగా ఉండాలి. ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలి. అనుకున్న సమయానికి అన్ని ప్రాజెక్టులు ఏర్పాటు కావాలి. పనుల ప్రగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. ప్రతి 15రోజుల కొకసారి సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలి. అధికారుల స్థాయిలో ప్రతి ఆదివారం సమీక్ష చేయాలి. కాకినాడ ఫిషింగ్ హార్బర్‌పై దృష్టి ప్రకాశంజిల్లా కొత్తపట్నంలో ఫిష్‌ల్యాండింగ్ సెంటర్ ఏర్పాటుతోపాటు, కాకినాడ ఫిషింగ్ హార్బర్ అభివృద్ధికి సంబంధించి కార్యాచరణ తయారు చేయాలని సిఎం వైఎస్ జగన్ ఆదేశించారు. విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ అభివృద్ధిపైన ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన నిర్దేశించారు అగ్రి ఇన్‌ఫ్రా ఫండ్ (ఎఐఎఫ్) ప్రాజెక్టులకు సంబంధించి ఆయా రంగాలు, విభాగాల్లో వివిధ ప్రాజెక్టుల, పనుల పురోగతిని సమావేశంలో అధికారులు వివరించారు. ఆ ప్రాజెక్టుల మొత్తం అంచనా వ్యయం రూ.15,743 కోట్లు. మల్టీపర్పస్ ఫెసిలిటీ కేంద్రాలు (ఎంపిఎఫ్‌సి) రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండే విధంగా రైతు భరోసా కేంద్రా (ఆర్బీకే) వద్ద ఎంపిఎఫ్‌సిలు - డ్రై సోర్జేఈ - డ్రైయింగ్ ప్లాట్‌ఫామ్‌లు, ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) గోదాములు, ఎస్సైయింగ్ ఎక్విప్‌మెంట్, జనతాబజార్లు మొదలు ఫుడ్ ప్రాసెసింగ్ ఇన్‌ఫ్రా, పశు సంవర్ధక మౌలిక సదుపాయాల వరకు దాదాపు 16 రకాల ప్రాజెక్టులు. ఆ మేరకు 4,277 డ్రై స్టోరేజిలు, డ్రైయింగ్ ప్లాట్‌ఫామ్‌లు, పిడిఎస్ కోసం 60 గోదాములు, 1,483 సేకరణ కేంద్రాలు, కోల్డ్ రూమ్స్, టర్మరిక్ బాయిలర్లు, టర్మరిక్ పాలిషర్లు. ఇంకా 7,950 ప్రైమరీ ప్రాసెసింగ్ ఎక్విప్‌మెంట్, 10,678 ఎస్సైయింగ్ ఎక్విప్‌మెంట్, అలాగే 10,678 సేకరణ కేంద్రాల ఎక్విప్‌మెంట్‌ల ఏర్పాటు. రాష్ట్ర వ్యాప్తంగా 9,899 బల్క్ మిల్లింగ్ కూలింగ్ యూనిట్లు (బిఎంసిఉ), 8,051 ఆటోమేటిక్ పాలసేకరణ కేంద్రాల (ఎఎంసియు) నిర్మాణం. బిఎంసియుల నిర్మాణానికి రూ.1,885.76కోట్లు, ఎఎంసియుల నిర్మాణానికి రూ.942.77కోట్ల వ్యయం అంచనాలు. రాష్ట్రంలో ఇప్పటికే 9,051చోట్ల బిఎంసియుల కోసం భూమి గుర్తించగా, 6,252 యూనిట్ల నిర్మాణం ఇప్పటికే మొదలైంది. ఈ యేడాది సెప్టెంబరు 30నాటికి మొత్తం బిఎంసియుల >>2

# ప్రభుత్వ బడుల్లో 100% జిఇఆర్

## విద్యార్థులు ప్రపంచ పౌరులుగా ఎదిగేందుకు ప్రభుత్వం కృషి

### పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్

**విజయవాడ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రపంచపౌరులుగా మన విద్యార్థులను తీర్చిదిద్దుతున్న రాష్ట్ర ప్రభుత్వం మనదని పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ అన్నారు. భవిష్యత్ నైపుణ్య నిపుణులుగా 4వ సంవత్సరం ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో జీఈఆర్ పెరిగేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులు, అధికారులు కృషి అద్భుతం అన్నారు .పాఠశాలల్లో డిజిటల్ విద్యను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ పౌరులుగా రాష్ట్ర విద్యార్థులను సంసిద్ధం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో సంస్కరణలను రూపొందించిందని పేర్కొన్నారు రాష్ట్రంలో చేపడుతున్న ప్రతిష్టాత్మక విద్యాభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు, పాఠశాల విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకునేలా సుమారు 2000 మంది ఇంజినీరింగ్ కళాశాలల 4వ సంవత్సరం విద్యార్థులకు ఇంటర్న్ షిప్ ప్రవేశపెట్టి ఫ్యూచర్ స్కిల్ ఎక్స్‌పర్ట అంశంలో శిక్షణ అందిస్తున్నామన్నారు. తద్వారా రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు 80 మంది చొప్పున 6500 ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు స్కిల్స్ నేర్పించేందుకు అనుగుణంగా ఒక్కొక్కరు మూడు పాఠశాలల్లో సేవలు అందించనున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆయా ఇంజినీరింగ్ విద్యార్థులతో జిల్లాల్లో సంయుక్తంగా వర్చువల్ సదస్సు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ రంగంలోకి అడుగుపెట్టిన విద్యార్థుల్లో పటిష్టమైన విశ్వాసాన్ని పెంపొందించేందుకు వారి విధి నిర్వహణలో ఎదుర్కొనే సవాళ్లను అధిగమించేందుకు ఈ సదస్సు ఉపయోగపడుతుందని ప్రవీణ్ ప్రకాష్ అన్నారు. ప్రభుత్వం అందించే సౌకర్యాల ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తును అద్భుతంగా తీర్చిదిద్దుకునేలా ప్రోత్సహించాలని ఫ్యూచర్ స్కిల్ నిపుణులను కోరారు. గతంలో ప్రాథమిక విద్య సెకండరీ విద్యలో 76.69 శాతంగా ఉన్న జీఈఆర్ 100 శాతానికి హయ్యర్ సెకండరీ విద్యలో 46.68 శాతంగా ఉన్న జీఈఆర్ 74.87 శాతానికి పెరగడంలో ఉపాధ్యాయులు, అధికారుల కృషి ప్రశంసనీయమన్నారు. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి మిషన్ జీఈఆర్ 100 చివరి దశలోకి ప్రవేశించడంతో ఇప్పటిదాకా 85,88,029 మంది విద్యార్థులు పాఠశాలల్లో చేరారని పేర్కొన్నారు. బడి మానేసే ప్రమాదమున్న 1,47,779 మంది విద్యార్థులు తిరిగి పాఠశాలల్లో చేరినట్లు గణాంకాలు నమోదయ్యాయన్నారు. ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ బడుల్లో చేరిన విద్యార్థులతంగా వార్షిక పరీక్షలకు హాజరు అయితేనే తాము అనుకున్న లక్ష్యం సాధించినట్లు అని లేదంటే తమ మిషన్ అసంపూర్తిగా ఉన్నట్లు భావించాలని కలెక్టర్లు డీఈవోలు డీవీఈవోలకు తెలిపారు .ఫైనల్ ఎగ్జామ్ షెడ్యూల్ క్లాస్ 11వ మరియు 12వ రెగ్యులర్ స్ట్రీమ్ : మార్చి 1 నుండి మార్చి 20 వరకు, క్లాస్ 11వ మరియు 12వ ఓపెన్ స్కూల్ స్ట్రీమ్ : మార్చి 18 నుండి ఏప్రిల్ 4 వరకు, క్లాస్ 10వ రెగ్యులర్ స్ట్రీమ్ : మార్చి 18 నుండి మార్చి 30 వరకు క్లాస్ 10వ ఓపెన్ స్కూల్ స్ట్రీమ్ : మార్చి 18 నుండి ఏప్రిల్ 4 వరకు క్లాసుతు 1 నుండి 9 వరకు : ఏప్రిల్ 8 నుండి ఏప్రిల్ 22 వరకు, పాలిటెక్నిక్ : మే 24 ఐఐఐటీ జూన్ 24, ఐటిఐ : ఆగస్టు 24 ఉంటాయని ఫైనల్ ఎగ్జామ్ షెడ్యూల్‌ను ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఆయా >>2

# 'నగదు విడుదల' వివరాలు ఇవీ..

**విజయవాడ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి :** ఏపీలో మహిళలకు జగన్ సర్కార్ శుభవార్త చెప్పింది. ఈ నెల 16న చిత్తూరు జిల్లా కుప్పంలో వైఎస్సార్ చేయూత పథకం కింద అకౌంట్లలో డబ్బుల్ని జమ చేయనున్నారు. ఆ రోజు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని బటన్ నొక్కి డబ్బుల్ని విడుదల చేస్తారు. అనంతరం జరిగే సభలో మాట్లాడుతూ వైఎస్సార్ చేయూత పథకం కింద ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన 45 నుంచి 60 ఏళ్లలోపు మహిళలకు ప్రభుత్వం ఏటా రూ.18,750 అందిస్తోంది. అలాగే ఈసారి ప్రభుత్వం పథకాలు, అకౌంట్లలో డబ్బులు జమ చేసే షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఫిబ్రవరి 16న కుప్పం నుండి వైయస్సార్ చేయూత విడుదల చేస్తారు. ఫిబ్రవరి 21న అన్నమయ్య జిల్లాలో రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ నిధులు విడుదల చేస్తారు. ఫిబ్రవరి 24 కర్నూలు నుంచి వైఎస్సార్ ఈబీసీ నేస్తం మూడో విడత నిధులు విడుదల చేస్తారు. ఫిబ్రవరి 27న గుంటూరులో విద్యా దీవెన 4వ విడత నిధులు విడుదల చేస్తారు. మార్చి 5న సత్యసాయి జిల్లా నుంచి వసతి దీవెన రెండో విడత విడుదల చేస్తారు. వాలంటీర్లకు వందనం >>2



ఆదివారం ఇచ్ఛాపురంలో జరిగిన 'శంఖారావం'లో పాల్గొన్న లోకేష్ తదితర నేతలు

# 'రెడ్ బుక్' అంటేనే వారికి భయం..భయం

## ఉత్తరాంధ్ర టిడిపికి కంచుకోట

### విశాఖలో ఎమ్మార్వోను కిరాతకంగా చంపిన వైఎస్సార్సీ నేతలు

### నిరుద్యోగ యువతను మోసం చేసిన సిఎం జగన్

### ఇచ్ఛాపురం 'శంఖారావం'లో లోకేష్

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా) ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** రెడ్‌బుక్ చూస్తుంటే వైసీపీ సైకోలంతా భయపడుతున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆక్షేపించారు. ఉత్తరాంధ్ర తనకు అమ్మలాంటిదని, అమ్మ ప్రేమకు కండిషన్స్ ఎలా ఉండవో ఉండవు. ఉత్తరాంధ్ర ప్రజల ప్రేమకు కూడా నిబంధనలు ఉండవని ఆయన వ్యాఖ్యానించారు. జిల్లాలోని ఇచ్ఛాపురం నుంచి శంఖారావం కార్యక్రమాన్ని లోకేష్ ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా >>2

# నలుగురు పోలీసులపై సస్పెన్షన్ వేటు

## తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నికలో దొంగ ఓట్లు వేయించిన కేసు



**తిరుపతి,ఫిబ్రవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** 2021లో జరిగిన తిరుపతి పార్లమెంట్ ఉపఎన్నికల్లో ఎపిక్ కార్డులతో దొంగ ఓట్లు వేయించారని, అక్ర మాలు జరిగాయంటూ ఫిర్యాదులు వచ్చినా చర్యలు తీసుకోలేదనే నెపంతో కొందరు తిరుపతి జిల్లా పోలీసు అధికారులపై ఎన్నికల కమిషన్ వేటువేసింది. తిరుపతినగరంలో ఎపిక్‌కార్డులు డౌన్‌లోడ్‌చేసి, దొంగ ఓటరుకార్డులతో బయటి ప్రాంతాలకు చెందిన జనాన్ని ఓటర్లుగా తరలించి దొంగ ఓట్లు వేయించారు. అప్పట్లో ఈ ఎన్నికల్లో అక్రమాలపై టిడిపి, బిజెపి, కాంగ్రెస్,జనసేన పార్టీల నేతలు పోలీసు అధికారులకు, ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులపై ప్రస్తుతం తీసుకుంటున్న చర్యల్లో 2021లో తిరుపతి ఈస్టుపోలీసుస్టేషన్ సిఐగా పనిచేసిన ప్రస్తుతం తిరుపతి జిల్లా ఎస్‌బి సిఐగా ఉన్న శివ ప్రసాద్‌రెడ్డి, అప్పటి నగరవెస్టు సిఐ ప్రస్తుతం సత్యసాయిజిల్లాలో సిఐగా ఉన్న శివప్రసాద్, గతంలో ఈస్టు ఎస్ఐ జయస్వాములు ప్రస్తుతం కర్నూలు ఎస్‌బి సిఐగా ఉన్న ఇతనిపై, గతంలో ఈస్టు హెడ్‌కానిస్టేబుల్‌గా ఉన్న ద్వారకనాథరెడ్డిలను సస్పెండ్ చేస్తూ అనంతపురం డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి ఆదేశాలిచ్చారు. >>2

# ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా కాంగ్రెస్, వైఎస్సార్సీ రాజకీయం

## విభజన హామీపై కెవిపి ఇన్నాళ్లు ఎందుకు నోరు మెదపలేదు?

## పొత్తులపై అధిష్టానానిదే నిర్ణయం

### బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్



**అనంతపురం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా కాంగ్రెస్ పార్టీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తోందని ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు ఎట్టి పరిస్థితిలో చీలవని బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్ వెల్లడించారు. ఆదివారం స్థానిక రహదారులు, భవనాల శాఖ అతిథి గృహంలో ఆయన విలేకరులతో సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి వైసిపి ముడుపులు ఇస్తోందని కాంగ్రెస్ పార్టీ వారు ఆరోపించడం అవాస్తవమని దేశ ప్రధాని నరేంద్ర మోది, కేంద్ర మంత్రులు అమిత్‌షా, జేపి నడ్డా పేరు చెబితేనే ప్రతిపక్ష పార్టీలకు వణుకు పుడుతోందని ఇలాంటి పరిస్థితిలో ముడుపులు ఇచ్చే ధైర్యం ఎవరికి ఉందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాము బిజెపికి ముడుపులు ఇస్తున్నామని చెప్పమనండి చూద్దాం అంటూ ఆయన ప్రశ్నించారు. బిజెపి ఇతర పార్టీలతో పొత్తుల విషయం కేంద్ర నాయకత్వమే చూసుకుంటుందని అధికారికంగా పార్టీ నాయకత్వం ప్రకటిస్తుందని ఓ ప్రశ్నకు సమాధానంగా సత్యకుమార్ ప్రకటించారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు బిజెపి ముఖ్యలను కలవడం ద్వారా పొత్తులు ఒకే అయినట్లేనా అని విలేకరులు అడగ్గా అది కూడా పార్టీ నాయకత్వమే ప్రకటిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశ ప్రధాని మోదిని కలవడంపై విలేకరులు అడగ్గా రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల విషయంలోనే కలిశారని కేంద్ర మంత్రి అమిత్‌షా, జేపి నడ్డాను కలవలేదు కదా అని అయన విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కేవిపి రామచంద్రారావు ఇన్నాళ్లు తెలంగాణ రాజకీయం చేసి ఇప్పుడు ఆంధ్రాలో రాజకీయం చేస్తున్నాడని, విభజన హామీలపైన ఏనాడైనా పార్లమెంటులో కేవిపి ప్రశ్నించాడా అని సత్యకుమార్ నిలదీశాడు. ఆంధ్రప్రదేశ్ >>2

# విహార యాత్రలో విషాదం ముగ్గురు మృతి

**రంపచోడవరం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఐ.పోలవరం గ్రామ సమీపంలో ఉన్న సీతపల్లి వాగులో విహారయాత్రకు వచ్చిన ఐదుగురిలో ముగ్గురు స్నానానికి దిగి ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన ఆదివారం నాడు చోటుచేసుకుంది. గోకవరం మండలం రంప ఎర్రంపాలెం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న ఐదుగురు విద్యార్థులు ఆదివారం విహారయాత్రకు వచ్చి సీతపల్లి వాగులో స్నానానికి దిగారు. లోతైన ప్రదేశం కావడంతో ముగ్గురు మునిగిపోయి మృతి చెందారు. మృతులు కాకర వీర వెంకట అర్జున్ (16), జి.లావేటి రామన్ (16), అండి బోయిన రామన్ (16), సమాచారం అందిన వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఫైర్ సిబ్బంది, గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం రంపచోడవరం, ఏరియా ఆసుపత్రికి తరలించారు.



కేంద్రహోంమంత్రి అమిత్‌షా ఆదివారం మైసూర్‌లోని చాముండేశ్వరి ఆలయాన్ని సందర్శించిన దృశ్యం

# నలుగురు పోలీసులపై సస్పెన్షన్ వేటు

>> అప్పట్లో అలిపిరి సిఐగా ఉన్న దేవేంద్రకుమార్‌ను వీఆర్‌కు ఆదేశించింది. 2021 ఉప ఎన్నికల ప్రభావం మూడుసంవత్సరాల తరువాత కేంద్ర,రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు స్పందించడంతో చర్చలకు ఉపక్రమించారు. ఇప్పటికే ఈ ఉప ఎన్నికల అక్రమాల్లో గతంలో తిరుపతి నగర పాలక కమిషనర్‌గా పనిచేసిన పిఎస్ గిరీషా, ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వరరెడ్డితోబాటు మరో ము గ్గురు రెవెన్యూ అధికారులు సస్పెండ్‌కుగురైన విషయం విదితమే. ఈ బోగస్ ఓటరుకార్డులు తయారు చేయడం, దొంగఓట్లు వేయించడనేలా అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చిన సూత్రధారులు వైసిపి ప్రజాప్రతినిధులపై కూడా కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు చర్యలకు ఉపక్రమించే సూచనలు ఉన్నాయనేది గుప్పుమంటోంది. తిరుపతిలో బోగస్ ఓట్ల నమోదులో, ఎపిక్ కార్డులు తయారీ ఘటన లో ఇంకా మరెంతమందిఅధికారులు ఇంటికి వెళతారనేది మాత్రం అధికారవర్గాల్లో విస్తుగొలుపుతోంది.

# సాగులో కొత్త సంస్కరణలు

>> నిర్మాణం పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.మత్స్యకారులు, ఆక్వా రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం 10 ప్రాసెసింగ్ యూనిట్లు, 23 ప్రాసెసింగ్ యూనిట్లత పాటు, 100 ఆక్వా హబ్‌లు ఏర్పాటు చేయనున్నారు. 100 ఆక్వా హబ్‌లలో ఇప్పటికే 25 హబ్‌లు మంజూరు కాగా, ఈ నెలలోనే వాటి పనులు మొదలు పెట్టనున్నారు. మొత్తం 133 ప్రాసెసింగ్, ప్రీప్రాసెసింగ్ యూనిట్లు, ఆక్వా హబ్‌లకు దాదాపు రూ646.90 కోట్లు వ్యయం అవుతుందని అంచనా తొలి దశలో 4 ఫిషింగ్ హార్బర్లు. ఉప్పాడ (తూ.గో), నిజాంపట్నం (గుంటూరు), మచిలీపట్నం (కృష్ణా), జువ్వలదిన్నె (నెల్లూరు)లో వచ్చే ఏడాది (2022) డిసెంబరు నాటికి పూర్తి చేయాలని లక్ష్యం. రెండో దశలో శ్రీకాకుళం జిల్లా బుడగట్లపాలెం. విశాఖ జిల్లా పూడిమడక, పశ్చిమ గోదావరి జిల్లా బియ్యపు తిప్ప, ప్రకాశం జిల్లా ఓడ రేవులో ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

# ఎన్నికల శిక్షణ నెలాఖరులోగా పూర్తి

>> అయితే ఇంకా ఎవరైనా వారి విధుల్లో ఇప్పటి వరకూ చేరకుంటే అటు వంటి వారి వివరాలను తమ వెంటనే తెలియజేస్తే ఆ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శ కాలకు అనుగుణంగా ఓటర్లకు సౌకర్యాలు కల్పించే కేంద్రాలు, హోమ్ ఓటింగ్ బృందాలకు తగినంత మంది సిబ్బందిని సమకూర్చుకోవాలని సూచించారు. విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులకు హోమ్ ఓటింగ్‌కు బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ సిబ్బంది డాటాను సంబంధిత పోర్టల్ వెంటనే ఫీడ్ చేయాలన్నారు. ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్‌ను పటిష్టంగా అమలు పర్చేందుకై సంబంధిత రెగ్యులేటరీ అథారిటీలతో సమన్వయంతో వ్యవ హరిస్తూ ఉండాలని, ప్రతి అథారిటీ నుండి తప్పని సరిగా ఒక నోడల్ అధికారి వుండేలా చూసు కోవాలన్నారు. ఐవిఎం లను తరలించే వాహనాలతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్స్ స్టాటిక్ సర్వైలెన్స్ టీములు వీడియో ప్యూయింగ్ టీములు మరియు ఇతర బృందాల వాహనాలకు తప్పని సరిగా జీ పి ఎస్ సౌకర్యం ఉండాలని సూచించారు. కమ్యూనికేషన్ ప్లాన్ అమల్లో భాగంగా జిల్లా కేంద్రం నుండి బ్లాక్ స్థాయి వరకూ ఉండే అందరి అధికారులతో పటిష్టమైన కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి, సమస్యాత్మమైన పోలింగ్ స్టేషన్లు అన్నింటికి తప్పని సరిగా మైక్రో అబ్జర్వర్లను నియమించాలని, వెబ్ కాస్టింగ్‌తో పాటు మీడియో గ్రఫీ కవరేజ్లో ఆయా పోలింగ్ కేంద్రాల పరిసరాలను కూడా చిత్రీకరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు అవసరమైన వీడియో గ్రాఫర్లను జిల్లా స్థాయిలోనే సమకూర్చుకోవాలన్నారు. పలు రకాల యాప్ల వినియోగాన్ని విస్తృస్థాయిలో పెంచేందుకు టెక్నాలజీ వినియోగ ప్రణాళికను పటిష్టంగా అమలు పర్చాలన్నారు. ఈ సమావేశంలో అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో పాటు అదనపు సీఈవోలు పి కోటేశ్వరరావు ఎమ్ఎన్ హరెంధిర ప్రసాద్, జాయింట్ సీఈవో ఎ వెంకటేశ్వరరావు డిప్యూటీ సీఈవో కె విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులు, అధికారులకు విద్యుత్ రాయితీలు కట్: అసోం సీఎం

**గువాహతి, ఫిబ్రవరి 11:** రాష్ట్రప్రభుత్వంలోని మంత్రులు, ప్రభుత్వ అధికారులకు విద్యుత్ రాయితీలు ఇచ్చేప్రసక్తిలేదని అస్సోం సీఎం హిమంతబిశ్వశర్మ ప్రకటించారు. ఇకపై మంత్రులు, ప్రభుత్వ అధికారుల క్వార్టర్లకు ప్రీపెయిడ్ మీటర్లు ఏర్పాటుచేసానతమని చెప్పారు. తద్వారా వారి జీతాలనుంచి సంబంధిత విద్యుత్‌ఛార్జీలు వసూలుచేస్తామని వెల్లడించారు. ఇదే అంశాన్ని ఆయన తన సోషల్ మీడియా అకౌంట్‌పై పోస్టుచేసారు. అసాట్స్ంలో ఇకపై ఏ మంత్రి అధికారి లేదా ప్రభుత్వ ఉద్యోగికి విద్యుత్ రాయితీ ఇవ్వబోమని ప్రకటించారు. మంత్రుల క్వార్టర్లు, కాలనీలు, నివాసాలతోపాటు ప్రభుత్వ క్వార్టర్లలోప్రీపెయిడ్‌మీటర్లు బిగించాలని విద్యుత్‌శాఖను ఆదేశించినట్లు సీఎం హిమంత బిశ్వశర్మ తెలిపారు. ఈనేపథ్యంలో వారందరి నెలవారీ జీతాలనుంచి విద్యుత్ బిల్లు ఛార్జీలను నామమాత్రంగా మినహాయిస్తామని వెల్లడించారు. విద్యుత్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సందర్భంగా ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

# కాంగ్రెస్, వైఎస్సార్సీ రాజకీయం

>> రాష్ట్రాన్ని విభజించి కాంగ్రెస్ పార్టీ ఎన్నో తప్పులు చేసిందని ముక్కుకు నేలకు రాసి కాంగ్రెస్ నేతలు ఆంధ్రప్రదేశ్ ప్రజలు క్షమించాలని కోరాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ఎంతో అన్యాయం చేసి ఇప్పుడు ఎన్నికల ముందు విభజన హామీలు నెరవేర్చలేదని బిజెపిపై నిందలు వేయడం ఎంత వరకూ సబబు. పదేళ్ళ పాటు జేడీ శీలం లాంటి ఈ కాంగ్రెస్ ముఖ్యనేతలు దరూ ఎక్కడ ఉన్నారు అని ఆయన ప్రశ్నించారు. విభజన హామీలను 80 శాతం అమలు చేసిన ఘనత బిజెపి కేంద్ర ప్రభుత్వానికే దక్కిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు మేమే ఈ పనులు చేస్తామని చెప్పడం ద్వారా కొన్ని ప్రతిపాదనలు రాష్ట్రం నుంచి కేంద్రానికి పంపకపోవడం వల్ల కొన్ని విభజన హామీలు చేయలేకపోయాం అని సత్యకుమార్ వెల్లడించారు. 60 ఏళ్ల పాటు ఏపి పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ పోలవరం ప్రాజెక్టును ఎందుకు పూర్తిచేయలేక పోయారని ఆయన ప్రశ్నించారు. బిజెపి పైన ఎన్ని ఆరోపణలు చేసిన నా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 2014, 19 ఎన్నికల్లో రాజీపడలేక పోయారని 2019 ఎన్నికల్లో అమేథీలోనే ఓడిపోయారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ నేత కేవిపి రామచంద్రారావు స్నేహ ధర్మం పాటించి వైఎస్ షర్మిలాకు తోడుగా నిలిచారని ఇందులో ఎలాంటి తప్పులేదని, రాష్ట్ర అభివృది కోసం కేంద్రంలో ఉన్న బిజెపి అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిందని ఈ సమయంలో బిజెపిపై ఆరోపణలు చేయడం రామచంద్రారావుకు తగదన్నారు. ఎన్నికలు మరో ఆరు నెలలు సందర్భంలో తెలంగాణాలోని నాయకులు అక్కడ పార్టీ పెట్టిన వారు ఇక్కడకు వచ్చి రాజకీయం చేయడం ఎంటని ఆయన ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సందింటి శ్రీనివాసులు, జిల్లా నేతలు అల్లాడి రామచంద్రయ్య, లలిత్‌కుమార్, అశోక్‌రెడ్డి, సోమయ్య, దేవిరెడ్డి లక్ష్మిదేవి, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి హైదరాబాద్ మాజీ మేయర్ 'బొంతు'

### తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డితో భేటీ, ఎంపీ టిక్కెట్ కోసం యత్నాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి11:** మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కాంగ్రెస్‌లో చేరేందుకు సన్నద్ధమయ్యారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఆయన మల్కాజ్‌గిరి లేదా సికింద్రాబాద్ నుంచి ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని సిఎం రేవంత్‌ను అడిగినట్లు సమాచారం. ఆయన సిఎం రేవంత్‌ను కలిసిన సందర్భంగా కాంగ్రెస్ నేతలతో పాటు ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి కూడా ఉన్నారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌కు,మాజీ మంత్రి కెటిఆర్‌కు ఎంతో సన్నిహితంగా బొంతు రామ్మోహన్ మెలిగేవారు. బొంతు రామ్మోహన్ కొంతకాలంగా బిఆర్స్ పెద్దలకు దూరంగా ఉంటున్నారు. బిఆర్ఎస్ ఎంపీ టిక్కెట్ లభించే అవకాశం లేకపోవడంతోనే ఆయన పార్టీ మారుతున్నారని ప్రచారం. ఇదిలా ఉండగా, బిఆర్ఎస్ కార్పొరేటర్ మాజీ డిప్యూటీ మేయర్ బాబా రెండు,మూడు రోజుల క్రితమే కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జీ దీపా మున్షీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిపోయారు. త్వరలో మరో 20 మంది బిఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరనున్నారని సమాచారం. ఇటీవల మాజీమంత్రి పట్నం మహేందర్‌రెడ్డి సిఎం రేవంత్‌రెడ్డిని సతీసమేతంగా కలిశారు. ఆయన ఎంపీ టిక్కెట్ కోరుతున్నట్లు సమాచారం.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:11/02/24

DAY - SINGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 744544
2nd Prize Rs.7000/- 72638
3rd Prize Rs.3500/-
14805 32724 33419 35953 43540
62734 88984 89114 90418 97962
4th Prize Rs.200/-
0255 1647 3388 3868 4613 5737 5940
6599 6643 8110
5th Prize Rs.100/-
0690 1888 2782 2918 3198 3322 3905
5100 5585 6171
6th Prize Rs.50/-
0102 1822 2942 4515 6132 7348 9434
0185 1896 3149 4646 6173 7422 9582
0272 1984 3165 4688 6446 7455 9678
0537 2265 3229 5027 6479 7892 9771
0564 2286 3418 5270 6524 8133 9785
0770 2505 3424 5294 6641 8160 9803
0931 2543 3488 5426 6789 8262 9816
0992 2649 3546 5666 6811 8293 9834
1073 2675 3612 5692 6870 8340 9874
1096 2764 3749 5762 6948 8629 9969
1383 2771 3796 5768 7007 8743
1420 2813 3832 5945 7033 8937
1443 2861 3878 5978 7037 9088
1458 2929 3949 5989 7187 9272
1493 2931 4477 6059 7302 9384

DAY - KUIL SERIES Dr No:225
1st Prize Rs.100000/- 485293
2nd Prize Rs.7000/- 29835
3rd Prize Rs.3500/-
03782 08357 13490 55273 57380
76263 85046 93349 93621 97155
4th Prize Rs.200/-
1064 3426 4453 4475 5291 6312 6764
7073 8005 9589
5th Prize Rs.100/-
0752 2213 3831 7549 7550 7567 8690
9087 9480 9848
6th Prize Rs.50/-
0009 0850 1769 3600 5490 7077 9326
0147 0901 1775 3672 5507 7333 9331
0295 0960 1787 3740 5615 7748 9468
0300 1026 2037 3786 5665 7830 9595
0333 1036 2039 4302 5797 7960 9648
0348 1118 2198 4373 5801 8040 9700
0381 1180 2237 4374 6003 8123 9706
0422 1257 2401 4532 6056 8180 9850
0461 1263 2418 4559 6283 8535 9889
0564 1522 2522 4608 6515 8728 9983
0568 1645 2681 4610 6531 8847
0701 1697 2868 4665 6544 8851
0717 1711 2962 4726 6667 8864
0811 1741 3013 4740 6956 8886
0835 1760 3563 5354 6987 9035

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:11/02/24

DAY - ROSA SERIES Dr No:225
1st Prize Rs.100000/- 557359
2nd Prize Rs.7000/- 23313
3rd Prize Rs.3500/-
01237 01831 16427 20586 30994
79532 82518 93623 94857 96827
4th Prize Rs.200/-
0568 4631 4710 5244 5589 7002 7139
8572 9398 9407
5th Prize Rs.100/-
0183 1186 2595 2772 4229 5342 5826
6483 6528 9213
6th Prize Rs.50/-
0005 1650 2926 4069 5759 7446 8924
0050 1780 2946 4106 5779 7503 8943
0199 1830 3050 4276 5782 7524 8960
0250 2022 3362 4444 5882 7625 8982
0427 2044 3470 4517 6258 7658 9007
0722 2062 3510 4581 6261 7919 9051
0893 2121 3525 4696 6317 7978 9093
0975 2136 3639 4835 6384 8355 9140
1114 2416 3686 4847 6548 8385 9267
1185 2495 3692 4917 6577 8413 9644
1235 2546 3743 5133 6821 8464
1349 2644 3767 5286 6834 8655
1446 2821 3836 5332 6981 8656
1564 2901 3972 5493 7042 8745
1608 2924 3996 5654 7317 8815

DAY - DEAR SERIES Dr No:225
1st Prize Rs.100000/- 961485
2nd Prize Rs.7000/- 48917
3rd Prize Rs.3500/-
18209 24565 37078 38488 48146
59478 75474 75704 80082 93561
4th Prize Rs.200/-
1073 1852 3018 3765 4187 4196 6004
6427 8752 9403
5th Prize Rs.100/-
0045 0526 0642 1341 3799 3806 5426
7286 9507 9632
6th Prize Rs.50/-
0019 1306 2983 3945 5638 7033 8775
0055 1548 2991 3979 5668 7055 8843
0083 1727 3069 3992 5851 7279 9134
0222 1742 3126 4087 5897 7287 9157
0242 1761 3163 4149 6040 7333 9226
0317 1848 3178 4156 6145 7688 9540
0418 2040 3312 4499 6214 7696 9551
0450 2051 3504 4597 6334 7720 9566
0659 2055 3568 4682 6362 7909 9947
0951 2343 3634 4758 6399 7915 9957
0968 2433 3822 4812 6456 7975
1010 2734 3849 5203 6552 8150
1096 2788 3872 5226 6569 8325
1276 2858 3897 5271 6837 8533
1287 2873 3907 5576 7019 8738

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:11/02/24

DAY - THANGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 329266
2nd Prize Rs.7000/- 95361
3rd Prize Rs.3500/-
08463 15613 20053 31547 51150
52842 52945 73818 78848 88551
4th Prize Rs.200/-
0784 1232 2151 2569 3864 5062 5364
6188 7543 9440
5th Prize Rs.100/-
1076 2952 3806 4625 5469 6559 6801
6994 7759 9951
6th Prize Rs.50/-
0054 1390 3588 4629 5932 7498 9407
0058 1573 3611 4698 5962 7707 9460
0482 1619 3642 4700 6071 7746 9474
0545 1647 3713 4714 6158 7841 9536
0562 1656 3745 4964 6167 7867 9577
0563 1662 3784 5025 6217 7880 9733
0614 1702 3790 5106 6306 8126 9767
0656 1728 3814 5146 6311 8269 9854
0772 1979 3838 5152 6520 8717 9876
0972 2030 3889 5310 6530 8748 9906
1016 2319 4188 5437 6690 8961
1156 2330 4263 5569 6793 9051
1223 2413 4303 5624 6876 9192
1244 2948 4519 5675 7088 9299
1383 3037 4536 5687 7483 9365

DAY - VAIRAM SERIES Dr No:84
1st Prize Rs.50000/- 638338
2nd Prize Rs.7000/- 49283
3rd Prize Rs.3500/-
02989 07883 08465 09349 41883
47391 50127 75494 80825 82378
4th Prize Rs.200/-
0100 1339 3646 4437 5320 5414 6420
7110 7894 8902
5th Prize Rs.100/-
0705 1287 1364 1398 1652 2182 3117
5439 8081 8247
6th Prize Rs.50/-
0034 2405 3293 4762 6195 7693 9193
0277 2444 3589 4853 6395 7721 9309
0558 2576 3754 4881 6492 7872 9317
0711 2583 4022 4941 6501 7933 9388
0975 2751 4029 4954 6556 8079 9399
0982 2791 4032 4966 6663 8216 9432
1056 2802 4033 5081 6801 8316 9569
1245 2813 4076 5164 6832 8406 9758
1393 2830 4220 5275 7220 8411 9795
1408 2922 4376 5437 7344 8600 9803
2002 3031 4401 5479 7479 8705
2083 3108 4410 5566 7499 8918
2085 3124 4471 5975 7544 8949
2105 3167 4558 6113 7600 9143
2156 3197 4700 6140 7628 9163

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:11/02/24

DAY - NALLANERAM SERIES Dr No:225
1st Prize Rs.50000/- 117100
2nd Prize Rs.7000/- 86672
3rd Prize Rs.3500/-
13499 21483 44736 56459 59991
60653 63287 63489 74549 90172
4th Prize Rs.200/-
0520 0604 2318 2442 3474 4498 4602
5476 6397 9145
5th Prize Rs.100/-
1004 1391 1540 4525 5324 6166 6524
6735 7463 9874
6th Prize Rs.50/-
0002 0975 1993 3221 4974 6621 8514
0059 1045 2002 3250 5072 6691 8689
0205 1065 2046 3272 5103 6755 8714
0239 1132 2101 3276 5436 7109 8893
0270 1205 2120 3605 5491 7244 8914
0341 1216 2288 3677 5637 7278 9036
0349 1361 2290 3731 5886 7426 9240
0363 1456 2394 3795 5940 7431 9408
0507 1512 2435 4030 5959 7579 9411
0519 1665 2595 4199 6352 7958 9931
0746 1676 2645 4535 6354 7977
0916 1699 2667 4560 6434 8273
0936 1791 2721 4762 6471 8337
0944 1861 2731 4883 6570 8448
0953 1966 3130 4931 6618 8452

DAY - MANI SERIES Dr No:84
1st Prize Rs.50000/- 262781
2nd Prize Rs.7000/- 00275
3rd Prize Rs.3500/-
22248 30598 48598 61181 70969
73143 85057 89508 90779 96333
4th Prize Rs.200/-
0347 2003 2633 3218 7164 7676 7733
9147 9557 9881
5th Prize Rs.100/-
0934 1005 2612 2839 2995 5645 7638
8733 8939 9420
6th Prize Rs.50/-
0094 0965 2496 4094 5365 6844 8754
0096 0978 2573 4096 5399 6882 8928
0156 1085 2750 4140 5517 6889 9108
0176 1147 2783 4142 5582 6920 9146
0208 1251 2785 4208 5620 7099 9307
0245 1288 3247 4463 5668 7310 9461
0258 1297 3319 4510 5778 7368 9629
0280 1306 3361 4542 5803 7509 9661
0315 1491 3683 4660 6018 7666 9911
0324 1584 3752 4781 6037 7911 9963
0421 1616 3753 4785 6079 7959
0460 1642 3754 4928 6226 8154
0526 1867 3949 4980 6306 8203
0547 2024 4060 5149 6351 8234
0745 2263 4091 5338 6670 8474

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:11/02/24

DAY - KUMARAN SERIES Dr No:225
1st Prize Rs.50000/- 825666
2nd Prize Rs.7000/- 79338
3rd Prize Rs.3500/-
12163 24513 35972 36598 44018
62673 74967 81828 89965 94802
4th Prize Rs.200/-
0559 1209 2176 6679 7213 7262 7313
7571 7591 9695
5th Prize Rs.100/-
0488 0711 0739 3526 3939 4053 5178
7620 8639 8912
6th Prize Rs.50/-
0086 1638 3248 4965 6838 8056 9192
0430 1660 3498 5188 6966 8124 9205
0538 1682 3631 5233 6981 8135 9206
0570 1765 3778 5270 7151 8326 9366
0664 1788 3800 5417 7216 8381 9502
0726 1829 4034 5440 7363 8435 9563
0732 1876 4044 5568 7521 8482 9618
0779 2090 4280 5980 7638 8559 9685
0948 2191 4339 6026 7701 8820 9715
0988 2415 4422 6286 7705 8859 9816
1006 2565 4451 6407 7807 8880
1068 2701 4493 6469 7839 8927
1236 2894 4593 6479 7929 8950
1473 3105 4676 6585 7960 8976
1492 3186 4935 6709 7988 9065

DAY - VISHNU SERIES Dr No:225
1st Prize Rs.50000/- 548976
2nd Prize Rs.7000/- 75457
3rd Prize Rs.3500/-
14776 21646 28833 37758 38886
45984 52370 65287 87894 97918
4th Prize Rs.200/-
0023 1985 2554 3193 3694 3706 4344
5052 5612 9946
5th Prize Rs.100/-
0474 1975 3905 3939 5538 6265 7711
8437 8473 9147
6th Prize Rs.50/-
0072 1630 2721 4025 6046 6880 9063
0299 1671 2806 4145 6065 7184 9390
0300 1873 2877 4208 6113 7418 9472
0426 1990 2884 4243 6140 7590 9517
0633 2030 3221 4306 6179 7880 9595
0756 2036 3230 4342 6206 7953 9640
0785 2190 3302 4425 6208 8217 9801
0794 2260 3535 4490 6326 8274 9901
0843 2306 3675 4645 6392 8278 9936
0867 2334 3682 4661 6403 8339 9966
0874 2440 3745 4682 6410 8523
0898 2498 3873 4730 6447 8649
1392 2552 3888 4917 6602 8859
1496 2698 3936 4958 6719 8939
1577 2711 3975 5465 6819 9023

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:11/02/24

SWARNALAXMI SERIES Dr No:225
1st Prize Rs.50000/- 685232
2nd Prize Rs.7000/- 96384
3rd Prize Rs.3500/-
17331 17799 28224 39510 41791
52386 52841 63750 74477 85841
4th Prize Rs.200/-
1241 2377 2644 3089 3172 5162 6059
8118 9356 9903
5th Prize Rs.100/-
1089 1506 2017 3796 4014 4628 5938
6195 6977 9297
6th Prize Rs.50/-
0308 2051 3817 4610 6050 8052 9407
0332 2055 3833 4675 6323 8233 9413
0500 2144 3895 4766 6383 8300 9454
0579 2147 3937 4888 6471 8419 9508
0685 2178 3967 4919 6731 8655 9563
0848 2502 4051 4924 6801 8676 9629
1045 2617 4105 5165 6958 8762 9692
1340 2907 4119 5340 7278 8961 9737
1378 3047 4257 5507 7359 9106 9835
1390 3074 4272 5571 7442 9275 9858
1446 3329 4323 5802 7515 9292
1680 3378 4409 5846 7678 9325
1683 3399 4484 5940 7833 9328
1789 3511 4552 5979 7987 9388
1953 3632 4560 6036 8023 9394

DAY - LION SERIES Dr No:84
1st Prize Rs.50000/- 262785
2nd Prize Rs.7000/- 95219
3rd Prize Rs.3500/-
16424 27996 38907 49890 51617
62262 73204 84386 84959 95956
4th Prize Rs.200/-
0634 0647 0753 2494 2992 3317 4552
5195 5518 9209
5th Prize Rs.100/-
3308 3490 3642 4320 4401 4820 6593
6631 7179 7393
6th Prize Rs.50/-
0037 1312 2399 3921 5517 7436 9028
0077 1349 2428 4104 6028 7473 9032
0093 1440 2602 4264 6036 7505 9034
0124 1463 2681 4302 6098 7845 9126
0136 1508 3017 4421 6189 7909 9299
0361 1511 3044 4489 6311 7981 9573
0457 1585 3161 4495 6389 8346 9819
0585 1602 3394 4571 6412 8361 9920
0610 1675 3400 4737 6496 8427 9931
0979 1688 3483 4762 6521 8549 9967
0987 1919 3692 4987 6813 8805
1146 2070 3719 5118 6912 8883
1184 2121 3802 5158 7211 8910
1227 2198 3812 5235 7278 8951
1254 2310 3871 5379 7424 9016



ఆదివారం మధ్యప్రదేశ్‌లోని జబువాలో 'జన్‌జాతీయ సమ్మేళన్'కు హాజరైన ప్రధాని మోడీ, తదితరులు

# 'నగదు విడుదల' వివరాలు ఇవీ..

>> కార్యక్రమం షెడ్యూల్‌పై క్లారిటీ రావాల్సి ఉంది. ఈ నెలలో 3వ లేదా 4వ వారంలో ఉండే అవకాశం ఉంది. వైఎస్సార్ చేయూత పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కులాల మహిళలకు ఆర్థిక ప్రయోజనం లభిస్తుంది. 45 నుంచి 60 ఏళ్లలోపు మహిళలకు నాలుగేళ్ళ వ్యవధిలో రూ.75 వేలు ప్రభుత్వం అందిస్తుంది. ఏడాదికి రూ.18,750ను లబ్ధిదారుడి బ్యాంకు ఖాతాల్లో బదిలీ చేస్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గానికి చెందిన 45 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలు అర్హులు మొత్తం కుటుంబ ఆదాయం రూ.10000 గ్రామీణ ప్రాంతాల్లో నెలకు రూ. పట్టణ ప్రాంతాల్లో నెలకు రూ,12000 కుటుంబం మొత్తం భూమి 3 ఎకరాల తడి భూమి లేదా 10 ఎకరాల పొడి భూమి లేదా 10 ఎకరాల తడి, పోడి భూమి కలిపి మించకూడదు. కుటుంబ సభ్యులెవరూ ప్రభుత్వ ఉద్యోగి ప్రభుత్వ పెన్షనర్ కాకూడదు. కుటుంబానికి 4 వీలర్ (టాక్సీ, ఆటో, ట్రాక్టర్లు మినహాయింపు) ఉండకూడదు. కుటుంబ సభ్యులెవరూ ఆదా యపు పన్ను చెల్లించకూడదు. పట్టణ ప్రాంతంలో నిర్మాణపు స్థలము 1000 చదరపు అడుగులు కంటే తక్కువ ఉండాలి. అప్లికేషన్ కోసం అవసరమైన అడ్రస్ ప్రూఫ్, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, నివాస దృవీకరణ పత్రం, వయస్సు రుజువు బ్యాంక్ ఖాతా పాస్‌బుక్, ఫోటో మొబైల్ నెంబర్ కావాల్సి ఉంటుంది. రాష్ట్రవ్యాప్తంగా వాలంటీర్స్ డోర్ టు డోర్ సర్వే ద్వారా లబ్దిదారులను గుర్తిస్తారు. ఈ ప్రక్రియ ప్రభుత్వం నోటిపై చేసిన డేట్‌నుంచి మొదలవుతుంది. సాధారణంగా మే జూన్ జూలై నెలల్లో ఈ ప్రక్రియ కొనసాగుతుంది. వాలంటరీ తమ మొబైల్ అప్లికేషన్ ద్వారా లబ్దిదారుల వివరాలను సేకరించి సచివాలయం వెల్ఫేర్ కి సమర్పిస్తారు. తర్వాత వాటిని నవశకం పోర్టల్‌లో అఫ్ లోడ్ చేస్తారు. లబ్దిదారుల వివరాలు సిక్స్ స్టెప్ వాలిడేషన్‌లో పాస్ అయితే వారిని అర్హులుగా గుర్తించి డబ్బులు జమచేస్తారు.

# ప్రభుత్వ బడుల్లో 100% జిఇఆర్

>> తుది మూల్యాంకన పరీక్షలకు విద్యార్థులందరూ హాజరయ్యేలా చూసుకోవాలని కలెక్టర్లు, డీఈవోలు, డీవీఈవోలకు సూచించారు. ప్రతి విద్యార్థిని దగ్గరగా పర్యవేక్షించి, పరిశీలించాలన్నారు. దీనికి పాఠశాల నుండి గ్రామ వార్డ్ కార్యదర్శుల వరకు అందరి నుండి వివరమైన ప్రణాళిక అవసరమని ప్రవీణ్ ప్రకాష్ పేర్కొన్నారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులను డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఉపయోగించడంలో ప్రోత్సహించడం, నిర్వహించడంలో నిపుణులుగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ప్రవీణ్ ప్రకాష్ వెల్లడించారు. గత ఏడాది గుంటూరు జిల్లా ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ మేరకు 10వ తరగతి బోర్డు పరీక్షలకు ఉపాధ్యాయులు 10 రోజులు ఉపయోగించే అన్ని సౌకర్యాలతో కూడిన కొత్త మూల్యాంకన కేంద్రాన్ని పరిశీలించి ప్రవీణ్ ప్రకాష్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షలకు సంబంధించి వేర్వేరు కేంద్రాల్లో మూల్యాంకనం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర విద్యార్థులు ప్రపంచస్థాయిలో పోటీపడేలా నెగ్గేలా తీర్చిదిద్దేందుకు ఇటీవలే ప్రభుత్వం ఎస్ఈఆర్ టీలో అంతర్జాతీయ విద్యాబోర్డు ఐబీ(ఇంటర్నేషనల్ బకలారియేట్) ని భాగస్వామ్యం చేసిందని ఉపాధ్యాయును ఉద్దేశించిన ప్రసంగంలో పేర్కొన్నారు. క్రమ పద్ధతిలో ఐబీ బోధనవైపు ప్రభుత్వం అడుగులేయడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం, పాజిటివ్ థింకింగ్ ప్రతిభను వెలికితీయడమే ప్రధాన లక్ష్యంగా ఐబీ విధానం కొనసాగునుందన్నారు. ఐబీ విద్యాబోధనలో చదువుకున్న మన విద్యార్థులకు ప్రపంచవ్యాప్తంగా ప్రయోజనం చేకూరేలా ఎస్ఈఆర్టీ ఐబీల జాయింట్ సర్టిఫికేషన్ అందించనున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక స్థాయి నుండే ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన చేయడం, సీబీఎస్ఈ నుండి ఐబీ దాకా అడుగులు వేయడం తదితర అంశాలపై ప్రవీణ్ ప్రకాష్ చేసిన ప్రసంగం మనసుకు హత్తుకుందని ఉపాధ్యాయులు తెలిపారు.

# 'రెడ్ బుక్' అంటేనే వారికి భయం..భయం

>> దుతూ సీఎం జగన్‌పై వైసీపీ ప్రభుత్వంపై ఘాటైన విమర్శలు, ఆరోపణలు చేశారు. ఉత్తరాంధ్ర అంటేనే, శ్రీకాకుళం అంటేనే తెలుగుదేశం పార్టీకి కంచుకోట, పౌరుషాలకు, పోరాటాలకు పురిటిగడ్డ అని అభివర్ణించారు. జగన్‌రెడ్డి ఉత్తరాంధ్రను గంజాయి కేంద్రంగా మార్చారని విమర్శించారు. ఇచ్ఛాపురం నుంచి శంఖారావం చేపట్టడం తనకు గర్వంగా ఉందని అంటూ జగన్ ప్రతి దానికిసిద్ధం, సిద్ధం అంటున్నాడని దేనికి జగన్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. బీసీ బిడ్డ అమర్‌నాథ్ గౌడ్ లాంటి వాళ్లను హతమార్చిన డాక్టర్ సుధాకర్ లాంటి దళిత బిడ్డలను, మైనార్టీలను చంపిన జగన్‌ను ఇంటికి పంపడానికి మీరు సిద్ధమా? అని లోకేష్ ఈ సందర్భంగా ప్రజలనను ఉద్దేశించి ప్రశ్నించారు. భూకబ్జాలకు సహకరించడం లేదని విశాఖలో ఎమ్మార్వో రామయ్యను వైసీపీ నాయకులు అతి కిరాతకంగా చంపేశారని ఆరోపించారు. బాపట్లలో అగ్రికల్చర్ అసిస్టెంట్ పూజిత ఆత్మహత్య చేసుకున్నారని, ఆర్బీకేల్లో ఎరువులు దొంగతనం చేయడాన్ని ప్రశ్నించిన ఆమెను ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించారని విమర్శించారు. నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ అంటూ జగన్‌రెడ్డి కొత్త నాటకం మొదలు పెట్టారని అపహాస్యం చేశారు. 23వేల డిఎస్సీ పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి జగన్ నిరుద్యోగ యువతను మోసం చేశారని విమర్శించారు. తన యువగళం మొదలు కావడంతో ఏం చేయాలో తెలియక కుప్పిగంతులు వేస్తున్నారని ఆక్షేపించారు. వచ్చే టీడీపీ పాలనలో ప్రతి ఏడాది డిఎస్సీ ప్రకటించి ఖాళీలు భర్తీ చేస్తామని లోకేష్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. సొంత ఛానల్, పేపర్, సిమెంట్ ఫ్యాక్టరీ ఉన్నవాడు పేదవాడు ఎలా అవుతాడని, లక్ష రూపాయల చెప్పులు, వెయ్యి రూపాయల వాటర్ బాటిల్ తాగే జగన్‌రెడ్డికి పేదవారి సమస్యలు అర్ధమవుతాయా అని, సొంత చెల్లికే భద్రత లేకపోతే మనకు ఎలా రక్షణ ఉంటుందని కూడా ప్రశ్నించారు. జగన్‌రెడ్డిని చూస్తే కటింగ్,ఫిటింగ్ మాస్టర్ గుర్తొస్తాడని ఎద్దేవా చేశారు. బ్లూ బటన్‌తో పది రూపాయలు ఇచ్చి రెడ్ బటన్‌తో వంద నొక్కేస్తున్నారని, కరెంట్ చార్జీలు, బస్సు చార్జీలు పెంచడంతోపాటు చెత్త పన్నుతో ప్రజలను హింసిస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు ఉపశమనం కల్పించడానికి చంద్రబాబు, పవన్ కలిపి సూపర్‌సిక్స్ ప్రకటించారని లోకేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే యువతకు 20లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతిగా మూడు వేలు ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. స్కూల్‌కు వెళ్లే ప్రతి ఒక్కరికి 15వేలు ఇస్తామని, ప్రతి రైతుకు ఏడాదికి 20వేలు, ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తామని, 18 ఏళ్లు నుంచి 59 ఏళ్ల మహిలకు నెలకు 1500 చొప్పున ఏడాదికి 18 వేలు ఐదేళ్లలో 90వేలు ఇస్తామని లోకేష్ హామీల వర్షం కురిపించారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని కూడా ఆయనన్నారు. జగన్‌ని ఉత్తరాంధ్రకి పట్టిన శనిగా అభివర్ణిస్తూ మూడు రాజధానులు అంటున్న జగన్ విశాఖలో ఒక్క ఇటుకైనా వేశాడా అని ప్రశ్నించారు. విశాఖలో ప్రజాధనం లూటీ చేసి ఐదు వందల కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నాడు తప్పితే ఏం చేయలేదని ఆరోపించారు. విశాఖ రైల్వేజోన్‌కు కనీసం భూమి కూడా ఇవ్వలేదని విమర్శించారు. విశాఖ ఉక్కు భూములను కాజేసేందుకు కుట్ర పన్నారని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పి రైతులను వంచించారని ఆరోపించారు. వంశధార, నాగావళి అనుసంధానికి కృషి చేశామని, ప్రజల తాగునీటి కష్టాలు తీర్చేందుకు ఎన్టీఆర్ సుజల ద్వారా మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశామని లోకేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

అలాగే ఉద్దానంలో డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేశామని, హూదుద్, తిత్లీ తుపాన్ల సమయంలో చంద్రబాబు వేగంగా స్పందించారని చెప్పారు. ఇచ్ఛాపురం అంటే తెలుగుదేశం పార్టీ అడ్డా అన్నారు. గత ఐదేళ్లలో జగన్‌రెడ్డి ఇచ్ఛాపురం నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని విమర్శించారు. కోకోనట్ పార్క్ ఏర్పాటు చేస్తామని మోసం చేశారని ఆరోపిస్తూ మహేంద్ర తనయ, బహా/దనది ఆధునీకరణ పనులు చేపట్టలేదని విమర్శించారు. టీడీపీ అధికారంలోకి వస్తే పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని, జీడిపిక్క రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు పరిశ్రమలను కూడా ఏర్పాటు చేసి ఆదు కుంటామని హామీ ఇచ్చారు. ఒక్క రెండు నెలలు ఓపికపడితే జగన్‌ఆపేసిన సంక్షేమ కార్యక్రమాలన్నీ పునఃప్రారంభిస్తామని పేర్కొన్నారు. టీడీపీకి కార్యకర్తలే బలం. ఎంతోమంది నాయకులను, మంత్రులు, ఉపముఖ్యమంత్రులను చేసిన పార్టీ మనది. జగన్‌రెడ్డి పాలనలో తనపై 22 కేసులు పెట్టారని, హత్యాయత్నం కేసు కూడా పెట్టారని అయినా తాను తగ్గేదే లేదు అంటున్నారన్నారు. చట్టాన్ని ఉల్లంఘించి ఇబ్బంది పెట్టిన వారిపేర్లు రెడ్ బుక్‌లో రాశామని, అధికారంలోకి వచ్చాక న్యాయ విచారణకు ఆదేశించి నిబంధనలు అతిక్రమించిన వారిని జైలుకు పంపిస్తామని లోకేష్ ఈ సందర్భంగా హెచ్చరించారు. అధికారంలోకి వచ్చాక వైసీపీ సైకోలకు వడ్డీతో సహా చెల్లిస్తామని హెచ్చరించారు. శంఖారావం ద్వారా మళ్లీ మనం ప్రతిగడప తొక్కాలి, బాబు సూపర్‌సిక్స్ కార్యక్రమాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే బెందాళం అశోక్‌తో పాటు అనేక మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 12-02-2024, సోమవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
తదియ సా.5.45, పూర్వాభాద్ర మ.2.5[illegible]
వ.రా.11.35-1.02, దు.మ.12.53-1.39
2) మ.3.11-3.57 ధనిష్ట కార్తె
శుభసమయం ఉ.9.10-9.40
రాహుకాలం-ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** సెల్ఫ్‌డ్రైవింగ్ పట్ల జాగ్రత్తలు వహించండి. సంఘ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**వృషభం :** ఎదుటి వారిని నమ్మి మోసపోయే అవకాశాలు ఉన్నాయి. జాగ్రత్త వహించండి.

**మిథునం :** అప్రయత్నంగా అందివచ్చిన అవకాశం నూతన ఉత్సాహం కలిగిస్తుంది.

**కర్కాటకం :** మీడియావల్ల లాభపడే అవకాశాలు ఉన్నాయి. రాజకీయ సభలు, సమావేశాలలో పాల్గొంటారు.

**సింహం :** కారణం లేని నిష్కారణమైన అసంతృప్తి నెలకొని ఉంటుంది. నూతన పరిచయాలు.

**కన్య :** ప్రభుత్వం నుండి రావలసిన మీరు చేసిన పనుల తాలూకు బిల్స్ మీచేతికి అందివస్తాయి.

**తుల :** ఆర్థికపరమైనటు వంటి ఒత్తిడి తాత్కాలికంగా ఏర్పడుతుంది. ఉద్యోగులకు పదోన్నతుల సూచన.

**వృశ్చికం :** వృత్తిపరంగా అభివృద్ధి సాధిస్తారు. తనఖాలు విడిపిస్తారు. ఆరోగ్య నియమాలు పాటించండి.

**ధనుస్సు :** మీ మేధస్సు నలుగురిలో ప్రశంసించబడుతుంది. ఆర్థిక ఒడిదుడుకులు చికాకు కలిగిస్తాయి.

**మకరం :** గృహావసరాల ఖర్చులు మితిమీరుతాయి. వాయిదా పద్ధతులలో కొన్ని కొనుగోళ్ళు చేస్తారు.

**కుంభం :** వ్యక్తిగత బంధుత్వాలకు అతీతంగా వ్యవహరించండి. నూతన వ్యాపారాలు విస్తరిస్తాయి.

**మీనం :** ఉన్నతాధికారుల వలన కొంత ఇబ్బంది కలుగుతుంది. ఆలోచనలలో స్పష్టత లోపిస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబా[illegible]

## రాయలసీమ పౌరుషం ఉట్టిపడేలా

# రాప్తాడులో 'సిద్ధం' సభ



### - పది లక్షల మంది పార్టీ శ్రేణులు హాజరవుతారని అంచనా

### - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త బ్యూరో :** రాష్ట్రంలో పొత్తులు పెట్టుకునే పార్టీలకు చెంపలు చెల్లుమనిపించేలా ఈ నెల 18వ తేదీన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాప్తాడులో సిద్ధం సభను నిర్వహిస్తున్నాం. రాయలసీమ పౌరుషం ఉట్టిపడేలా రాప్తాడు సభను జరిపితీరుతామని రాయలసీమ జిల్లాల నుంచి 10 లక్షల మంది పార్టీ శ్రేణులు హాజరవుతారని వైసిపి రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి వెల్లడించారు. స్థానిక రహదారులు భవనాల శాఖ అతిథి గృహంలో ఆదివారం ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ....అనంతపురం జిల్లా కేంద్రానికి సమీపంలో రాప్తాడు ఆటోనగర్ వద్ద 200 ఎకరాల్లో పార్కింగ్ ప్లేస్‌తో సహా సిద్ధం సభను నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. రాప్తాడు సభ ద్వారా ఎన్నికల్లో యుద్ధానికి సిద్ధం అన్నట్లు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సమర శంఖారావం పూరిస్తాడని ఆయన తెలిపారు. హత్యాకాండలకు నిలయమైన ప్రాంతంలో వైసిపి ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజల్లో మంచిపేరు తెచ్చుకుందని అలాంటి సభలో సిద్ధం సభను ఏర్పాటు చేయడం విశేషం అన్నారు. సిద్ధం సభను విజయవంతం చేసేందుకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నేతృత్వంలో భారీ సన్నాహాలు జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు. రాయలసీమలోని 49 శాసనసభ నియోజకవర్గాలు, ఏడు పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి వైసిపి క్రియాశీల నాయకులు, కార్యకర్తలు ఈ సభకు హాజరవుతున్నారన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం ప్రజలకు చేసిన అభివృద్ధిని వివరించి మళ్లీ ఎన్నికల్లో ముందుకు వెళ్లేందుకు మొదటి సారిగా బీమిలి, దెందళూరులో సిద్ధం సభలను నిర్వహించి ప్రతిపక్షాల గుండెల్లో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రైల్లు పరిగెత్తించారన్నారు. 18న రాప్తాడులో నిర్వహించే సిద్ధం సభ ద్వారా పొత్తుపెట్టుకునే పార్టీలకు బెంబేలు పెట్టించడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైసిపి పాలన చారిత్రాత్మకం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన సంస్కరణల వల్ల సామాజిక న్యాయం జరిగి ప్రజల్లో ఎంతో మార్పు వచ్చిందన్నారు. వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థల ద్వారా గ్రామ స్వరాజ్యాన్ని వైసిపి ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. భారతదేశ రాజ్యాంగ నిర్మాత మహనుభావుడు అంబేద్కర్ కళను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నిజం చేసి చూపించాడన్నారు. అందులో భాగంగా వైసిపి ప్రభుత్వం చేసిన మేళ్లను మళ్లీ ప్రజలకు తెలియచెప్పి జనాల్లోకి వెళ్లేందుకు సిద్ధం సభను రాప్తాడులో నిర్వహిస్తున్నామని సభను విజయవంతం చేసేందుకు ఆయా ప్రాంతాల్లోని వైసిపి కార్యకర్తలు, నాయకులు ఎవరికి వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో వైసిపి నాయకులు చంద్ర, శ్రీనివాసులు, రాప్తాడు మార్కెట్ యార్డ్ మాజీ అధ్యక్షులు నాగేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆశావర్కర్లతో చర్చలు సఫలం

### - ఆశా వర్కర్స్ యూనియన్

**విజయవాడ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి :** ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూల దృక్పథంతో స్పందించిందని ఏపీ ఆశా వర్కర్‌స యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి తెలిపారు. కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె నివాస్ డైరెక్టర్ జె డి గణపతిరావుతో జరిపిన చర్చలు సఫలమైనట్లు చెప్పారు. ఆ వివరాలను యూనియన్ రాష్ట్ర నాయకులు ఎ కమల కె పోశమ్మ సీ హెచ్ పద్మ, కె అన్నామణి డి జ్యోతి లక్ష్మీరేణుకతో కలిసి శనివారం విజయవాడ బాలోత్సవ్ విలేకరులకు వెల్లడించారు. ప్రభుత్వ సెలవులు, మెడికల్ లీవ్స్ వేతనంలో కూడిన ప్రసూతి సెలవులు ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించింది. సంబంధం లేని పనులు చేయించడానికి వీల్లేకుండా సర్క్యులర్ జారీ చేయనుంది. పనిచేయని సెల్‌ఫోన్ల స్థానంలో కొత్తవి, రికార్డులు ప్రభుత్వమే ఇస్తుంది. రూ ఆరు లక్షల ప్రమాద బీమా, వయోపరిమితి 60 నుంచి 62 ఏళ్లకు పెంచేందుకు అంగీకరించింది. విధి నిర్వహణలో మరణించిన కార్యకర్తల కుటుంబాల్లో అర్హులను ఆశా వర్కర్‌గా తీసు కోవడానికి. అవకాశం కల్పించనుంది.

# తిరుమల సమాచారం

## నాలాయిర దివ్యప్రబంధగోష్టి గానంతో పురుశైవారితోటోత్సవం



**తిరుమల, ఫిబ్రవరి 11ప్రభాత వార్త ప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సేవలో తరించిన అనంతాళ్వారు 970వ అవతారోత్సవాలు తిరుమలలో ఘనంగా జరిగాయి. అనంతా ళ్వారు పురు శైవారితోటోత్సవంలో 300 మందికిపైగా ఆళ్వారులు నాలాయిర దివ్యప్రబంధ గోష్టిగానం నిర్వహించారు. పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆళ్వారులు, వైష్ణవపండితులు కలసి అనంతాళ్వారు జీవిత చరిత్రను, జీవిత వైశిష్ట్యం వివరించారు. అనంతరం అనంతాళ్వారు వంశీకులకు మర్యాద చేశారు. తిరుమలలో వివిధ రకాల సుగంధభరిత పుష్పాల మొక్కలతో పుష్పాల తోటను ఏర్పరచి, తన జీవితాన్ని భగవంతుని పాదాల వద్ద పుష్పంగా సమర్పించుకున్న భక్తాగ్రేసరుడు అనంతాళ్వారు అని పండితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు అధికారి పురుషోత్తం. అనంతాళ్వార్ వంశీకులు రంగాచార్యులు, గోవిందాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

## 16న రథసప్తమి వేడుకలకు తిరుమల ముస్తాబు



**తిరుమల,ఫిబ్రవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసం సప్తమితిథి ఘడియల్లో ఈనెల 16వతేదీ శుక్రవారం ఒకేరోజు ఏడుకొండల దేవుడు ఏడువాహనాలపై ఊరేగి భక్తులను కటాక్షించనున్నారు.సూర్యజయంతినే రథసప్తమి అని కూడా పిలుస్తారు. తిరుమలలో ఈ వేడుకలను మినీబ్రహ్మోత్సవమ్‌గా నిర్వహిస్తారు. ఆ రోజు ఉదయం5.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి ఉభయదేవేరులతో కలసి సప్తవాహనాలపై ప్రత్యక్షమిస్తారు. రథసప్తమిన తొలివాహనంగా ఉదయం 5.30గంటలకు సూర్యప్రభవాహనంతో మొదలై చివరగా రాత్రి 7గంటలకు చంద్రప్రభవాహనసేవతో వాహనసేవలు ముగుస్తాయి. సాధారణంగా ఏడాదిలో వరుసగా తొమ్మిదిరోజులు పాటు 16వాహనాలపై ఊరేగే శ్రీవేంకటేశ్వరుడు రథసప్తమిన ఒకేరోజు ఏడువాహనాలను అధిరోహించి భక్తులకు దర్శనమిస్తాడు. రథసప్తమి వేడుకలకు భక్తులు అశేషసంఖ్యలో పాల్గొనే అవకాశం ఉండటంతో ఆలయ మాఢవీధుల్లో గ్యాలరీలు, షెడ్లు, తాగునీటి సౌకర్యం, తాత్కాలిక మరుగుదొడ్లు, ఆలయం పరిసరాల్లో రంగవల్లులు తీర్చిదిద్దడం పనులు జోరుగా సాగుతున్నాయి. టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అధికారులు ఏర్పాట్లపై నిమగ్నమయ్యారు.

**- రథసప్తమిన వాహనసేవలు ఇలా!:** సూర్యజయంతి (రథసప్తమిన)రోజున రానున్న శుక్రవారం తిరుమలలో ఏడువాహనసేవలు జరుగుతాయి.ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభవాహనం మొదలై ఉదయం 8గంటల వరకు మాఢవీధుల్లో ఊరేగనుంది. ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు చిన్నశేషవాహనం, ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు గరుడవాహనం, మధ్యాహ్నం 1నుండి 2గంటల వరకు హనుమంతవాహనం, మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల వరకు చక్రస్నానమహోత్సవం, సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు కల్పవృక్షవాహనం, సాయంత్రం 6గంటల నుండి 7గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి 8గంటల నుండి 9గంటల వరకు చంద్రప్రభవాహనసేవలు ఆలయ మాఢవీధుల్లో ఊరేగనున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో శుక్రవారం జరిగే ఆర్జితసేవలు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దయ్యాయి. ఆరోజు తెల్లవారుజామున స్వామివారికి జరిగే సుప్రభాతం, తోమాల ఏకాంతంగా నిర్వహిస్తారు.

# పలు పార్లమెంట్, నియోజక వర్గాలకు రీజనల్ కోఆర్డినేటర్ల నియామకం

**విజయవాడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** రాబోయే సాధారణ ఎన్నికలకుగాను పలు పార్లమెంట్ నియోజకవర్గాలకు రీజినల్ కో ఆర్డినేటర్లను వైఎస్సార్‌సీపీ నియమించింది. ఈమేరకు పార్టీ శనివారం ప్రకటన విడుదల చేసింది. గుంటూరు, నరసరావుపేట, బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గాల రీజనల్ కో ఆర్డినేటర్‌గా విజయసాయిరెడ్డి, ఒంగోలు పార్లమెంట్, ఉమ్మడి నెల్లూరు రీజనల్ కో ఆర్డినేటర్‌గా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నియమితులయ్యారు. కర్నూల్, నంద్యాల, పార్లమెంట్ రీజనల్ కో ఆర్డినేటర్‌గా పి.రామసుబ్బారెడ్డి, కడప, రాజంపేట పార్లమెంట్ రీజనల్ కో ఆర్డినేటర్‌గా కె.సురేష్‌బాబు, ఉమ్మడి విశాఖ జిల్లా డిప్యూటీ రీజనల్ కో ఆర్డినేటర్‌గా గుడివాడ అమర్‌నాథ్, విజయవాడ నగర పార్టీ అధ్యక్షుడుగా మల్లాది విష్ణును నియమిస్తూ పార్టీ ఆదేశాలు జారీ చేసింది.

# శ్రీకాళహస్తిలో రికార్డు స్థాయిలో అభిషేకాలు



**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్త జనంతో నిండింది. శివనామస్మరణతో దద్దరిల్లింది. ఆలయం శివరాత్రిని మరపించింది.25 వేల మంది దర్శనం చేసుకున్నట్లు సమాచారం.రికార్డు స్థాయిలో అభిషేకాలు జరిగాయి.అలాగే రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగాయి. పంచభూత లింగాల్లో వాయు లింగే శ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తు తాకిడి అధికంగా చోటు చేసుకుంది. సాధారణంగానే శ్రీకాళహస్తీశ్వరాయలంలో ఆదివారం గుక్కతిప్పుకునే వీలు లేని విధంగా ఉంటుంది,ఏ సమస్య అయినా పరిష్కారం అవుతుందనే నమ్మకంతో శ్రీకాళహస్తీశ్వరుని అభిషేకాలు జరిపించుకొనుటకు వస్తుంటారు. అలాగే ఈ ఏడాది కూడా భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు.దాంతో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకున్న అధికారులు ముందు చూపుతో తోసులాట తొక్కిసలాటకు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నారు.. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకున్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ ఎఇఒ ధనపాల్ సమయస్ఫూర్తితో ముందు చూపుతో ఇన్‌అవుట్ అంటూ చర్యలు తీసుకున్నారు.దాంతో భక్తులు ప్రశాంతతో దర్శనాలు చేసుకున్నారు. ఆదివారం శ్రీకాళహస్తి పట్టణం, ఆలయ పరిసరాల్లోని నాలుగు మాడా వీధులు, సన్నిధివీధి, సువర్ణముఖి నది పరిసరాలు ఓంకార నాదం,శివనామస్మరణతో దద్దరిల్లాయి. వేకువ జామునుంచి కర్నాటక, తమిళనాడు నుంచి తరలి వచ్చిన భక్త జనం జీవనది సువర్ణముఖిలో స్నానమాచరించి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. నాలుగు గంటలకే అధికారులు ఆలయంలో గోపూజను పర్యవేక్షించారు. సిబ్బందికి బాధ్యతల్ని అప్పగించారు. గోపూజ అనంతరం భక్తుల్ని సర్వదర్శనానికి అనుమతించారు. కాగా ఐదుగంటల నుంచి స్వామిఅమ్మవార్లకు ఆలయం తరఫున అభిషేకాలు ప్రారంభించారు. ఆయన ఆలయంలోని తిష్టవేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా పర్యవేక్షించారు. ఇక ప్రసాదాల తయారి కేంద్రంలో సిబ్బందికి ముచ్చెమటలు పట్టాయి. అంచనాలకు మించి భక్తులు రావటంతో భారీ ఎత్తున ప్రసాదాల అమ్మకాలు జరిగాయి.

**రికార్డు స్థాయిలో దర్శనాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి ఆదివారం రికార్డు స్థాయిలో దర్శనాలు జరిగాయి.రూ.200 దర్శనం టిక్కెట్లు 1472,ప్రత్యేకద ర్శన టిక్కెట్లు కొనుగోలు చేసిన భక్తులు 3595 మంది ఉన్నారు. రాహుకేతుదోష నివారణ పూజలు 5వేలు అభిషేకాలు 83, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 40 జరిగినట్లు ప్రకటించారు. వచ్చిన భక్తులు ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు చేసారు.

# దమ్మున్న నేత లోకేష్ - రాబోయే ప్రభుత్వంలో కీలకపాత్ర

## -టెక్కలి 'శంఖారావం'లో అచ్చెన్నాయుడు



**అమరావతి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీకి రాబోయే సంవత్సరాలు నాయకత్వం వహించగల దమ్మున్న నేత నారా లోకేష్ అని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఆదివారం రాత్రి టెక్కలిలో నారా లోకేష్ శంఖారావం సభలో అచ్చెన్నాయుడు మాట్లాడారు.. ఒక్కఫోన్ కాల్‌తో వేలమంది కార్యకర్తలు శంఖారావంలో పాల్గొందుకు తరలివచ్చారన్నారు.. నా చివరి శ్వాస వరకు టెక్కలి ప్రజలకు, ప్రజాసేవకే అంకితమవుతానని తెలిపారు.. ఎన్టీఆర్ ప్రాతినిధ్యం వహించిన టెక్కలికి, నేను ఎమ్మెల్యే కావటం, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడ్ని కావటం నా అదృష్టమన్నారు.. మీ అందరి సహకారంతో 5 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని, అధికారమంటే ప్రజలకు సేవచేయటం, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవటం అని భావించానని అన్నారు.. చీమకు కూడ హాని తలపెట్టకుండా సేవలందించానని అన్నారు.. ఎంతో మంది ముఖ్య మంత్రులను, మంత్రులను చూశానని, 2019లో ఎపి ప్రజలు దగా పడ్డారన్నారు. ఒక్క అవకాశం పేరుతో ఒక దుర్మార్గుడిని రాష్ట్ర ప్రజలుసిఎంను చేశారన్నారు. ఇది ముమ్మాటికీ ప్రజలు చేసిన తప్పిదమే అన్నారు.. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని లక్షలకోట్లు దోచి, 16 నెలలు జైలులో ఉన్న దొంగకు ఓటేయటం ప్రజలు చేసిన తప్పే అని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.. మన పార్టీ లేకుండా చేయాలని తప్పుడు కేసులు పెట్టి అక్రమ అరెస్టులు చేశారని, జైలులో పెడితే పారిపోతామనుకున్నారని అన్నారు. తెలుగుదేశం గాలికి పుట్టలేదని, పేదల ఆకలి కేకలనుంచి పుట్టిన పార్టీ అని అన్నారు. రాష్ట్రంలో 175 స్థానాలను రాబోయే ఎన్నికల్లో టిడిపి గెలుస్తుందన్నారు. పులివెందులలో కూడ టిడిపి జెండా ఎగురవేస్తామన్నారు.. అయిదేళ్ల రాష్ట్రానికి అన్యాయం చేసిన వాడికి ఏ విధంగా ప్రజలు ఓట్లు వేస్తారని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన సిఎం జగన్ బటన్ నొక్కి 2.5లక్షల కోట్లు పేదలకు ఇచ్చానంటున్నా రన్నారు.. అప్పుతెచ్చిన 12 లక్షల కోట్లను ఏంచేశారంటూ ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో ఓడిపోతానని భావించి, నేను పేదవాడినంటూ కొత్తరాగం అందుకున్నారన్నారు. రాజధాని అంటే ఉత్తరాంధ్ర ప్రజలు మరోమారు మోసపోయి ఓట్లు వేస్తారని జగన్ అనుకుంటున్నారన్నారు.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉత్తరాంధ్ర ప్రజలు జగన్‌కు కర్రుకాల్చి వాతపెట్టారన్నారు.

## నిరుద్యోగులు జగన్ సర్కార్‌ను ఇంటికి సాగనంపుతారు : ఎఐవైఎఫ్

**విజయవాడ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి :** మెగా డీఎస్సీ ప్రకటించాలని కోరుతూ ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ సీఎం ఇంటి ముట్టడికి పిలుపునిచ్చింది.

మెగా డీఎస్సీ ప్రకటించాలని కోరుతూ ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ సీఎం ఇంటి ముట్టడికి పిలుపునిచ్చింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు తాడేపల్లిలోని ముఖ్యమంత్రి నివాసం వద్ద భారీ భద్రత ఏర్పాటు చేశారు. విజయవాడ సీపీ కార్యాలయం నుంచి సీఎం క్యాంపు కార్యాలయానికి బయలుదేరిన నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా నేతలు రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని బలవంతంగా వాహనాల్లోకి ఎక్కించారు. దీంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ నాయకులు మాట్లాడుతూ డీఎస్సీ పోస్టుల సంఖ్య 23 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు.

## శ్రీగంధవనంపై ఏనుగులు దాడి

### - ఇనుపకంచెలు, గంధం చెట్లు ధ్వంసం

**తిరుమల,ఫిబ్రవరి 11ప్రభాతవార్తప్రతినిధి** వేసవిప్రారంభానికి ముందే శేషాచలంఅడవిలో తిరుమల పాపవినాశం ప్రాంతంలో ఏనుగులగుంపు శ్రీగంధవనంపై దాడిచేశాయి. ఒక్కసారిగా పదివరకు ఏనుగుల గుంపు అడవిలోంచి దారితప్పి నీటికోసం వెతుక్కుంటూ పార్వేటమండపం సమీపంలోని శ్రీగంధవనంలోకి ప్రవేశించాయి. వనంకు రక్షణగా ఏర్పాటుచేసిన కంచెను, కొన్ని గంధం చెట్లను ఏనుగులు ధ్వంసం చేశాయి. ఆదివారం ఉదయం 5గంటల ప్రాంతంలో ఈ సంఘటన జరిగింది. అప్పటికే శ్రీగంధం వనంకు కాపలాగా ఉన్న భద్రత సిబ్బంది, అటవీసిబ్బంది వెంటనే సమాచారాన్ని పై అధికారులకు అందజేశారు. పెద్దసంఖ్యలో సిబ్బంది చేరుకుని ఏనుగుల గుంపును అడవిలోకి వెళ్ళగొట్టారు. అక్కడ ఉన్న నీటికొలనులో నీటిని తాగాయి. వనంలో ఏనుగుల పాదముద్రలు, అవి వేసిన పేడ ఆధారాలతో పదివరకు ఏనుగుల గుంపు ఇటుగా దారితప్పి వచ్చినట్లు కనుగొన్నారు. తిరుమల శేషాచలం అడవిలో ఏనుగులు సంచారం ఉంది. ప్రతి ఏడాది వేసవిలో నీటికోసం ఏనుగులు దారితప్పి సమీపంలోని శ్రీగంధవనంలోకి, పార్వేటమండపం ప్రాంతంలోకి వచ్చేస్తుంటాయి. శ్రీవారిపాదాల మార్గంలోనూ, ధర్మగిరి వేదపాఠశాల ప్రాంతంలోనూ ఏనుగులు సంచారం ఉంది. గత ఏడాది ఏనుగులు ఏకంగా మొదటిఘాట్‌లో రోడ్డుదాటుతూ భక్తులను భయాందోళనకు గురిచేశాయి. తాజాగా మళ్ళీ వేసవికాలం ఆరంభానికి ముందే తిరుమల అడవిలో ఏనుగుల గుంపు శ్రీగంధవనంలోకి రావడం, కంచెను ధ్వంసం చేయడంతో అటవీశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ఇకపై ఈ ప్రాంతంలో మరింత రక్షణ చర్యలు ,భద్రత తీసుకుంటామని టిటిడి అటవీఅధికారులుతెలిపారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శిస్తున్న కమిషనర్ అరుణ

# చిత్తూరులో పిచ్చికుక్క స్వైరవిహారం

### - తోటపాళ్యంలో 48 మందిని కరచిన శునకం

**చిత్తూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** చిత్తూరు నగరం తోటపాళ్యంలో ఆదివారం ఓ పిచ్చికుక్క స్వైర విహారం చేసింది. ఈ ప్రాంతంలో వీధుల్లో వెళ్తున్న వారిని, స్థానికులను పిచ్చికుక్క భయభ్రాంతులను చేసింది. ఒక్కసారిగా దొరికిన వారిని దొరికినట్లు కరుస్తుండటంతో ఆ ప్రాంత ప్రజలు ఆ పిచ్చికుక్కకు పూర్తిగా భయపడ్డారు. సుమారు 50 మంది వరకు కరవడంతో కుక్క కరచిన బాధితులు చికిత్స కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికిలో ఇంజెక్షన్లు వేయించుకోవడం కోసం క్యూ కట్టారు. విషయం తెలిసిన మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ, డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డిలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. అలాగే తోటపాళ్యంలో ప్రజలపై స్వైర విహారం చేస్తున్న పిచ్చి కుక్కను సత్వరం పట్టుకోవాలని కమీషనర్ డాక్టర్ జె.అరుణ ఆదేశించడంతో రంగంలోకి దిగిన పబ్లిక్ హెల్త్ అధికారులు, సిబ్బంది ఆ పిచ్చికుక్కను పట్టుకొన్నారు. ఈ విషయంపై మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ నగర పరిధిలో వీధి కుక్కలను సైతం పట్టుకొని దూర ప్రాంతాల్లో వదలిపెట్టాలని హెల్త్ విభాగం అధికారులను ఆదేశించారు.

# అన్ని పార్టీలూ బిజెపికి దాసోహం

## ఆర్ ఎస్ ఎస్ కబంధ హస్తాల్లో బిజెపి

### దేశం ప్రమాదకర స్థితిలో ఉంది

### విశాఖ నుంచి పోటీకి రెడీ

### మీట్ ది ప్రెస్‌లో డాక్టర్ కె ఎ పాల్

**విజయవాడ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి :** అన్నా రాజకీయ పార్టీలు కేంద్రాల్లో ఉన్న బిజెపికి దాసోహం అవుతున్నాయని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు డాక్టర్ కే ఏ పాల్ విమర్శించారు. ఆర్ఎస్ఎస్ దేశానికి అతిపెద్ద ప్రమాదకరిగా మారిందని, బిజెపి, ఆర్ఎస్ఎస్ కబంధహస్తాల్లో దేశం ప్రమాదకరమైన స్థితిలో ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విజయవాడ ఏపీయూడబ్ల్యూజే భవన్‌లో ఆదివారం డాక్టర్ కే ఏ పాల్ తో మీట్ ది ప్రెస్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైజరైన డాక్టర్ కే ఏ పాల్ మాట్లాడుతూ దేశం ప్రమాదకరమైన స్థితిలో ఉందని దాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరి మీద ఉందని ఆయన పిలుపునిచ్చారు. అంతర్జాతీయ శాంతి దూతగా ఉన్న నేను దేశాలు వదిలి తెలుగు రాష్ట్రాల్లో ఎందుకు తిరుగుతున్నాను అనేదానిపై రకరకాల ఊహాగానాలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాశాంతి పార్టీని స్థాపించటం దేశాన్ని ఆంధ్రప్రదేశ్ను శాంతియుతంగా అభివృద్ధి పథంలో పయనింపజేయటానికి తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. డాక్టర్లు ఐఏఎస్, ఐపీఎస్ ఎంతోమంది సీనియర్లు ప్రజాశాంతి పార్టీలో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. 54శాతం ఓటు బ్యాంకు ఉన్న పార్టీగా ప్రజాశాంతి పార్టీ నిలిచిందని తెలిపారు. మోడీ గుండెల్లో రైళ్ల పరిగెడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఏ కులం వారైనా పేద బడుగు వర్గాల ప్రజల కోసం పోరాటం చేసినట్లు ఆయన కొనియాడారు. ఎన్టీఆర్కు ఎందుకు భారతరత్న ఇవ్వలేదని ప్రశ్నించారు. స్వర్గీయ బాలయోగిని కుట్రజేసి చంపేశారని పివి నరసింహారావు గారి అంత్యక్రియల్లో పాల్గొని ఆయనకు భారతరత్న ఇవ్వాలని ప్రతిపాదించినట్లు ఆయన గుర్తు చేశారు. మోడీని ఢీ కొట్టి నాయకులు ఎవరూ లేదని, ఇతరులను నేను విమర్శించలేదని ఆయన పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ ఎందుకు వీటిపైన మాట్లాడటం లేదని, పవన్ కళ్యాణ్ చిరంజీవి కలిసి పెట్టిన పార్టీ ఏమైంది అని ఆయన ప్రశ్నించారు. ప్రజా రాజ్యం పార్టీని స్థాపించటం దాన్ని కాంగ్రెసుల విలీనం చేయటం వంటివి ఎందుకు చేశారు. ఇప్పటికీ ఎవరికీ తెలియదని ఆయన అన్నారు. 20 సీట్లకు ఎందుకు అమ్ముడుపోయారని ప్రశ్నించారు తాను అధికారంలోకి వస్తే 10 లక్షల కోట్లు ఒక్క సమ్మిట్ ద్వారా తీసుకొచ్చి దేశాన్ని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పైన చేస్తానని డాక్టర్ కే ఏ పాల్ వెల్లడించారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన దగ్గరకు వచ్చి ఎకనామిక్ సమ్మిట్ పెట్టమని కోరితే తాను దానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

కేసీఆర్ స్వస్థత పరచాలని ఆయన్ని పరామర్శించి ప్రార్థించినట్లు తెలిపారు. అటు దేశం ఇటు రాష్ట్రాలు అప్పుల కుప్పలో కూరుకు పోతున్నాయని ప్రతి వ్యక్తిపైన కోటి రూపాయల అప్పు ఉందని వీటిని తీర్చే సత్తా తనకే ఉందని పేర్కొన్నారు.

## అయోధ్యకాండ అఖండపారాయణం



**తిరుమల,ఫిబ్రవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణం కోసం సాక్షాత్తు కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ తిరుమల నాదనీరాజనం వేదికపై ఆదివారం ఉదయం జరిగిన 7వ విడత అయోధ్యఅఖండపారాయణం155 శ్లోకాలు నిరంతరాయంగా పండితులు పఠించారు. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు సాగిన ఈ అఖండపారాయణంలో 22వ సర్గనుండి 25వసర్గ వరకు 155 శ్లోకాలు, యోగవాశిష్టం, ధన్వంతరి మహామంత్రం 25 శ్లోకాలు ఆద్యంతం భక్తిభావాన్ని చాటింది. వేదపండితులు అఖండపారాయణం చేయగా పలువురు భక్తులు భక్తితో వారిని అనుసరించి శ్లోక పారాయణంతో తిరుమల మరింత ఆధ్యాత్మికత ఉట్టిపడింది. తిరుమలగిరులు ఆదివారం ఉదయం రామనామంతో ప్రతిధ్వనించాయి. ధర్మగిరివేదవిజ్ఞానపీఠం పండితుడు శేషాచార్యులు,అనంత,మారుతి శ్లోక పారాయణం చేశారు.

వార్త

మనిషి ఎలా మరణించాడన్నది కాదు,
ఎలా జీవించాడన్నది ముఖ్యం.

-వాల్టర్‌స్కాట్

# రగులుతున్న 'ఐరోపా' ఖండం

ప్రజాస్వామ్య వ్యవస్థ పరిపుష్టంగా ఉన్న దేశాల్లో భావప్రకటనా స్వేచ్ఛకు ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. అలాగే అభివృద్ధిచెందిన దేశాల్లో కూడా కొన్నింట మనకు ఈ స్ఫూర్తి దర్శనమిస్తుంది. ఎక్కువ శాతం యూరోపియన్ దేశాలు మాకు సమస్యలే లేవన్నట్లు వ్యవహరిస్తాయి. ప్రపంచంలోని ఇతర దేశాలకు అభివృద్ధిపరంగా దిశానిర్దేశం చేస్తాయి. అలాంటి 27 దేశాల కూటమిలో ఇప్పుడు నిరసనలు, ఆందోళనలు పెరుగుతున్నాయంటే ఆశ్చర్యం కలుగక మానదు. ఉక్రెయిన్, రష్యాదాడి మినహాయిస్తే ఈదేశాల్లో కొంత శాంతి సామరస్య వాతావరణం ఉంటుంది. అలాంటిది ఇప్పుడు రైతాంగం మొత్తం వీధుల్లోకి వచ్చారు. యూరోపియన్ కూటమి అనుసరిస్తున్న పర్యావరణ, ఇతర విధానాలు తమకు ఆర్థికభారం పెంచుతున్నాయంటూ రైతులు ట్రాక్టర్లతో నిరసనప్రదర్శనలు చేపట్టారు. ఈయూ విధానాల వల్ల తాము పండించిన ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు రాకపోగా నిర్వహణ వ్యయం మరింత భారం అవుతున్నదని ఈ రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రత్యేకించి స్పెయిన్, పోలాండ్ దేశాల్లో ఎక్కడ చూసినా ఇప్పుడు ట్రాక్టర్లతో నిరసనప్రదర్శనలు పెరిగిపోయాయి. ఉత్పత్తి వ్యయం పెంచే విధానాలు మాకు వద్దని, లాభాలే లేకుండా ప్రస్తుత విధానాలున్నాయని, ఇక ఐరోపాయేతర దేశాలనుంచి అనవసర పోటీని ఎదుర్కోనాల్సి వస్తుందని ఈ దేశాలు వాదిస్తున్నాయి. ఇటీవల కొన్ని వారాలనుంచే ఈయూలోని సభ్యదేశాలు పర్యావరణ పరంగాను, ఇతరత్రా వ్యవసాయరంగంలో పలు ఆంక్షలతో కూడిన విధానాలు అమలుకు తెచ్చారు. వీటివల్ల తమకు ఆర్థికభారం తప్ప ప్రయోజనం లేదని రైతులు, రైతుసంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రస్తుతం ఐరోపా కూటమి అమలు చేసే విధానాల వల్ల ఇతర దేశాల దిగుమతుల కంటే కూడా స్వదేశీ ఉత్పత్తులు భారం అవుతాయని అందువల్ల ఈ విధానాలు ఐరోపాయేతర దేశాలకు మేలుచేస్తున్నట్లుగా ఉందని రైతు కమిటీలు ఆరోపిస్తున్నాయి. యుద్ధంతో రక్తమోడుతున్న ఉక్రెయిన్ నుంచి ఇప్పుడు కారుచౌకగా పాలు, ఇతర ఉత్పత్తులను దిగుమతి చేసుకుని గోదాముల్లో భద్రపరిచారని పోలాండ్ రైతులు ఆరోపిస్తున్నారు. ఉక్రెయిన్ ఆహార ఉత్పత్తులన్నీ స్పెయిన్,పోలాండ్ దేశాల గోదాముల్లో ఉంటే తమ దేశీయ ఉత్పత్తులకు ధరలు ఎలా పెరుగుతాయని అందువల్లనే ధరలు 40శాతానికి పైగా తగ్గిపోయాయని పోలాండ్ రైతులు ఆరోపిస్తున్నారు. పోలాండ్ చక్కెర, పాలు, మాంసం ఇతర ఉత్పత్తులకు ఇప్పుడు బహిరంగ మార్కెట్‌లో అత్యంత తక్కువ ధరలు పలుకుతున్నట్లు వారు వాపోతున్నారు. యూరోపియన్ యూనియన్ దేశాలు ఇటీవలి కాలంలోనే రసాయనాల వినియోగంపై ఆంక్షలు మరింత కఠినంచేసింది. కర్బన ఉద్గారాలను తక్కువ చేయాలని జారీ అయిన ఆదేశాలు ఉత్పత్తి, తద్వారా ఆదాయవనరులను కూడా తగ్గిస్తున్నట్లు రైతులు, రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ రెండుదేశాల్లోను గడచిన వారం రోజులుగా రైతులు ఈ విధానాలకు వెంటనే స్వస్తిచెప్పాలని లేనిపక్షంలో నిరవధిక ఆందోళనలు తప్పవని హెచ్చరికలు చేస్తున్నారు. అదే స్పెయిన్‌లో అయితే ఆందోళన నిర్వహిస్తున్న రైతు సంఘాలు ప్రధాని పెడ్రోశాంచెజ్ నివాసాన్ని ముట్టడించాలని పిలుపునిచ్చాయి. మరో పదిరోజులవరకూ ఈ నిరసన ప్రదర్శనలను ఇలాగే కొనసాగిస్తామని అల్టిమేటమ్ ఇచ్చాయి. ఇప్పటికే యూరోపియన్ దేశాల్లో ద్రవ్యోల్బణం పెరుగుతూపోతోంది. రొమేనియా, చెక్‌రిపబ్లిక్, బ్రిటన్ జర్మనీ దేశాల్లో నిత్యావసరాల ధరల పెరుగుదలపట్ల తీవ్ర ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. యూరోప్‌లోని అన్ని దేశాల్లోను ఇంచుమించుగా ద్రవ్యోల్బణం పెరిగిపోతోందన్న వాదన ఉంది. వీటివల్లనే ఒకప్పుడు బ్రిటన్‌లో ప్రధానిపదవికి లిజ్‌ట్రస్ రాజీనామా కూడాచేయాల్సి వచ్చింది. వీటన్నింటికీ మూలకారణం ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రేనని చెప్పకతప్పదు. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం వల్లనే తమకు విద్యుత్ బిల్లులు, ఇంధన బిల్లులు, ఆహార ఉత్పత్తుల ధరలు భారీగా పెరిగిపోయాయని కొన్ని దేశాలు ఇప్పటికీ ధ్వజమెత్తుతున్నాయి. ఐరోపా కూటమి ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలిచి ఆయుధాలు సరఫరా చేయడంవల్లనే చౌకగా లభించే రష్యా చమురు, గ్యాస్‌లు అందకుండా పోయాయని కొన్నిదేశాల్లో పాలకులే నిరసన తెలుపుతున్నారు. 19 దేశాల్లో ద్రవ్యోల్బణం 9.9శాతానికి చేరింది. అగ్రరాజ్యం ఫ్రాన్స్‌లో అయితే6.2శాతంగాఉంది. రొమేనియాలో కూడా ఇంధనం, విద్యుత్, ఆహార ఉత్పత్తుల ధరలు పెరిగిపోవడంపై ఇప్పటికే నిరసనలు మొదలుపెట్టారు. దీనివల్ల లక్షలాది ప్రజలు మళ్లీ పేదరికంలోకే వెళ్లిపోతారన్నది వారి వాదనగా ఉంది. ప్రజలు తాము ఇష్టపడిన ఉత్పత్తులు కొనుగోలు చేసుకునే పరిస్థితులు ఐరోపా కూటమిలో ఎక్కడా లేవు. ప్రస్తుతం కూటమి అమలుచేసే పర్యావరణ కఠిన విధానాలు రైతాంగానికి ఎంతమాత్రం అమలుసాధ్యం కాదని అందువల్లనే వీటిని తక్షణమే ఉపసంహరించి వాటిస్థానంలో రైతుకు గిట్టుబాటుధరలు, ఆహార ఉత్పత్తులకు అనువైన మార్కెట్లను కల్పించాలన్న డిమాండ్లు తెరపైకి వచ్చాయి. ఆచరణ సాధ్యంకాని విధానాలతో వ్యవసాయాన్ని కుంటుపరుస్తున్నారన్న వాదనలు తీవ్రస్థాయిలో ఉన్నాయి. కార్పొరేట్లు, పారిశ్రామిక రంగానికే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చే యూరోపియన్ అగ్రరాజ్యాలు వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యంచేస్తే ఇలాంటి పరిస్థితులే ఎదురవుతాయని ఇప్పటికీ తెలుసుకోలేకపోతున్నాయి. నిత్యావసర వస్తువులను సైతం దిగుమతి చేసుకునేందుకే ఆసక్తి చూపిస్తే ఇక భవిష్యత్తులో ఆదేశాల్లో ఆహార ఉత్పత్తులపైనా మరో ఉద్యమం నడిచినా ఆశ్చర్యపోనవసరంలేదు.

ఒక పని అంటే గాని, లేదా దానివల్ల కలిగే ఫలితాలంటే గానీ భయపడి, ఆ పని చేయడాన్ని మానుకోవడం చాలా చిన్నతనం.



మహాత్మాగాంధీ

గత చరిత్రను స్మరించడం అంటే ప్రస్తుతపు చరిత్రను మరవకుండా ఉండటానికే.



అంబేద్కర్

# ప్రజావాక్కు



### భగవద్గీతపైనే ప్రమాణం చేయాలి

హిందువుల పవిత్ర గ్రంథం 'భగవద్గీత'పై ప్రమాణం కేవలం కోర్టులలోనే ఉపయోగిస్తున్నారు. 'భగవద్గీత'పై ప్రమాణం చేసి అంతా నిజమే చెబుతా, అబద్ధం చెప్పను అని ప్రమాణం చేస్తారు. ప్రమాణం అయితేచేయిస్తారుకాని నేరస్తులు చెప్పే దానికి పొంతన ఉండదు. ఏదో ఉబుసుపోక చేయిస్తున్నారు అనే తలంపు ఉంది. అంటే భగవద్గీతపై ప్రమాణం ఒక ప్రామాణికమైంది. ఎంత కరుడు గట్టిన నేరస్తుడు అయినా భగవద్గీతను చూసి నిజమే చెబుతాడు అని తలంచి ప్రమాణం చేయిస్తుంటారు. నిజం నిక్కచ్చిగా చెప్పినప్పుడే భగవద్గీతకు విలువ. అవినీతి జాడ్యం పోవాలంటే నాయకులు, ప్రభుత్వ ఉద్యోగస్తులు, హిందువుల ప్రామాణిక గ్రంథం అత్యంత విలువైన భగవద్గీతపై ప్రమాణం చేయించాలి.

-కనుమ ఎల్లారెడ్డి, అమెరికా

### మేడారంలో సౌకర్యాలు కల్పించాలి

ఆసియాలోనే పేరుపొందిన అతిపెద్ద గిరిజన సారలమ్మ జాతరకు దేశ నలుమూలల నుంచిభక్తులు దర్శించుకోవడానికి వస్తారు. వారికి తగిన ఏర్పాట్లు రాష్ట్ర ప్రభుత్వం చూసుకోవాల్సి ఉంటుంది. అక్కడ నిత్యవసరమైన మంచినీరు, భక్తులువంటచేసుకొని తినడానికిగుడారాలు, పార్కింగ్, ప్రాథమిక వైద్యశిబిరాలు, వచ్చివెళ్లే వారికి అర్థమయ్యే విధంగా సూచిక బోర్డులువంటి ఏర్పాట్లుచేసి ఎప్పటికప్పుడు మున్సిపల్ సిబ్బందితో పరిసరాల ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూస్తూ ప్రశాంతమైన వాతావరణంలో మేడారం పండుగ జరిగేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి.

- మిద్దె సురేష్, నాగర్ కర్నూల్

### బోగస్ ఓట్లు తొలగించాలి

రాష్ట్రంలో బోగస్‌ఓట్లు ఎక్కువగా ఉంటున్నాయి. దీనివల్ల మంచి నాయకున్ని ఎన్నుకునే అవకాశంలేకుండా పోతుంది. మరణించినవారి ఓట్లను తొలగించాలి. ఒకే వ్యక్తికి రెండు చోట్ల అంటే స్వగ్రామంలో, వలస వెళ్లి పనిచేసే చోట ఓటు హక్కు కలిగి ఉంటున్నారు. అలాగే మహిళలు పెళ్లి అయిన తరువాత ఇటు అత్తవారి ఊరిలో, అటు కన్నవారి ఊరిలో ఓటుహక్కు కలిగి ఉంటున్నారు. వీటిని తొలగించాలి. ప్రలోభాలకు ఆశపడి రెండు చోట్ల ఓటు హక్కు కలిగి ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

-టి.రమణారావు, విజయనగరం జిల్లా

### తొలి వెలుగు భారత రత్నం పివి

దేశ అత్యున్నత పౌరపురస్కారమైన భారతరత్న 1954 నుంచి అందచేస్తున్నారు. ఈ యేడాది ఐదుగురికి కేంద్రం భారత రత్న ప్రకటించింది. తాజాగా మాజీ ప్రధానులు పివి నరసింహారావు, చౌదరి చరణ్‌సింగ్, భారత హరిత పితామహుడు ఎమ్మెస్ స్వామినాథన్‌లకు ఈ పురస్కారాలు ప్రకటించారు. వీరితో కలిసి మొత్తం 53మందిని భారతరత్న పురస్కారాలకు ఎంపిక చేశారు. దేశంలో ఆర్థికసంస్కరణల రూపశిల్పి, మన తెలుగు తేజం పివి భారతరత్నకు ఎంపికైన తొలి వెలుగు వారు కావడం విశేషం. క్లిష్టపరిస్థితుల్లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన పివి ఆర్థికరంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకువచ్చారు. బహుముఖ ప్రజ్ఞాశాలిపివి నరసింహారావుకు భారతరత్న పురస్కారం ప్రకటించడం ప్రతి తెలుగు వారికి గర్వకారణం.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### వ్యవసాయ ప్రణాళిక అవసరం

దేశానికి వ్యవసాయ ప్రణాళిక అవసరం అనిపిస్తుంది. పంటల మార్పిడి కూడా అవసరం. ఎందుకంటే దక్షిణాది రాష్ట్రాలు ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాలు వరిని ఎక్కువగా పండిస్తున్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లో గోధుమ జొన్న లాంటి పంటలే ఎక్కువగా పండిస్తున్న ఈ తరుణంలో వ్యవసాయం నిపుణులతోను రైతు సంఘాల సభ్యులతో వ్యవసాయ ఆర్థికవేత్తలతో ఒక కమిటీ వేసి ఆ పంటల ప్రణాళిక అమలు చేయాలి. వందనశివ, దేవేందర్‌శర్మ లాంటి ప్రముఖులతో ఒక సలహా సంఘం ఏర్పాటు చేయాలి. జిల్లా మండల గ్రామాల స్థాయిలో వ్యవసాయ ప్రణాళిక వికేంద్రీకరణ చేపట్టి ఏ ప్రాంతంలో ఏపంటలు పండుతాయి. ఏపంటలు రైతులకు ఆర్థికంగా బలో పేతం చేయడంలో ఉన్నాయో తెలుసుకొని రైతులను కూడా భాగస్వామ్యం చేయాలి.

-భారత అవినాష్, జనగామ

### ఆహారోత్పత్తులను పెంచాలి

రెండేళ్ల క్రితం వచ్చిన కొవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని గడగడలాడించింది. అయితే ఇటువంటివి వందేళ్లకోసారి అవకాశం ఉంటుంది. దీనికంటే భయంకరమైన ఆకలి దారిద్ర్యం పెరుగుతున్న జనాభా, తగ్గుతున్న వ్యవసాయం తదితర కారణాల్లో రోజురోజుకూ ఆహారపు కొరత పెరుగుతుంది. ఈ పరిస్థితుల్లో ఆహార ఉత్పత్తి తక్కువ ఉన్న ప్రాంతంలో ఎక్కువ ఆహారాన్ని ఉత్పిత్తి చేసి కొంత ఆహార సంక్షోభాన్ని నివారించవచ్చు.

-యం.శంకర్, తిరువూరు

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# కులగణనతోనే ఆర్థిక, సామాజిక న్యాయం

*దేశంలోని రెండు ప్రధాన జాతీయ పార్టీలలో ఒకటైన కాంగ్రెస్‌పార్టీ కులగణనపై స్పష్టమైన వైఖరిని వెల్లడి చేస్తూ మేము కేంద్రంలో అధికారంలోకివస్తే కులగణన చేపడతామనే హామీ ఇస్తున్న సందర్భంలో అధికార భారతీయ జనతాపార్టీ కూడా కులగణన పట్ల 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందే తనవైఖరి స్పష్టంచేయాల్సిన అవసరంఉంది. మెజారిటీ ప్రజల ప్రయోజనాలు కాపాడకుండా వారి ఆర్థిక సామాజిక సమానత్వం కోసం కృషి చేయకుండా ప్రభుత్వ లక్ష్యమైన వికసిత్ భారత్ లక్ష్యాన్ని 2047నాటికి ప్రభుత్వం ఎలా చేరుకుంటుంది. కులగణన మెజార్టీ ప్రజల ఆత్మగౌరవ ఆకాంక్ష. ఆ ఆకాంక్షను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. మెజార్టీప్రజల ప్రయోజనాలు నెరవేర్చకుండా ఆకాంక్షలను గుర్తించకుండా ప్రపంచంలో మూడవఅతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఎదిగినా ఉపయోగంఉండదు. భారత్ సంపన్న భారత్‌గానే కాకుండా సంక్షేమ భారత్‌గా ఎదగాలనేదే ప్రజల ఆకాంక్ష.*



డాక్టర్ తిరునహరి శేషు

భారతదేశం లాంటి అతిపెద్ద జనాభా గల ప్రజాస్వామిక దేశంలో ఆర్థిక సామాజిక న్యాయం కోసం జనగణలో భాగంగా కులగణన కూడా చేపట్టాలని దశాబ్దాలుగా వెనుకబడిన వర్గాలు డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. కానీ కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా కుల ఆధారిత జనగణన చేయడానికి ముందుకు రాకపోవడం వలన వెనుకబడిన తరగతులకు అన్యాయం జరిగిందనే భావన వ్యక్తం అవుతుంది. బ్రిటిష్ పాలనా కాలంలో 1881 నుంచి 1931 వరకు ఆరు పర్యాయాలు జరిగిన జనాభా లెక్కల సేకరణలో కుల ఆధారిత జనగణన జరిగింది. కానీ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1951 నుండి 2011 వరకు 7 పర్యాయాలు జరిగిన జనాభా లెక్కలసేకరణలో మాత్రం కేంద్రంలోని ఏప్రభుత్వం కుల ఆధారిత జనగణన చేయడానికి ముందుకు రాలేదు. కుల ఆధారిత జనగణన ద్వారానే తమ దశాబ్దాల వెనుకబాటుతనం నుండి బయటపడతామని భావిస్తున్న వెనుకబడిన తరగతులు దేశవ్యాప్తంగా జనగణనలో భాగంగా కులఆధారిత జనగణన జరగాలనే డిమాండ్‌ని ముందుకు తెస్తున్నాయి. 1948 భారత జనాభా గణాంకాల చట్టం ప్రకారంగా జనగణన చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. 1953లో ఏర్పాటైన మొదటి జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్ కాకా కలేల్కర్ 1961కి ముందే కుల ఆధారిత జనగణన చేయాలని తన నివేదికలో సూచించారు. 1978లో ఏర్పాటు అయిన మండల కమిషన్ రిపోర్టు కూడా వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంక్షేమం కోసం కులగణన చేయాలనే సూచన చేసింది. కానీ కేంద్రంలో ఏ పార్టీ ప్రభుత్వం ఉన్నా జనగణనలో కుల ఆధారిత జనగణన జరగలేదనేది వాస్తవం. గత కొంతకాలంగా దేశంలో కులగణన జరగాలనే డిమాండ్ వెనుకబడిన తరగతుల నుండి వస్తున్న నేపథ్యంలో దేశంలో సోషలిస్ట్ భావజాలానికి సోషల్ జస్టిస్‌కి కేంద్రస్థానమైన బీహార్‌లో రాష్ట్ర ప్రభుత్వం బిహారి జాతి ఆధారిత జనగణన పేరుతో కుల గణన చేయడం వలన దేశంలో బీహార్ ఒక రోల్‌మోడల్‌గా నిలబడింది. బీహార్‌లో జరిగిన కులగణన స్ఫూర్తితో ఒడిశా, మహారాష్ట్ర, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, హర్యానా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కుల గణన చేయాలనే నిర్ణయం తీసుకున్నాయి. బీహార్‌లో జరిగిన కులగణన అనేక ప్రశ్నలకు సమాధానం చెబుతుంది. అనేక సమస్యలకు పరిష్కారం చూపుతుందనడంలో సందేహంలేదు. బీహార్‌లో కులగణన జరగకుండా అనేక రూపాల్లో అడ్డుపడినా అన్ని అవాంతరాలను అడ్డంకులను అధిగమించి కులగణన చేయడం కులగణనికి వ్యతిరేకంగా ఉన్న వారికి చెంపపెట్టుగానే భావించాలి. భారతదేశ జనణనలో కొన్ని కులాల గణనచేసి మెజార్టీ కులాలైన వెనుకబడిన తరగతుల కులగణన చేయకపోవడం అన్యాయం అనే విషయాన్ని మరుగునపెట్టి కులగణన చేయడం వలన సమాజాన్ని దేశాన్ని కులాలవారీగా విడగొడతారా అనేవాదన తెరపైకి తెస్తూ కులగణనకి అడ్డుపడటం వాంఛనీయంకాదు. కులగణన ఆధారంగా వెనుకబాటుతనాన్ని గుర్తించవచ్చుఅని సుప్రీం కోర్టు ధర్మాసనం తీర్పుచెప్పిన నేపథ్యంలో కులగణన చేయకుండా వెనుకబాటుతనాన్ని ప్రభుత్వాలు ఎలా నిర్ధారించగలుగుతాయి.



సామాజిక ఆర్థిక అసమానతలు విస్తృతంగా ఉన్న మనలాంటి దేశంలో సామాజిక ఆర్థిక న్యాయం కుల గణన ద్వారానే సాధ్యమవుతుందనే విషయాన్ని విస్మరించకూడదు. భారతదేశం లాంటి దేశాలలో కులాన్ని వేరు చేసి చూడటం సాధ్యంకానీ పరిస్థితుల్లో కులం ఆధారంగా వెనుకబాటుతనాన్ని గుర్తించటాన్ని అభ్యంతర పెట్టలేం. ఒకవేళ అలాంటి అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుంటే మెజార్టీ కులాలకు అన్యాయం జరగక మానదు. 77సంవత్సరాల స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఇదే జరిగిందనే విషయాన్ని మర్చిపోకూడదు. మెరుగైన ప్రభుత్వ విధానాల రూపకల్పనకి రిజర్వేషన్లను మరింత హేతుబద్ధంగా అమలు చేయడానికి సంక్షేమ పథకాల రూపకల్పనకి నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు చేరటానికి పేదలను గుర్తించడానికి అసమానతల స్థాయిని తెలుసుకోవడానికి బడ్జెట్‌లో నిధులను కేటాయించడానికి వనరుల పంపిణీకి, వివిధవర్గాల సామాజిక ఆర్థిక స్థితిగతులను తెలుసుకోవడానికి, కులగణన ఒక ఆధారంగా పనిచేస్తుందనటంలో సందేహంలేదు. స్వాతంత్ర్యం వచ్చిన ఈ 77సంవత్సర కాలంలో లక్షలకోట్ల రూపాయల బడ్జెట్ సంక్షేమ పథకాలు నిజమైన పేదలకు, లబ్ధిదారులకు చేరకపోవడానికి ప్రభుత్వవిధానాలు లక్ష్యాలను చేరుకోకపోవడానికి కారణం ప్రభుత్వాలు కులగణనచేపట్టక పోవడమే అని గుర్తించాలి. బీహార్‌లో కులగణన తరువాత ప్రస్తుతం అమలులో ఉన్న 50 శాతం రిజర్వేషన్లను 65 శాతానికి ఒబిసిల రిజర్వేషన్లు 33శాతం నుండి 43 శాతానికి పెంచాలని తీసుకున్న నిర్ణయానికి కులగణనే ఆధారం. అలాగే బీహార్‌లో 34 శాతం జనాభా నెలసరి సంపాదన ఆరువేల రూపాయల కంటే తక్కువ. రోజుకి రెండువేలకంటే తక్కువ కాబట్టి ఈ కులగణన ఆధారంగా ప్రభుత్వం తన విధానాలను రూపొందించుకోవడానికి పేదల పక్షాన నిర్ణయాలు తీసుకోవడానికి ఏకులం ఆర్థికస్థాయి ఎంత అసమానతల తీవ్రత ఏస్థాయిలో ఉందో గుర్తించడానికి నిర్ణయాలు తీసుకోవడానికి బీహార్‌లో కులగణన సహాయపడుతుందిఅని నిరూపితమైంది. కేంద్ర ప్రభుత్వం 2017లో నియమించిన జస్టిస్ రోహిణి కమిషన్ రిపోర్టు ప్రకారంగా దేశంలో2633 ఒబిసి కులాలు ఉంటే 37శాతం కులాలకు ఏ విధమైన ప్రయోజనాలు దక్కలేదని 97శాతం ఉద్యోగాలు కేవలం 25 శాతం కులాలకు దక్కాయని చెప్పటం అసమానతల స్థాయిని తెలియచేస్తుంది. మండల్ కమిషన్ సిఫారసుల మేరకు కేంద్ర ప్రభుత్వ విద్యా, ఉద్యోగాలలో ఒబిసిలకి అమలులోకి వచ్చిన27శాతం రిజర్వేషన్లు కూడా పూర్తిగా అమలు చేయకపోవడం వలన చట్టసభలలో రిజర్వేషన్లు లేకపోవడం వలన దేశంలోని మెజార్టీప్రజలైన వెనుకబడిన తరగతులకు అన్యాయం జరుగుతుంది. కాకా కలేల్కర్ కమిషన్ మండల్ కమిషన్ జస్టిస్ రోహిణి కమిషన్ సిఫారసులు అమలులోకి వచ్చినప్పుడు కులగణన జరిగినప్పుడు వెనుకబడినవర్గాలుఆర్థిక, సామాజిక న్యాయంవైపు అడుగులు వేసే అవకాశం ఉంది. విద్య, ఉద్యోగ అవకాశాలలో సంపదలో వెనుకబడిన వర్గాలు ఏస్థాయిలో ఉన్నారో తెలుసుకునే హక్కువారికి ఉంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాల్సిన అవసరం ఉంది. దేశంలోని రెండు ప్రధాన జాతీయ పార్టీలలో ఒకటైన కాంగ్రెస్‌పార్టీ కులగణనపై స్పష్టమైన వైఖరిని వెల్లడి చేస్తూ మేము కేంద్రంలో అధికారంలోకివస్తే కులగణన చేపడతామనే హామీ ఇస్తున్న సందర్భంలో అధికార భారతీయ జనతాపార్టీ కూడా కులగణన పట్ల 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందే తనవైఖరి స్పష్టంచేయాల్సిన అవసరంఉంది. మెజారిటీ ప్రజల ప్రయోజనాలు కాపాడకుండా వారి ఆర్థిక సామాజిక సమానత్వం కోసం కృషి చేయకుండా ప్రభుత్వ లక్ష్యమైన వికసిత్ భారత్ లక్ష్యాన్ని 2047నాటికి ప్రభుత్వం ఎలా చేరుకుంటుంది. కులగణన మెజార్టీ ప్రజల ఆత్మగౌరవ ఆకాంక్ష. ఆ ఆకాంక్షను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. మెజార్టీప్రజల ప్రయోజనాలు నెరవేర్చకుండా ఆకాంక్షలను గుర్తించకుండా ప్రపంచంలో మూడవఅతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఎదిగినా ఉపయోగంఉండదు. భారత్ సంపన్న భారత్‌గానే కాకుండా సంక్షేమ భారత్‌గా ఎదగాలనేదే ప్రజల ఆకాంక్ష. ●

# పద్మాలు, రత్నాల వెనుక సరికొత్త పద్మవ్యూహం?

**ఐ.ప్రసాద రావు**

భారతదేశంలో అత్యున్నత పురస్కారం భారతరత్న అని మన అందరికీ తెలిసిందే. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఒకే సంవత్సరంలో ఈ 2024లో అత్యధికంగా, కొన్ని రోజుల గడువులోనే వివిధ వ్యక్తులకు ఐదు భారత రత్న అవార్డులు ప్రకటించడం వెనుక రాజకీయ అంశాలు ఉన్నట్లు కనిపిస్తుంది. ప్రస్తుతం 2014 నుంచి కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం, బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీఠాకూర్, బిజెపి అగ్రనేత అద్వానీ, మాజీ ప్రధానులు పివి నరసింహారావు, చరణ్‌సింగ్, ప్రముఖ శాస్త్రవేత్త యమ్.ఎస్. స్వామినాథన్‌కు యుద్ధ ప్రాతిపదికన ఈ అవార్డును ప్రకటించడం చూస్తుంటే, రాబోయే ఎన్నికల్లో రాజకీయ లబ్ధికోసమే అన్నట్టు కనపడుతుంది. ఇప్పటికే మోడీ రాబోయే ఎన్నికల్లో యన్.డి.ఏ కూటమికి 400 స్థానాలు, ఒక్క బిజెపికే 340 సీటు గెలుస్తాం అని ప్రకటించారు. దీనికి అనుగుణంగా బిజెపి వెనుకబడిన వివిధ రాష్ట్రాల్లో బిజెపి ఓట్లు సంపాదించే ఉద్దేశ్యంతో హడావుడిగా ఈ అవార్డులు ప్రకటించడం కనపడుతుంది అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇన్నాళ్ల లేని ప్రేమ, అనగా ఈ తొమ్మిది సంవత్సరాలుగా పాలిస్తున్న పాలకులకు ఒక్కసారిగా ఇటువంటి ప్రముఖ వ్యక్తులకు భారత రత్న ప్రకటించిన వైనం చూస్తుంటే రాజకీయ లబ్ధిగా కనపడుతుంది తప్ప వాస్తవం వారి సేవలు, ప్రతిభ గుర్తించి ఇచ్చినట్లు కనుపడట లేదు. అలాగే పద్మ అవార్డులను ప్రకటించడంలో కూడా ఈ ద్వంద్వవైఖరి కనపడుతుంది. ముఖ్యంగా సెలబ్రిటీలను ఆకర్షించడానికి, వారు వేరే పార్టీలవైపు పయనించకుండా ఉండటానికి ఈ అవార్డులతో ముకుతాడు వేసినట్లు అయింది. ప్రస్తుత కేంద్ర పాలకులు చాలా చాకచక్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే అయోధ్యలో రామాలయ నిర్మాణంతో ఉత్తర భారతదేశంలో తమవైపు ఓట్లు సీట్లు ఒడిసి



పట్టుకునే ప్రయత్నాల్లో సఫలీకృతం అయినట్లు కనిపిస్తోంది. వాస్తవానికి ఇటీవల భారతరత్న ప్రకటించిన వారు అందరూ వారి వారి రంగాల్లో విశేష ప్రతిభ కనపరిచేవారే. మామూలు సమయాల్లో వీరు చేసిన సేవలు అభినందిస్తూ సామర్థ్యాన్ని గుర్తిస్తూ భారతరత్న అవార్డును ప్రకటిస్తే మరెంతో ఉన్నతంగా ఉండేది. కానీ ఎన్నికలకు కేవలం కొన్ని రోజుల గడువు ముందు ప్రకటించడం ఎన్నికల ఎత్తుగడగా కనపడుతుంది. ముఖ్యంగా బిజెపి వెనుకబడిన రాష్ట్రాల్లో వారికే ఈ అత్యున్నత పురస్కారం ప్రకటించడం వెనుక పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కేంద్రంలోని ప్రస్తుత ప్రభుత్వ మూడోసారి అధికారంలోకి రావాలనే ఉద్దేశ్యంతోనే దేశంలో పలువురి ప్రముఖులకు భారతరత్న, పద్మ, పురస్కారాలు ప్రకటించడం జరుగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇలా అన్ని వర్గాల వారిని, పలు రాష్ట్రాలను ఆకర్షించే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇప్పటివరకూ భారతరత్న, పద్మ, పురస్కారాలు అందుకున్న, పొందిన వారు వారి సేవలకు, ప్రతిభకు ఈ అవార్డులు ద్వారా పట్టం కట్టడం సమంజసమే. కానీ భవిష్యత్తులో అధికారం కోసం అందరి మన్ననలు పొందాలని ఉద్దేశ్యంతో ఇప్పుడే ఈ పురస్కారాలు ప్రకటించడంపైనే చర్చ జరుగుతోంది. ఏదిఏమైనా ఓటరు మహాశయులు అందరూ మన రాజ్యాంగ నిర్మాతలు, స్వాతంత్ర్యసమర యోధులు ఆశించిన ప్రజాస్వామ్య లౌకికసామ్యవాద ఫెడరల్ ఆశయాలు సాధనకై పాటుపడుతున్న పార్టీలకు, నాయకులకు వత్తాసు పలకాలి. తాత్కాలిక ప్రయోజనాలు, స్వార్థం కోసం పనిచేసే పార్టీలను దూరంగా ఉంచాలి. కుల, మత, వర్గ, లింగ, ప్రాంత, భాషా విభజనలు పెంచి పోషించే పార్టీలను, నాయకులను రాబోయే ఎన్నికల్లో దూరంగా ఉంచాలి. హేతువాద దృక్పథంతో ముందుకు సాగాలి. ఓటుహక్కు సద్వినియోగం చేసుకోవాలి. భవిష్యత్తు భారత్‌ను ఆశాజనకంగా నిర్మించుకోవాలి. రాజ్యాంగ స్ఫూర్తికి ప్రతిరూపంగా ప్రజలు తీర్పుఉండాలని అందరంఆశిద్దాం. ●

# పేదరిక నిర్మూలనలో పాలకుల వైఫల్యం!

**రామకిష్టయ్య సంగన భట్ల**

హింసకు అత్యంత హీనరూపం పేదరికం అనేదిమహాత్మా గాంధీ మాట. పేదరికం ఒక సామాజిక, ఆర్థిక సమస్య. ఇది దీర్ఘకాలిక సామాజిక సమస్యగా ఉంది. సమాజంలో ఒక వర్గం కనీస అవసరాలైన ఆహారం, గృహవసతి, దుస్తులు పొందలేని పరిస్థితిని పేదరికం అంటారు. పేదరికంతో బాధపడుతున్న వారిని పేదలు అంటారు. పేదలకు ప్రధాన ఆదాయ వనరు ఉపాధి. కాబట్టి ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. సరైన ఉపాధి అవకాశాలు లేని ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన కష్టమైనపని. పేదరిక నిర్మూలన, సామాజిక పురోగతికోసం చేపడుతున్న కార్యక్రమాలకు, పెరుగుతున్న ఆర్థిక అసమానతలు అతిపెద్ద సవాలుగా మారుతున్నాయి. ప్రజల చేతుల్లో డబ్బు ఉన్నంత మాత్రాన ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందినట్లు కాదు. వారికి విద్య, వైద్యం రుణ సదుపాయం, మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలి. అవన్నీ లేవంటే సమగ్ర అభివృద్ధి జరగడం లేదని భావించాలి. ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో 2030 నాటికి పేదరికాన్ని నిర్మూలన ఒకటి. కానీ ఆ గడువు పూర్తయే నాటికి కూడా ప్రపంచ జనాభాలో ఆరు శాతం మంది అంతర్జాతీయ దారిద్ర్యరేఖకు దిగువనే ఉంటారని 2019 జులైలో ఆ సంస్థ విడుదల చేసిన నివేదిక పేర్కొంది. ప్రస్తుత అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు 'పేదలకు బాగానే అందుతున్నాయి. కానీ నిరుపేదలకు అందడం లేదు' కొందరి గుప్పిట్లోనే సంపద. దారిద్ర్యానికి అంతం పలికి సంపదను సమానంగా పంపిణీ చేద్దాం' పేరిట ప్రపంచ బ్యాంకు ఇటీవల విడుదల చేసిన నివేదిక ఆసక్తికర అంశాలను వెల్లడించింది. 101 దేశాల్లో 23.1 శాతం మంది పేదరికంలో ఉన్నట్లు తేలింది. ఇందులో సగం 18 ఏళ్లలోపు వారే. అధ్యయనం జరిపిన దేశాల్లో 17.5 శాతం వయోజనులు పేదరికంలో మగ్గుతుండగా, 33.8శాతం చిన్నారులు ఆ దురవస్థలో కూరుకుపోయి ఉన్నారు. 1990 నుంచి 2015 వరకు ప్రపంచంలో అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న (రోజుకు 1.90 డాలర్లు) లేదా అంతకంటే తక్కువ ఆదాయం) వారిసంఖ్య 190కోట్ల నుంచి 73.5కోట్లకు తగ్గింది. 1990లో మొత్తం జనాభాలో 36శాతం మంది పేదరికంలో ఉంటే 2015 నాటికిఅది 10 శాతానికితగ్గింది. వయసు, లింగం వైకల్యం, జాతి, పుట్టుక, మతం, ఆర్థిక వంటి వైరుధ్యాలతో నిమిత్తం లేకుండా 2030నాటికి ప్రపంచంలోని ప్రతిఒక్కరికీ ఆదాయం కనీస అవసరానికి అనుగుణంగా ఉండాలనేది భావన. ఈ గణాంకాలు ఎలా ఉన్నా, దుర్భర దారిద్ర్యం ప్రపంచ మానవాళిని దారుణంగా



వేధిస్తోంది. క్రెడిట్ న్యూస్ నివేదిక ప్రకారం కేవలం ఒక శాతం సంపన్నుల చేతిలో ప్రపంచంలోని సగానికిపైగా సంపద కేంద్రీకృతమై ఉంది. శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన రంగాల్లో మానవ మేధ గగన సీమలను చుంబిస్తున్నా సర్వకాల సర్వావస్థల్లో విస్తరిస్తున్న పేదరికానికి అడ్డుకట్ట వేయడంలో దారుణవైఫల్యం వెక్కిరిస్తోంది. నేటికీ లక్షలమంది చిన్నారుల బాల్యం దోపిడీకి గురవుతోంది. పేదరికంలో మగ్గుతున్న చిన్నారులు తమ హక్కుల్ని, ఆరోగ్యాన్ని, పోషకాల్ని, విద్యావకాశాలను కోల్పోతున్నారు. ప్రపంచం నుంచి పేదరికాన్ని తరిమికొట్టడం సహస్రాబ్ది, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో కీలకంగా చెప్పుకొన్నారు. కానీ ఆ లక్ష్యాలు సాకారమయ్యే అవకాశం కనుచూపు మేరలో కనిపించకపోవడమే బాధాకరం. అవమానాల నుంచి, వెలివేతల నుంచి విముక్తి కలిగించి, అందరి భాగస్వామ్యంతో పేదరికాన్ని పునాదుల నుంచి పరిమార్చడమే పేదరిక నిర్మూలన దినోత్సవం నినాదం. సర్వత్రా పెనువేగంతో విస్తరిస్తున్న అసమానతలు ఇప్పుడు ప్రపంచానికి అతిపెద్ద సవాలుగా నిలుస్తున్నాయి. దేశాల మధ్య యుద్ధం కాదు, పేదరికంపై సమరం చేయాలని ఆ మధ్య భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపును ఈ నేపథ్యంలో అర్థం చేసుకోవాల్సి ఉంది. అందరికీ ఉపాధి కల్పించినట్లయితే పేదరికం, ఆదాయ అసమానతలను తగ్గించవచ్చు. ప్రభుత్వం, నీతి ఆయోగ్ ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి ఈ అంశంపై దృష్టి సారించాలి. భారతదేశంలో వ్యవసాయం 50 శాతం శ్రామికులకు జీవనాధారం కల్పిస్తోంది. ఈ రంగం అనుబంధ వృత్తి, వ్యాపారాలు, ఉద్యోగాలను పెద్ద సంఖ్యలో అందించగలదు. అన్నదాతల ఆదాయాలు పెరగనంత వరకు పేదరికాన్ని నిర్మూలించలేం. ఇక భారతీయ శ్రామికుల్లో 92శాతం అసంఘటిత రంగాల్లోనే పనిచేస్తున్నారు. వారికి వేతనాలు బహు తక్కువ. పింఛన్ల వంటి సామాజిక భద్రత భృతులేవీ లభించవు. పైగా పని పరిస్థితులు దుర్భరం. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారిపోతున్న దృష్ట్యా సంఘటిత రంగ కార్మికులు సరికొత్త ఉద్యోగాల్లో మహిళల వాటా సైతం పెరగాలి. ఇతర దేశాల్లో 50శాతం మంది మహిళలు ఉద్యోగాలు చేస్తుంటే, భారతదేశంలో వారి సంఖ్య కేవలం 24 శాతం. స్థూలంగా చూస్తే భారత్, చైనాలు రెండింటిలో అసమానత ఒకేరకంగా ఉన్నట్లు కనిపించినా భారతీయ పేదలు కనీస అవసరాలు కూడా తీరని దుస్థితిలో ఉన్నారు. విద్య, వైద్యం, ఇతర సేవలూ సరిగ్గా అందడం లేదు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా, రైతులకు ఇప్పటికీ గిట్టుబాటు ధరలను అందించలేకపోవడం విచారకరం. అనావృష్టి పీడిత ప్రతి పౌరుడికి కొంత ఆదాయం అందించడానికి సార్వజన కనీస ఆదాయ పథకం పెట్టాలని ప్రపంచ మంతటా ప్రతిపాదనలు వస్తున్నాయి. ఈ పథకాన్ని మొదట వృద్ధుల సంక్షేమం కోసం అమలు చేయవచ్చు. దేశజనాభాలో ఎనిమిది శాతంగా ఉన్న వృద్ధులకు దీనివల్ల ఎంతో ఊరట కలుగుతుంది. తరు వాత మిగతా లబ్ధిదారులకు క్రమంగా ఈ పథకాన్ని వర్తింప చేయవచ్చు. అనారోగ్యం ఉపాధి కోల్పోవడం, పంట నష్టం వంటి అనూహ్య విపత్తులతో అతలాకుతలమయ్యే పేదలకు కనీస ఆదాయ పథకం ఎంతోకొంత ఆసరాఇస్తుంది. ఇదే సమయంలో పేదలకు సరైన ఉపాధికల్పించడం ఎంతో ముఖ్యం. ●

# పాక్‌లో మళ్లీ సంకీర్ణమే

## జైలులో ఉన్నా ఇమ్రాన్ పార్టీదే ఎన్నికల్లో హవా



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 11:** పాకిస్థాన్‌లో ఎట్టకేలకు ఓట్ల లెక్కింపుప్రక్రియ పూర్తయింది. సార్వత్రిక ఎన్నికల తుది ఫలితాలను ఎన్నికల సంఘం ప్రకటించింది. జైలులో ఉన్న మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌పార్టీ పిటిఐ బలపరిచిన అభ్యర్థులు అత్యధికంగా 101 స్థానాల్లో గెలిచారు. మాజీ ప్రధాని నవాజ్‌షరీఫ్‌కు చెందినపిఎంఎల్ఎన్‌పార్టీ 75 స్థానాలు సాధించింది. బిలావల్ జర్దారీ భుట్టోకు చెందిన పాకిస్తాన్‌పీపుల్స్ పార్టీకి 54 సీట్లు లభించగా ఎంక్యూఎంపి పార్టీకి 17 సీట్లు వచ్చాయి. మిగిలిన స్థానాలను ఇతర పార్టీలు గెలిచాయి. ఇక్కడి జాతీయ అసెంబ్లీలో మొత్తం 336 స్థానాలున్నాయి. ఇందులో 266 స్థానాలకు నేరుగా ఎన్నికలు జరుగుతాయి. మిగిలిన 70 స్థానాలను మైనార్టీలు, మహిళలకు కేటాయిస్తారు. ఓ స్థానంలో అభ్యర్థి చనిపోవడంతో 265 సీట్లకే ఎన్నికలునిర్వహించారు. సుదీర్ఘంగా సాగినోట్లలెక్కింపు అనంతరం 264 స్థానాల ఫలితాలను ఎన్నికల సంఘం విడుదలచేసింది. అవకతవకల ఫిర్యాదులనేపథ్యంలో పంజాబ్ ప్రావిన్స్‌లోని ఎన్‌ఎ-88 సీటు ఫలితాలను నిలిపివేసింది. పంజాబ్, సింధ్, ఖైఊబర్ ఫక్తుంఖ్వా ప్రావిన్సుల అసెంబ్లీల ఫలితాలు వెల్లడయ్యాయి. బెలూచిస్తాన్‌లోని మూడు నియోజకవర్గాల ఫలితాలు కూడా పెండింగ్‌లో ఉంచారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 265 స్థానాల్లో 133 స్థానాలు రావాలి. ఈక్రమంలోనే పిపిపితోకలిసి సంకీర్ణప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు పిఎంఎల్ఎన్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందుకు కలిసిరావాలని పిటిఐమినహా ఇతర పక్షాలకు పిఎంఎల్ఎన్ అధినేత నవాజ్ షరీఫ్ పిలుపునిచ్చారు. వాటితో చర్చించే బాధ్యతను సోదరుడు షెహబాజ్ షరీఫ్‌కు అప్పగించారు. నవాజ్‌కు అనుకూలంగా ఏకంగా సైన్యాధ్యక్షుడు ఆసీమ్‌మునీర్‌కూడా రంగంలోకి దిగారు. దేశంలోప్రజాస్వామ్య శక్తులన్నీ కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేయాలని, నియంతృత్వ పాలనకు మొగ్గుచూపించకూడదని ఆయన పిలుపునిచ్చారు. ఇదిలా ఉంటే పాకిస్థాన్‌లో దేశవ్యాప్తంగా 40 పోలింగ్‌కేంద్రాల్లో మళ్లీ రీపోలింగ్ నిర్వహించాలని నిర్ణయించింది. 15వ తేదీ ఈ కేంద్రాల్లోరీపోలింగ్ నిర్వహించనున్నట్లు ప్రకటించింది. దీనితో పార్టీల సంఖ్యాబలం కూడా మారే అవకాశాలున్నాయి. కాగా పాకిస్థాన్ ఎన్నికల్లో భారీ ఎత్తున రిగ్గింగ్ జరిగిందంటూ ఆందోళనలు మిన్నంటాయి. ప్రత్యేకించి ఇమ్రాన్‌ఖాన్‌పార్టీ పిటిఐ మద్దతుదారులు ఈ ఆరోపణలను ముమ్మరం చేసారు. 24.1 కోట్ల జనాభా ఉన్న పాక్ ప్రస్తుతం ఆర్థిక సంక్షోభం, తీవ్రవాదం, ఉగ్రవాదంతో పోరాటాలు చేస్తోంది. స్థిరమైన ప్రభుత్వాలు లేని పాకిస్థాన్‌లో జరిగిన ఎన్నికల్లో మళ్లీ సంకీర్ణ ప్రభుత్వమే అధికారంలోకి రానున్నది. మరోవైపుబ్రిటన్, ఫ్రాన్స్, యూరోపియన్ యూనియన్, అమెరికా దేశాలు పాక్‌లో జరిగిన ఎన్నికలను గుర్తించడంలేదని, ఎన్నికల్లో వచ్చిన ఆరోపణలపై స్వతంత్ర విచారణజరిపించాలి పట్టుబట్టాయి. ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకోవాలని ఒత్తిడిని పెంచాయి.

## 13,14 తేదీల్లో ప్రధాని ఎమిరేట్స్ పర్యటన



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 11:** ప్రధాని నరేంద్రమోడీ ఈనెల 13,14 తేదీల్లోయునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ పర్యటనకు వెళుతున్నారు. తొలిరోజున యుఎఇ అధ్యక్షుడు షేక్ మహ్మద్‌బిన్‌జాయేద్ అల్ నహ్యాన్‌తో సమావేశం అయి విస్తృత చర్చలు జరుపుతారు. అలాగే రాజధాని నగరమైన అబూదాబిలో నిర్మించిన తొలి హిందూ ఆలయాన్ని మోడీ ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా అక్కడ ఉంటున్న ప్రవాస భారతీయులను ఉద్దేశించి మాట్లాడతారు. 2015నుంచి యుఎఇకి ప్రధాని ఏడోసారి పర్యటనకు వెళుతున్నారు. మోడీ అల్‌నహ్యాన్ భేటీలో ఇరు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విస్తరించడం బలోపేతం చేయడంపై నేతలిద్దరూ చర్చిస్తారు. ఉభయులకూ ప్రయోజనకరమైన ప్రాంతీయ అంతర్జాతీయ అంశాలపై కూడా వీరు మాట్లాడుకోనున్నారు. దుబాయ్‌కేంద్రంగాజ రిగే ప్రపంచ గవర్నమెంట్స్ సమ్మిట్ 2024కు గౌరవఅతిథిగా కూడా ప్రధాని హాజరయి సదస్సులో ప్రసంగిస్తారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద హిందూ దేవాలయాన్ని ఎమిరేట్స్‌లో నిర్మించిన సంగతి తెలిసిందే. సుమారు 700 కోట్ల వ్యయంతో స్వామినారా యణ్ ట్రస్టు ఈ దేవాలయాన్ని నిర్మించారు. ఈ మందిరంలో ఏడుప్రధానమందిరాలను ఏర్పాటు చేయడం ద్వారా హిందువులకు అత్యంత ప్రీతి పాత్రమైన దేవాలయంగా ఈ మందిరాన్ని తీర్చిదిద్దారు.

## హెలికాప్టర్‌ప్రమాదంలో బ్యాంక్ సిఇఒ దుర్మరణం



**కాలిఫోర్నియా, ఫిబ్రవరి 11:** అమెరికాలోని కాలిఫోర్నియా నెవాడా సరిహద్దుల్లో హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో నైజీరియాకు చెందిన అతిపెద్ద బ్యాంకు సిఇఒ సహా ఆరుగురుప్రాణాలు కోల్పోయారు. యాక్సెస్ బ్యాంకు సిఇఓ హెర్బర్ట్‌విగ్వే తన భార్య, కుమారుడు మరికొందరితో కలిసి యూరోకాప్టర్ ఈసీ 130లో మోజువా ఎడారిపై ప్రయాణిస్తుండగా శాన్‌బ్రెనార్డినో కౌంటీవదనద శుక్రవారం రాత్రి ఈప్రమాదంజరిగింది. మూడువేల అడుగులెత్తునుంచి అది కుప్పకూలడంతో అందులో ఉన్నవారు ఎవరూ ప్రాణాలతో బయటపడలేదు. సమీపంలోని ఐ-15 జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న వ్యక్తులు ఈప్రమాదాన్ని గమనించి 911కు కాల్ చేసారు. ప్రమాదంపై ఎఫ్ఎఎ దర్యాప్తు చేపట్టింది. మృతుల్లో నైజీరియాకు చెందిన ఎన్జీఎక్స్‌గ్రూప్ మాజీ ఛైర్మన్ అబింబోలా. ఇదనదరు పైలట్లుకూడా ఉన్నారు. ఆఫ్రికా బ్యాంకింగ్ రంగానికి ఇదొక పెద్దషాక్ అని వరల్డ్‌ట్రేడ్ ఆర్గనైజేషన్ డైరెక్టర్‌జనరల్ ఎవాలా ఎక్స్‌లో పోస్టు చేసారు. హెర్బర్ట్ విగ్వే గతంలో ఆ్యరెంటీ ట్రస్ట్‌బ్యాంక్‌లో ఎగ్జిక్యూటివ్‌డైరెక్టర్‌గా పనిచేసారు. నైజీరియా యాక్సెస్‌బ్యాంకు ఆఫ్రికాలోని పలుదేశాల్లో సేవలందిస్తోంది. ఇటీవలే అమెరికాలోని శాన్‌డియాగో వద్ద ఓ సైనిక హెలికాప్టర్‌కూలి ఐదుగురు మెరైన్‌కోర్ సిబ్బంది చనిపోయారు. ఆ తర్వాత కొన్ని రోజులకే ఈ ఘటన చోటుచేసుకుంది.

## ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో హమాస్ అగ్రనేత కుమారుడి మృతి?



**గాజా, ఫిబ్రవరి 11:** ఇజ్రాయెల్ తాజా వైమానిక దాడుల్లో హమాస్ అగ్రనేత ఇస్మాయిల్ హనియే కుమారుడు హజెం హనియే (22) మృతి చెందినట్లు సమాచారం. వైమానిక దాడుల్లో అతడు చనిపోయాడని స్థానిక మీడియాతో పాటు ఇజ్రాయెల్ సామాజిక మాధ్యమాల్లో కథనాలు వస్తున్నాయి. ప్రస్తుతం అతడు కాలేజీ విద్యనభ్యసిస్తున్నాడు. దక్షిణ గాజాలోని రఫా నగరంపై ఇజ్రాయెల్ వైమానిక దళం దాడులు తీవ్రం చేసిన తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. రఫాలో ఇజ్రాయెల్ వైమానిక దాడులతో విరుచుకుపడింది. ఇందులో కనీసం 44 మంది పాలస్తీనావాసులు చనిపోయారు. ఈ నగరంలో 14 లక్షల మంది జీవిస్తున్నారని అంచనా. ఈ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని ఇజ్రాయెల్ అధ్యక్షుడు నెతన్యాహు ఆదేశించిన కాసేపటికే దాడులు ప్రారంభమయ్యాయి. త్వరలో భూతల దాడులకు సన్నద్ధమవుతున్నారని సమాచారం. గాజాలో దాడులు ప్రారంభమైన తర్వాత లక్షలాది మంది రఫాకు నిరాశ్రయులుగా వెళ్లి తలదాచుకుంటున్నారు. తాజాగా అక్కడ కూడా దాడులు ప్రారంభం కావడంతో సామాన్య పౌరులు కలవరపాటుకు గురవుతున్నారు. రఫాపై దాడులను పలు దేశాలు తప్పుబట్టాయి. పౌరుల విషయంలో ఒక నిర్ణయానికి రాకుండా రఫాను ఆక్రమించుకోవాలను కోవడం సరికాదని అమెరికా వాదిస్తోంది. గాజా జనాభాలో సగం మంది అక్కడే తలదాచుకుంటున్నారని యుకె విదేశాంగ మంత్రి డేవిడ్ కామెరూన్ అన్నారు. వేలాది మంది సామాన్య పౌరులు మరణించే ప్రమాదం ఉందని నెదర్లాండ్స్ ఆందోళన వ్యక్తం చేసింది. ఇజ్రాయెల్ ఈ విషయంలో వెనక్కి తగ్గకపోతే తీవ్ర పరిణామాలుంటాయని సౌదీ అరేబియా హెచ్చరించింది.

## రైతుల ఢిల్లీ ఛలో మార్చ్‌పై పోలీసుల ఉక్కుపాదం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** కేంద్ర ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ రైతులు చేపట్టిన నిరసనలు ఉధృతంగా మారాయి. 200 రైతు సంఘాలు ఈనెల 13న ఢిల్లీ ఛలో మార్చ్ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. అప్రమత్తం అయిన హర్యానా పోలీసులు అత్యవసరమైతే తప్ప రహదారులపైకి ప్రజలు రాకూడదని హెచ్చరికలు చేసారు. శాంతిభద్రతలను



కాపాడటానికి పంచకులలో 144 సెక్షన్‌ను అమలుచేసారు. రైతుల పాదయాత్ర నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు కూడా అప్రమత్తం అయ్యారు. అన్ని సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టంచేసారు. హరియాణా, పంజాబ్‌రైతులు ఢిల్లీ సరిహద్దుల్లోకి రాకుండా ఆయా ప్రాంతాల్లో క్రేన్లు, కంటైనర్లను మొహరించారు. పంటలకు కనీస మద్దతుధర కల్పించేచట్టం తీసుకురావడంతో పాటు రైతాంగాన్ని వేధిస్తున్న పలు సమస్యలను పరిష్కరించాలని కర్షకులు డిమాండ్‌చేస్తున్నారు. రైతులునుంచి వివిధ అభివృద్ధిపనులకోసం తీసుకున్న భూములను అభివృద్ధిచేయాలని కోరుతున్నారు. లోక్‌సభ ఎన్నికలలోపు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చి హామీల అమలు జరిగేలా ప్రయత్నించాలని చూస్తున్నారు. ఇందులోభాగంగా సంయుక్త కిసాన్‌మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చాతో సహా రైతు సంఘాలు మార్చ్‌కు పిలుపునిచానచయి. ఇదిలా ఉండగా ఓవైపు కేంద్ర ప్రభుత్వం తమను చర్చలకు ఆహ్వానిస్తుండగా మరోవైపు హర్యానాప్రభుత్వం రైతులను భయభ్రాంతులకు గురిచేస్తోందని రైతు నాయకుడు జగ్జిత్‌సింగ్ ధల్లేవాల్ ఆరోపించారు. కాగా ఢిల్లీసరిహద్దుల్లో 50 కంపెనీల సాయుధ కేంద్ర బలగాలను సిద్ధం చేసారు.

## నాటో సభ్యదేశాలు రక్షణ బడ్జెట్ పెంచకపోతే..

### నేనే రష్యాను ఉసిగొల్పుతా: ట్రంప్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 11:** నాటో సభ్యదేశాలు నిబంధన ప్రకారం రక్షణ బడ్జెట్లను పెంచుకోకపోతే తానే వాటిపైకి రష్యాను ఉసిగొల్పుతానని రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థిత్వ బరిలో ఉన్న ట్రంప్ అన్నారు. ఆయన దక్షిణ కరోలినా ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తన హయాంలో జరిగిన నాటో సమావేశం



సందర్భంగా తాను సభ్య దేశాధినేతలకు ఈ విషయాన్ని తేల్చి చెప్పినట్లు వెల్లడించారు. గతంలో జరిగిన నాటో సమావేశంలో పెద్ద దేశాధినేత అప్పట్లో మాట్లాడుతూ కూటమి నిబంధనల మేరకు మేం రక్షణపై ఖర్చు చేయలేదనుకోండి. మాపై రష్యా దాడి చేస్తే అమెరికా కాపాడదా? అని ప్రశ్నించారు. అమెరికా వారిని రక్షించదని నేను నిర్మొహమాటంగా చెప్పాను. మాస్కో ఏం కావానుకుంటే అది చేయాలని ప్రోత్సహిస్తా అని వెల్లడించినట్లు ట్రంప్ ఈ సందర్భంగా చెప్పారు. ట్రంప్ వ్యాఖ్యలపై శ్వేతసౌధం ప్రతినిధి ఆండ్రూబెట్స్ స్పందిస్తూ హంతక పాలకులను మా మిత్రదేశాలపై ఉసిగొల్పుతాననడం భయంకరమైన విషయం. ఇలాంటివి అమెరికా, ప్రపంచశాంతి భద్రతలను ప్రమాదంలో పడేస్తాయి అన్నారు. ట్రంప్ వ్యాఖ్యలు అమెరికాలోని రాజకీయ వర్గాల్లో కలకలం సృష్టించాయి. 2014లో క్రిమియాను రష్యా ఆక్రమించిన తర్వాత నాటో సభ్య దేశాలు అప్రమత్తమయ్యాయి. కోల్డ్‌వార తర్వాత భారీగా తగ్గించిన రక్షణ ఖర్చును మళ్లీ పెంచాలని నిర్ణయించాయి. 2024 నాటికి ఆయా దేశాల జిడిపిలో ఇది కనీసం 2 శాతం ఉండేలా చూసుకోవాలనుకున్నాయి. ప్రస్తుతం నాటోలో ఉన్న 31 దేశాల్లో కేవలం ఏడు మాత్రమే ఈ నిబంధనను పూర్తి చేశాయి. మరో వైపు ఉక్రెయిన్‌పై రష్యా దాడి ప్రారంభించటంతో కొన్ని నాటో దేశాల మీద ఆర్థిక ఒత్తిడి పెరిగిపోయింది.

## యుపిలో రాహుల్ న్యాయ్‌జోడో యాత్రలో మార్పులు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** ఎఐసిసి నాయకుడు రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్‌జోడో న్యాయ్‌యాత్ర ఉత్తరప్రదేశ్ షెడ్యూలులో మార్పులు చేసారు.చ యూపి బోర్డ్‌పరీక్షలు కారణంగా ఈ మార్పులుచేసారు. భారత్‌జోడో న్యాయ్‌యాత్రను ఈనెల 14వ తేదీకి బదులుగా ఇపుడు 16వ తేదీ ఉత్తరప్రదేశ్‌లోకి ప్రవేశిస్తుంది. 27, 28 తేదీల్లో యూపీని విడిచిపెట్టాల్సి ఉండగా ముందుగానే 22,23 తేదీల్లో యుపి నుంచి బుందేల్‌ఖండ్‌కు వెళుతుంది. యూపీలో రాహుల్ యాత్ర చాందౌలినుంచి ప్రారంభం అయి వారణాసి వెళుతుంది. భదోహి, ప్రయాగ్ రాజ్‌ప్రతా పర్యటించి అమేథి చేరుకుంటుంది. ఆ తర్వాత రాయబరేలి, లక్నోలో పర్యటిస్తుంది. ఫిబ్రవరి 19న అమేథి, రాయబరేలిలో పర్యటన ఉంటుంది. లక్నోనుంచి సీతాపూర్‌కు వెళ్లేబదులు ఇపుడు కాన్పూర్, ఝాన్సీ వెళ్లి అక్కడినుంచి మధ్యప్రదేశ్‌లోకి ప్రవేశిస్తుంది. ప్రైవేటు పాఠశాలలు, కాలేజీల్లో కార్యకర్తలు బస చేయాల్సి ఉందని, అయితే బోర్డు పరీక్షలు కారణంగా న్యాయ్‌యాత్ర షెడ్యూలులో మార్పులు చోటు చేసుకున్నాయని రాయ్ తెలిపారు. కాగా ఇండియా కూటమికి ఆర్‌ఎల్‌డి గుడ్‌బై చెప్పడం కూడా పశ్చిమ యూపిలో రాహుల్ పర్యటనకు గండిపడిందని, దీనితో యాత్రలో రీషెడ్యూలు చోటు చేసుకుందని కూడా చెపుతున్నారు.

## నేడే బీహార్ అసెంబ్లీలో నితీశ్ సర్కారుకు బలపరీక్ష

### మహాబోధి రిసార్ట్ నుంచి పాట్నాకు బిజెపి ఎమ్మెల్యేలు

**పాట్నా, ఫిబ్రవరి 11:** బీహార్ అసెంబ్లీలో సోమవారం జెడియు చీఫ్ నితీశ్‌కుమార్ నేతృత్వంలోని ఎన్డీఎ సర్కారు బలపరీక్ష ఎదుర్కోనుంది. గత కొన్ని రోజులుగా గయాలోని మహాబోధి రిసార్ట్‌లో ఉన్న బిజెపి ఎమ్మెల్యేలు ఇవాళ బయటికి వచ్చారు. ప్రత్యేక బస్సులో పాట్నాకు బయలుదేరారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపితో కలిసి పోటీ చేసిన జెడియు కేవలం 43 స్థానాలనే గెలుచుకుంది. బిజెపి దాని ఇతర మిత్రపక్షాలు 82 స్థానాల్లో విజయం సాధించాయి. మ్యాజిక్ ఫిగర్ దాటడంతో నితీశ్‌కుమార్ సిఎంగా ఎన్డీఎ సర్కారును ఏర్పాటు చేసింది. అయితే ఆ తర్వాత నితీశ్ బిజెపితో విభేదించి ఆర్జేడితో కలిసి మరోసారి సిఎంగా మహాకూటమి సర్కార్‌ను ఏర్పాటు చేశారు. తాజాగా ఆర్జేడీతో తెగదెంపులు చేసుకుని మళ్లీ బిజెపి పంచన చేరారు. మళ్లీ ఎన్డీఎ కూటమి సిఎంగా ప్రమాణస్వీకారం చేసిన



నితీశ్ సోమవారం బలపరీక్ష ఎదుర్కోబోతున్నారు. మొత్తం 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీలో ప్రస్తుతం ఆర్జేడీ 75, కాంగ్రెస్ 19, సిపిఐ 12తో కలిపి మహాకూటమి బలం 110గా ఉన్నది. ప్రభుత్వ ఏర్పాటుకు 122 మంది సభ్యుల బలం అవసరం. ఎన్డీఎ కూటమికి బిజెపి 74, జెడియు 43తో కలిపి 125 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంది. కాబట్టి ఏదైనా తేడా జరిగితే తప్ప నితీష్ సర్కార్ బలపరీక్ష నెగ్గినట్లే.

## రాజ్యసభ రేసులో సాగరిక ఘోష్ ..


### నలుగురి పేర్లు ఖరారు చేసిన టిఎంసి

**కోల్‌కతా, ఫిబ్రవరి 11:** రాజ్యసభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ తృణమూల్ కాంగ్రెస్ తమ పార్టీ తరఫున అభ్యర్థులను ఖరారు చేసింది. జర్నలిస్టు సాగరిక ఘోష్, తృణమూల్ కాంగ్రెస్‌నేత సుస్మితాదేవ్, మరో ఇద్దరి పేర్లను ఎంపిక చేసింది. ఈ విషయాన్ని ఆ పార్టీ అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. రాజ్యసభ ఎన్నికల్లో అభ్యర్థులుగా సాగరిక ఘోష్, సుస్మితాదేవ్, మహ్మద్ నదిముల్ హక్, మమతా ఠాకూరులను ప్రకటిస్తున్నందుకు సంతోషిస్తున్నాం. వారందరికీ శుభాకాంక్షలు. తృణమూల్ కాంగ్రెస్ తరఫున ఎన్నికైన వీరంతా భారతీయుల హక్కుల కోసం వాదించే మా పార్టీ వారసత్వాన్ని నిలబెట్టేందుకు కృషి చేస్తారని ఆశిస్తున్నాం అని పేర్కొంది. ఈ ట్వీట్‌ను సాగరిక ఘోష్ రిట్వీట్ చేశారు. సాగరిక ప్రముఖ పాత్రికేడు రాజ్‌దీప్ సర్దేశాయ్ సతీమణి కావడం గమనార్హం. ప్రఖ్యాత మీడియా సంస్థల్లో పని చేసిన ఆమె జర్నలిజంలో అనేక అవార్డులు సాధించారు. పలు పుస్తకాలు కూడా రాసారు.



దేశవ్యాప్తంగా ఏప్రిల్‌లో ఖాళీ అయ్యే 56 స్థానాలకు కేంద్రఎన్నికల సంఘం జనవరిలో నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. బెంగాల్‌లో మొత్తం 5స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 8నుంచి రాజ్యసభ ఎన్నికలకు దరఖాస్తులు స్వీకరణ మొదలవగా ఆఖరు తేదీ ఫిబ్రవరి 15, ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించి అదేరోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు.

## క్షమాభిక్ష పెట్టినందుకు హంగేరీ అధ్యక్షురాలు రాజీనామా



**బుడాపెస్ట్,ఫిబ్రవరి 11:** చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి హంగేరీ ప్రభుత్వం క్షమాభిక్ష ప్రసాదించడంపై దుమారం చెలరేగడంతో ఆదేశ అధ్యక్షురాలు కటాలిన్ నోవాక్ పదవినుంచి దిగిపోయారు. రాజీనామాచేసిన ఆమె ప్రజలను నొప్పించాలన్నది తన ఉద్దేశ్యం కాదనిప్రకటించారు. హంగేరీలో అధికారంప్రజలతో ఎన్నుకున్న ప్రధానిచేతుల్లో ఉంటుంది. అధ్యక్షులకు నామమాత్రపు అధికారాలు మాత్రమే ఉంటాయి. కాగా రెండేళ్లకిందట మార్చి 2022లో కటాలిన్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. హంగేరీచరిత్రలో ఓ మహిళ అధ్యక్షురాలు కావడం ఇదే తొలిసారి. ప్రధాని విక్టర్ ఒర్బర్ ఆస్బార్న్‌కు కీలక మద్దతుదారుగా ఉన్న కటాలిన్ రాజీనామాచేయడం పరిస్థితులను మరింత తీవ్రంగా మారినచంది. కొద్ది రోజుల కిందట ఒక చిల్డ్రన్ హోమ్ డిప్యూటీ డైరెక్టర్ ఒక్కడి చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ దారుణాన్ని బయటకు పొక్కకుండా ఆ అధికారికి సహకరించిన మరో ఉద్యోగికి అధ్యక్షురాలు ప్రభుత్వ సూచనమేరకు క్షమాభిక్ష పెట్టింది. ఇటీవలే ఈ విషయాన్ని స్థానిక ఒకవెబ్‌పోర్టల్ బయటకు తెచ్చింది. ప్రధాని రాజీనామాకు ప్రతి పక్షాలు పట్టు బట్టాయి. ఆందోళనకారులు అధ్యక్షుడి నివాసం ముందుధర్నాకు దిగారు. ప్రధానితో పాటు అధికారపక్షం మొత్తం ఈ ఘటనకు బాధ్యత వహించాలని డిమాండ్ చేసారు. ఖతార్‌లో జరుగుతున్న వరల్డ్‌పోలో ఛాంపియన్‌షిప్స్‌లో హంగేరి జట్టు మ్యాచ్‌ను చూసేందుకు అక్కడకువెళ్లిన అధ్యక్షురాలు నిరసనల విషయం తెలియగానే స్వదేశానికి చేరుకున్నారు. విమానం దిగనవెంటనే తాను రాజీనామా చేస్తున్నట్లు కటాలిన్ నోవాక్ ప్రకటించారు. ఎవరినీ నొప్పించాలనే ఉద్దేశ్యం తనకులేదని పిల్లలు కుటుం బాల రక్షణకే తాను అనుకూలమని స్పష్టం చేసారు.

## వ్యవసాయ చట్టాల రద్దు మోడీ ఎత్తుగడ మాత్రమే

### పంజాబ్‌లో ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** మూడు వ్యవసాయ చట్టాల నిలిపివేత మోడీ ఎత్తుగడ మాత్రమేనని, ఈ నల్లచట్టాల రద్దుకు సంబంధించి ఇప్పటివరకూ నోటిఫికేషన్‌కూడా వెలువడలేదని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ధ్వజమెతాన తరు. 2024లో కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే ఈచట్టాలనురద్దుచేస్తుందని



హామీ ఇచ్చారు. కనీస మద్దతుధరపై చట్టం సహా పలు డిమాండ్లసాధనకోసమే 13న రైతులు ఛలో ఢిల్లీకి పిలుపునిచ్చిన క్రమంలో ఖర్గే విమర్శలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. గత పదేండ్లుగా మోడీ సర్కారు రైతులు, కార్మికులను దగాచేసిందని, పంజాబ్‌లోజరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సదస్సులో ఖర్గే ఆరోపించారు. ఇది మోడీ ఎత్తుగడ మాత్రమేనని, కేంద్ర ప్రభుత్వం దేశానికి వెన్నెముకవంటిరైతాంగం యువత వెన్నువిరిచిందని, కాషాయ పాలకులపై విరుచుకుపడ్డారు. తమ హక్కుల సాధనకోసం మళ్లీ దేశ రాజధాని బాటపట్టిన పంజాబ్ రైతాంగాన్ని తాను అభినందిస్తున్నానని ఖర్గే అన్నారు. రైతుల భూములను బడా కార్పొరేట్లకు దోచిపెట్టే చట్టాలను బీజెపి తీసుకొచ్చిందని, ఈ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా తాము పోరాటం చేసామని, భవిష్యత్‌లోనూ తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టంచేసారు.

## ముంబై విమానాశ్రయంలో భారీగా బంగారం పట్టివేత

**ముంబై, ఫిబ్రవరి 11:** ముంబై విమానాశ్రయంలో కమిషనరేట్ ఆఫ్ కస్టమ్స్ భారీగా బంగారాన్ని స్వాధీనం చేసుకున్నది. పలువురు వ్యక్తుల నుంచి 1.76 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ బంగారం విలువ రూ. 97 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. చెక్‌ఇన్ సమయంలో లగేజీ లోపలి లైనింగ్‌లో బంగారం దాచి తరలించేందుకు ప్రయత్నించారు. పలువురు దుస్తులు, చెప్పుల్లో పెట్టి తరలిస్తుండగా పట్టుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు ముంబయి కస్టమ్స్ అధికారులు సోషల్ మీడియాలో బ్యాగ్‌ను తనిఖీ చేస్తున్న విడియోను పోస్టు చేశారు. ఇదిలా ఉండగా.. ముంబయి కస్టమ్స్ జోన్ 2 ఇటీవల రూ. 4.29 కోట్ల విలువైన 7.88 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నది. అలాగే, 16 ఐఫోన్లను సైతం స్వాధీనం చేసుకున్నది. ఫిబ్రవరి 6-7 తేదీల మధ్య కమిషనరేట్ ఐదు వేర్వేరు కేసుల్లో భారతీయుల నుంచి రూ. 3.49 కోట్ల విలువైన 6.33 కిలోల బంగారాన్ని



పట్టుకున్నది.ధరించిన బట్టలు, మొబైల్ ఛార్జర్, పర్సు, హెయిర్‌డ్రైయ్యర్, బ్యాగులు, పైపుల్లో బం గారాన్ని తరలిస్తున్న వారిని పట్టుకున్నట్లు కస్టమ్స్ అధికారులు వివరించారు.

## 16న కార్మిక, కర్షక సంఘాల గ్రామీణ్‌బంద్!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** కేంద్రప్రభుత్వందేశ వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని, రైతు, కార్మిక, వ్యతిరేక విధానాలు అమలుకు తెస్తోందని నిరసన తెలుపుతూ ఈనెల 16వ తేదీ దేశవ్యాప్తంగా గ్రామీణ్ బంద్‌కు ట్రేడ్‌యూనియన్లు, రైతు సంఘాలు పిలుపు నిచ్చాయి. ఇప్పటికే సంయుక్త కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో 16వ తేదీ ఢిల్లీలతోని ప్రధాని నివాసం ముట్టడికి పిలుపునిచ్చినసంగతి తెలిసిందే. 16వ తేదీనాటి బంద్‌కు ట్రేడ్‌యూనియన్ల సంయుక్త వేదికతోపాటు రైతు సంఘాల సంయుక్తవేదిక కూడా ఉమ్మడిపిలుపునిచ్చింది. పంటలకు కనీస గిటుబాటుధరలు కల్పించాలని, నెలకు 26వేల రూపాయలు చొప్పున కనీస వేతనం చెల్లించాలని, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దుచేయాలని, ఐపిసి, సిఆర్‌పిసిచట్టాలకు తెచ్చిన సవరణలనురద్దుచేయాలని, ఉపాధి హామీని ప్రాథమిక హక్కుగా చట్టం అమలుచేయాలనికోరుతూ ఈసంఘాలు దేశవ్యాప్త గ్రామీణ బంద్‌కు పిలుపునిచ్చాయి. అన్నిపంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, అజయ్‌మిశ్రాతేనిని డిస్మిస్ చేయాలని, సమగ్ర రుణమాఫీ చట్టం సన్న చిన్నకారురైతులకు అమలుచేయాలని డిమాండ్ చేస్తున్నారు. నాలుగు కార్మిక నియమావళిలను రద్దుచేయాలనికూడా కోరారు. రైల్వే, రక్షణ రంగం, విద్యుత్, బొగ్గు, ఆయిల్, ఉక్కు, టెలికామ్, పోస్ట్స్, ట్రాన్స్‌పోర్ట్, ఎయిర్‌పోర్టులు, పోర్ట్ అండ్ డాక్ బ్యాంక్స్, బీమా శాఖల ప్రైవేటీకరణ నిలిపివేయాలని కోరారు. ఎంఎన్‌రేగా కింద 200 రోజులు పనిదినాలు కల్పించి 600 రూపాయలు దినసరి వేతనంగా చెల్లించాలని, పాత పింఛన్ పద్ధతిని పునరుద్ధరించాలని, సంఘటిత, అసంఘటిత రంగాల్లోని వారందరికీ సామాజికభద్రత కల్పించాలని కోరారు.

## అయోధ్యలో చెలరేగుతున్న గొలుసు దొంగలు

### 60 మంది మహిళల సూత్రాల గొలుసులు చోరీ



**అయోధ్య, ఫిబ్రవరి 11:** రామమందిరం ప్రారంభం జరిగినప్పటినుంచి అయోధ్య సందర్శనకు వస్తున్న పర్యాటకుల తాకిడి విపరీతంగా పెరిగింది. రోజురోజుకూ లక్షల్లోనే ఈ దివ్య రాముని దర్శనానికి తరలివస్తున్నారు. గతనెల 22వ తేదీనుంచి ఇప్పటివరకూ చూస్తే కనీసం రెండుకోట్లమంది అయినా భక్తులు వచ్చినట్లు ఆలయ ట్రస్టుకమిటీప్రతినిధులు చెపుతున్నారు. అంతర్జాతీయ స్థాయిలో రూపొందించిన ఈ బాలక్‌రామ్ సందర్శనకోసం దేశవిదేశీ యాత్రీకులు, భక్తులు తండోపతండాలుగా తరలివస్తున్నారు. పనిలో పనిగా పర్యాటకుల రద్దీని సాకుగా తీసుకుంటూ దొంగలు సైతం రెచ్చిపోతున్నారు. భక్తుల నగదు, బంగారం, ఇతర విలువైన వస్తువులు దోచుకుపోతున్నారు. రామ్‌లల్లాను దర్శించుకునేందుకు ఇటీవల వెళ్లిన వారిలన ఒక మహిళ బంగారం చోరీచేసారు. పోలీసులకు ఫిర్యాదుచేస్తే తమకు ఇప్పటివరకూ 60 మంది మహిళల మంగళసూత్రాలు చోరీకి గురయినట్లు ఫిర్యాదులు వచ్చాయని అక్కడి పోలీసులుచెపుతుండటంతో భక్తులు విస్తుపోతున్నారు. రామమందిరం ప్రారంభోత్సవం తర్వాత భద్రతా ఏర్పాట్లనును కొంత సడలించడంతో దొంగలు తమ చేతివాటం చూపిస్తున్నారు. ప్రతిరోజూ యాత్రీకులనుంచి వస్తున్న ఫిర్యాదుల్లో అత్యధికశాతం నగదు, బంగారం ఫిర్యాదులేనని తేలింది. అయోధ్య ట్రస్టు అధికారులు వీటిపై దృష్టిసారించాలని, లేనిపక్షంలో వేలకోట్లతో నిర్మించిన అయోధ్య రామమందిరంతో పాటు అయోధ్య నగరానికి అప్రతిష్ట చేకూరే ప్రమాదం ఉందని వివిధ రామభక్త సంఘాలు ట్రస్టు దృష్టికి తీసుకెళ్లాయి.

# కొల్లేరు ప్రజల చిరకాల స్వప్నం పెద్దింట్లమ్మ వారధి - మంత్రి కారుమూరి నాగేశ్వరరావు



కైకలూరు ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త) : కొల్లేరు ప్రజల చిరకాల స్వప్నం అయిన పెద్దింట్లమ్మ వారధిని ప్రారంభించి కొల్లేరు వాసులకు అందించటం చాలా ఆనందంగా ఉందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మండలంలోని కొల్లేటికోట గ్రామంలో రూ. 14. 70 కోట్ల నిధులతో నిర్మించిన పేదింట్లమ్మ వారధి మరియు శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారి ఆలయం ముందర నిర్మితమైన ముఖద్వారం, ముఖ మండపం మరియు అనివేటి మండపంలను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మాత్యులు కారుమూరి వెంకట నాగేశ్వరరావు, శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు, శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి శిలాఫలకములను ఆవిష్కరించారు. కొల్లేటికోట గ్రామ ప్రజల ఆరాధ్య దైవం శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారి అనివేటి మండపం, ముఖ ద్వారం, ముఖ మండపం ప్రారంభించటం నా అదృష్టమని ఈ అనివేటి మండపముల రూపకర్త శాసన సభ్యులు డిఎన్ఆర్ కి అభినందనలని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు




పేర్కొన్నారు. అనంతరం స్థల దాతలకు, అమ్మవారికి మూల ధనం సమర్పరించిన వారికి దుశ్శాలువాలు కప్పి సత్కరించారు. తొలుత ఆలయ కార్య నిర్వహణ అధికారి గోపాలరావు మరియు ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు సాదర స్వాగతంతో అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించన అనంతరం సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు,ఆలయ ధర్మకర్త మండలి, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## తణుకులో ఘంటసాల వర్ధంతి

అత్తిలి – ఫిబ్రవరి 11( ప్రభాత వార్త ):ఘంటసాల వెంకటేశ్వరరావు వర్ధంతి సందర్భంగా స్థానిక ఎన్ టి ఆర్ పార్క్ వద్ద వున్న ఘంటసాల వెంకటేశ్వరరావు విగ్రహం వద్ద వావిలాల సరళా దేవి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.ఘంటసాల విగ్రహానికి వావిలాల వీర వెంకట పవన్ కుమార్, ఆర్కెస్ట్రా రాజు , సరళా దేవి, కడియాలు సూర్య నారాయణ,సితారై , పూల మాలలు వేశారు. ఈసందర్భంగా సరళా దేవి మాట్లాడుతూ ఘంటసాల ప్రపంచ వ్యాప్తంగా సంగీతం లో అమృతం కురిపించి అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. 75 చిత్రాలకు సంగీతం దర్శకత్వం వహించి, ఎన్నో పాటలను ఆలపించమే కాకుండా ఎందరికో సహాయ సహకారం అందించి ,స్వాతంత్ర ఉద్యమం కూడా పాల్గొన్ని కీర్తి ని చాటుకున్న మహనీయుడు అని కొనియాడారు.ఆర్కెస్ట్రా రాజు ఘంటసాల పాటలను ఆలపించారు. కడియాల సూర్య నారాయణ, సితారై , షణ్ముఖ విజయ్, మిమిక్రీ రాము, పాపోల్ల లక్ష్మి, వరహాలు కళా కారిణి రమణి, ఎమ్ నాగ మణి, కె సుబ్బలక్ష్మి, గంగా భవానీ, వాణీ తదితరులు పాల్గొన్నారు.

## రాయలం బైపాస్ రోడ్ లో భారీ అగ్ని ప్రమాదం ....



భీమవరం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త భీమవరం అల్లూరి సీతారామరాజు సంస్కృత కళావేదిక వెనుకవైపు రాయలం బైపాస్ రోడ్డు ప్రక్కన అపార్ట్మెంట్ల మధ్య వేస్ట్ మెటీరియల్ గోడౌన్ ప్రమాదవశత్తు అగ్ని ప్రమాదానికి గురి అయింది. ఈ మంటలతో చుట్టుపక్కల అపార్ట్మెంట్ వాసులు వాహనదారులు భయభ్రాంతులయ్యారు ప్రమాదప్రాంతం నుంచి వచ్చే పొగ చినఅమిరం వరకు కూడా వ్యాపించింది.ఈ అగ్ని ప్రమాదం నివారించడానికి ఫైర్ సిబ్బంది రెండు ఇంజన్ల సహాయంతో ముమ్మరంగా ప్రయత్నం చేసారు. ప్రమాదని కి గల కారణాలు పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

## గొర్రెల, మేకల పెంపకందార్ల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : మంత్రి కారుమూరి




ప్రభాతవార్త–ఏలూరు : గొర్రెల, మేకల పెంపకం దార్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి డా. కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. స్థానిక అల్లూరి సీతారామరాజు స్టేడియం వెనుక గల జిల్లా పశు వైద్యశాల ప్రాంగణంలో నిర్మించిన జిల్లా గొర్రెల పెంపకందారులు సహకార యూనియన్ భవనాన్ని ఆదివారం మంత్రి నాగేశ్వరరావు రాజ్యసభ సభ్యులు బీడా మస్తాన్ రావు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ గొర్రెల, మేకల పెంపకం దార్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ తో గొర్రెలను అందిస్తున్నదన్నారు. గొర్రెల, మేకల ఆరోగ్య సంరక్షణ, అభివృద్ధికి రాష్ట్రంలో 4 ప్రదేశాలలో 4 కోట్ల రూపాయలతో సంరక్షణ యూనిట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గొర్రెల, మేకల అభివృద్ధి సహకార ఫెడరేషన్ చైర్మన్ జి.ప్రకాష్ యాదవ్, పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ జి.నెహ్రు బాబు, అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మి నారాయణ, కారుమూరి సునీల్ యాదవ్, వైఎస్ఆర్సిపి జిల్లా బిసి సెల్ అధ్యక్షులు ఘంటా ప్రసాదరావు, టిటిడి బోర్డు మెంబెర్ నెరుసు నాగసత్యం యాదవ్, పలువురు యాదవ సంఘ నాయకులు, ప్రభృతులు పాల్గొన్నారు.

# బీసీల జాతి గౌరవాన్ని పెంచి అన్ని రంగాల్లో పెద్దపీట వేసిన వ్యక్తి సీఎం జగన్ : మంత్రి కారుమూరి



ప్రభాతవార్త–ఏలూరు : బిసిల జాతి గౌరవాన్ని పెంచి, దేశ చరిత్రలో బిసి లకు అన్ని రంగాలలో పెద్దపీట వేసిన ఒకే ఒక ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి డా. కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. స్థానిక 32 డివిజన్ లో 14 లక్షల రూపాయలతో నిర్మించిన యాదవ సంక్షేమ కమ్యూనిటీ హాలును ఆదివారం మంత్రి నాగేశ్వరరావు రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, శాసనసభ్యులు ఆళ్ళ నాని, కొఠారు అబ్బయ్య చౌదరి, ఏలూరు నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల సామాజిక వర్గాలకు సామజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో సమున్నత స్థానం కల్పించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. సంక్షేమం–అభివృద్ధికి సమాన ప్రాధాన్యతను ఇచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి నడిపిస్తున్నారని, ప్రభుత్వం చేపట్టిన పథకాలతో రాష్ట్రంలో పేదరికం 12 శాతం నుండి 6 శాతానికి తగ్గిందన్నారు. విద్యా, వైద్యం నకు ప్రాధాన్యత ఇచ్చి నాడు–నేడు కార్యక్రమం ద్వారా విద్యా, వైద్య రంగాలలో పలు సంస్కరణలు తీసుకువచ్చారని, విద్యలో దేశంలో ప్రధమ స్థానంలో ఉన్న కేరళ రాష్ట్రాన్ని దాటి మన రాష్ట్రం ప్రధమ స్థానంలో ఉందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా బాపూజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య సాధనకు కృషి చేస్తున్నారని, ప్రజల వద్దకే పరిపాలన తీసుకువచ్చారన్నారు. దళారీల వ్యవస్థ లేకుండా రైతుల నుండి నేరుగా కనీస మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలుచేస్తున్నామన్నారు. రాజ్యసభ సభ్యులు బీడా మస్తాన్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో సామాజిక న్యాయం చేస్తున్న ఆదర్శ నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి అని, బిసిల అభివృద్ధి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. యాదవ సంక్షేమ కమ్యూనిటీ హాలులో మొదటి అంతస్తు నిర్మాణానికి 15 లక్షల రూపాయలు, ఏలూరులో త్వరలో నిర్మించబోయే బిసిల సమీకృత కమ్యూనిటీ హాలు నిర్మాణానికి 25 లక్షల రూపాయలు ఎంపీ నియోజక వర్గ అభివృద్ధి నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఏలూరు శాసనసభ్యులు ఆళ్ళ కాళీకృష్ణ శ్రీనివాస్ (నాని) మాట్లాడుతూ రాష్ట్ర ముఖమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల వారికి అన్ని రంగాలలో ప్రాధాన్యత ఇస్తున్నారని, బిసిల సంక్షేమానికి వేలాది కోట్ల రూపాయలతో పథకాలు అమలు చేస్తూనే, రాజకీయంగా వారికి అన్ని పదవులలో 50 శాతంకు పైగా సీట్లు కేటాయిస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు బిసిలను ఓటు బ్యాంకు రాజకీయాలకే పరిమితం చేసి వారి సంక్షేమాన్ని గాలికి ఒదిలేశాయన్నారు. దెందులూరు శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ బిసిల సంక్షేమానికి కృషిచేస్తున్న నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి అని, బిసిలకు సామజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో సముచిత స్థానం కల్పిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఏలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నెరుసు చిరంజీవి యాదవ సంక్షేమ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి లక్ష రూపాయలు, కైకలూరుకు చెందిన శ్రీనివాస్ యాదవ్ లక్షా ఒక వెయ్యి నూట పదహారు రూపాయలు విరాళంగా అందించారు. కార్యక్రమంలో ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్, ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్లు నూకపెయ్యి సుధీర్ బాబు, గుడిదేసి శ్రీనివాసరావు, కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్.పెదబాబు, రాష్ట్ర సాహిత్య మండలి చైర్ పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, టిటిడి బోర్డు మెంబెర్ నెరుసు నాగసత్యం యాదవ్, కారుమూరి సునీల్ యాదవ్, పలువురు యాదవ సంఘ నాయకులు, ప్రభృతులు పాల్గొన్నారు.



## మార్చిలో జాతీయ యూనిటీ మహాసభలు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఖమ్మంలో మార్చి 3,4,5వ తేదిల్లో జరగనున్న యూనిటీ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం జంగారెడ్డిగూడెం ఆర్ అండ్ ఆర్ కాలనీలో డివిజన్ కమిటి సమావేశం ఎస్కే.గౌస్ అధ్యక్షతన జరిగింది. ఈస ందర్భంగా ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కెచ్చల రంగారెడ్డి మాట్లాడుతూ దేశంలో విప్లవం రావాలంటే మారుతున్న పరిస్థితులకనుగుణంగా మాస్‌లైన్‌లో నతూన ప్రజాతంత్ర విప్లవం కోసం ఉద్యమించాలన్నారు. ఎస్కే.గౌస్ మాట్లాడుతూ మార్చి 3న ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ సంతోష్ రాణా ప్రాంగణంలో జరిగే బహిరంగ సభ, భారీ ప్రదర్శనలో వేలాది మంది పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మండల కార్యదర్శి పెరుమాళ్ల శ్రీను, పీవోడబ్ల్యు జంగారెడ్డిగూడెం డివిజన్ సహాయ కార్యదర్శి మున్నీ, కన్నమ్మ, బి.మనోజ్, ఎం.రాంబాబు, బి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎం.పీ శ్రీధర్ పర్యటన

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : చింతలపూడి నియోజకవర్గంలో సోమవారం ఏలూరు ఎం.పీ కోటగిరి శ్రీధర్‌బాబు పర్యటించనున్నారు. ఉదయం 8గంటలకు కృష్ణంపాలెం, 9 గంటలకు శోభనాద్రిపురం, తిరుమలాపురం, 11 గంటలకు జంగారెడ్డిగూడెం టౌన్, మధ్యాహ్నం 1 గంటకు శ్రీనివాసపురం, 3 గంటలకు మైసన్నగూడెం, సాయంత్రం 4 గంటలకు దేవులపల్లి, సాయంత్రం 5 గంటలకు లక్కవరం గ్రామాల్లో ఆయన పర్యటించనున్నారు. ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా, ఏలూరు పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్, చింతలపూడి నియోజకవర్గ అభ్యర్థి కంభం విజయరాజు, జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, జంగారెడ్డిగూడెం జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, ఎంపీపీ కొదమ జ్యోతి, మండల సచివాలయాల కన్వీనర్ గురజాల పార్థసారథి పాల్గొంటారని వైసీపీ నాయకులు తెలిపారు.

## ఇద్దరు మైనర్ బాలురు చెరువులో పడి మృతి



కొయ్యలగూడెం ప్రభాతవార్త ఫిబ్రవరి 11 : ప్రమాదవశాత్తు చెరువులో పడి ఇద్దరు మైనర్ బాలురు మృతి చెందిన సంఘటన కొయ్యలగూడెం మండలం సరిపల్లి గ్రామం జరిగింది అని స్థానికుల సమాచారం మేరకు ధర్మారావుపేట గ్రామానికి చెందిన ఆదేపల్లి లాజరు కుమారుడు .చందు 17 సంవత్సరాలు తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం తాళ్లపూడి గ్రామానికి చెందిన కొత్త రాజేంద్ర బాబు కుమారుడు సందేశ్ 12 సంవత్సరాలు ఇద్దరు ఆదివారం ఉదయం సుమారు 7 గంటల సమయంలో బహిర్ భూమికి వెళ్ళగా సరిపల్లె గ్రామం పరిధిలో ఉన్న కోమటికుంట అనే చెరువులో పడి మరణించినారు అని సమాచారం దీనిపై పూర్తి వివరాలు తెలియవలసి ఉంది

## ఎన్నికల నేపథ్యంలో మీడియా ప్రతినిధుల భద్రతకు పోలీసులు, అధికారులు ప్రత్యేక చర్యలు అమలు చేయాలి

భీమవరం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త రానున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో మీడియా ప్రతినిధుల భద్రతకు పోలీసులు, అధికారులు ప్రత్యేక చర్యలు అమలు చేయాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యదర్శి డి సోమ సుందర్ విజ్ఞప్తి చేశారు. భీమవరంలో ఆదివారం నాడు భీమవరం ఏరియా ప్రెస్ క్లబ్ (ఏపీయూడబ్ల్యూజే భీమవరం యూనిట్) ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. యూనిట్ అధ్యక్షుడు కేవీ ప్రసాద్ అధ్యక్షత వహించారు. గత నెలలో నిర్వహించిన జిల్లా ఏపీయూడబ్ల్యూజే మహాసభలో జిల్లా కమిటీకి ఎన్నికైన భీమవరం యూనిట్ సభ్యులకు, జిల్లా ముఖ్య నాయకులకు అభినందన సభ నిర్వహించారు.

# పెత్తందారీ విధానాన్ని తరిమి కొడతా

## - మాజీ ఎమ్మెల్యే రామకోటయ్య - ప్రజాసభ వేదికగా చిన్నం పిలుపు



చాట్రాయి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త : నూజివీడు నియోజకవర్గంలో పెత్తందారీ వ్యవస్థ ఇంకా కొనసాగుతుందని ఆ విధానాన్ని తరిమికొట్టడమే తన ధ్యేయమని నూజివీడు మాజీ శాసనసభ్యులు డాక్టర్ చిన్నం రామకోటయ్య పిలుపునిచ్చారు. ఆదివారం చాట్రాయిలో ప్రజాసభ నిర్వహించగా ప్రజలు వేల సంఖ్యలోహాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటినప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి కొరబడిందని ఆయన అన్నారు.నూజివీడు నియోజకవర్గం అభివృద్ధి పదంలో నడిపేందుకే ఎన్నికల బరిలోకి స్వతంత్ర అభివృద్ధిగా దిగాలని నిర్ణయించినట్లు చెప్పారు.నూజివీడు నియోజకవర్గం నుండి తాను 2009లో ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించాలని అప్పట్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగా తాను తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పటికీ గ్రామాలలో అభివృద్ధి పనులను నడిపేందుకు తనవంతు కృషి చేశానని గుర్తు చేశారు. ప్రభుత్వంతో, అధికారులతో పోరాడి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన విషయం అందరికీ తెలిసిందేనని అందువల్లే తిరిగి పోటీకి దిగేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో రెండు ప్రధాన పార్టీల్లో పోటీకి ఇద్దరు సీనియర్ నాయకులు ఉన్నందున తనకు ఆ పార్టీలో సీటు వచ్చే అవకాశం లేనందున స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు చెప్పారు. జనసేన కూడా తెలుగుదేశం పార్టీతో మిలాఖాత్ అయినందున నూజివీడు సీటు ఏ పార్టీకి కేటాయిస్తారు అనే విషయం ఇంకా బయటికి రాలేదని చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కానీ, తెలుగుదేశం జనసేన పార్టీలు కానీ తనను పోటీ చేసేందుకు అవకాశం ఇస్తే పోటీ చేసేందుకు తనకు ఎటువంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. తను స్వతంత్ర అభివృద్ధి కాని పక్షంలో ఏ పార్టీ నుంచి పోటీ చేసినా మీ మద్దతు కావాలని కోరగా హర్షద్వానాల మధ్య ప్రజలు మద్దతు తెలియజేశారు. మీ అండదండలు ఉంటే తప్పక విజయం సాధిస్తానని ఆయన తెలిపారు.నూజివీడు నియోజకవర్గం లో స్వతంత్ర అభ్యర్థి గెలవడం పెద్ద కష్టం కాదని తనకున్న పరిచయాలతో ఎన్నికల బరిలోకి దిగుతున్నానని ఆయన వివరించారు. గ్రామీణ సమస్యలపై దృష్టి పెట్టడంతో పాటు పరిష్కరించేందుకు అహర్నిశలు శ్రమిస్తానని రాబోయే ఎన్నికల్లో విజయం సాధిస్తే నూజివీడు నియోజకవర్గం హామీ ఇచ్చారు. ప్రజాసభ విజయవంతమైనందుకు తనకు ఆనందంగా ఉందని నియోజకవర్గంలో ప్రతి మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గంలోని తనకు మద్దతు తెలిపే ముఖ్య నాయకులు అత్తునూరు సుబ్బారెడ్డి, చిన్నంపేట మాజీ సర్పంచ్ నాగమల్లేశ్వరరావు, కొమ్ము సుజనరావు, గోళ్ళ సురేష్, కోట జోషి, ములగలంపాటి శ్రీనివాసరావు, మేకల చందు, దారా సుందరం, ఓబిళ్ళనేని సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.



## ఆచంటలో అరాచక పాలనను అంతమొందించండి - మాజీ మంత్రి పితాని

పెనుమంట్ర, ఫిబ్రవరి–11, ప్రభాతవార్త: ఆచంటలో అరాచక పాలకుడుని ఎన్నికల కురుక్షేత్రంలో అంతమొందించాలని మాజీ మంత్రి టీడీపీ పొలీస్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం ఆచంటలో బాలం వారి పాలెం, ప్రజల వద్దకు పితాని ఎన్నికల పాదయాత్ర నిర్వహించారు. ప్రజల నుండి అనూహ్యమైన స్పందన వస్తుంది. ఈ సందర్భంగా బాలం వారి పాలెం లో పితాని మాట్లాడుతూ ఆచంటలో అరాచక పాలన సాగుతుందని గ్రామపంచాయతీ నిలువునా అవినీతిమయంగా మారిందని ఆరోపించారు. బాలం వారి చెరువును కక్షపూరితంగా వాతావరణం లో బీడు చేశారని, స్థానిక శాసన సభ్యుడు అరాచకం అంతం అందించాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే ఎన్నికల్లో అవినీతిపరుడైన అరాచక పాలకుడైన రంగరాజును గద్దె దించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు. శాసనసభ్యుడు నుండి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వరకు అరాచక పాలన సాగిస్తున్నారని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన ఉమ్మడి అభ్యర్థి సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు తెలుగుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం ప్రతి ఒక్కరికి అందజేస్తామని హామీ ఇచ్చారు. పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు రుద్రరాజు వెంకటరామరాజు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు గొడవర్తి శ్రీరాములు జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి వైస్ ఎంపీపీ ఎర్రగుప్పుల నాగరాజు తాళం శ్రీనివాస్ ఎంపీటీసీలు దాసిరెడ్డి పుణ్యావతి బొక్క సుబ్రహ్మణ్యం జనసేన మండల అధ్యక్షులు జవ్వాది బాలాజీ నాయుడు, శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పండిట్ దీన దయాల్ మార్గదర్శకులు




నిడమర్రు ప్రభాతవార్త : పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ పుణ్యతిధి సందర్భంగా ఉంగుటూరు మండలంలోని చేబ్రోలు గ్రామంలో గల శ్రీ సాయిబాబా గుడి ఆవరణ నందు ఉన్న పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల అర్పించిన బిజెపి ఉంగుటూరు నియోజకవర్గం కన్వీనర్ శరణాల మాలతి రాణి మాట్లాడుతూ ఏకాత్మ మానవతావాదం సాంస్కృతిక జాతీయ వాదంఅంత్యోదయ వంటి ఆయన ఆలోచనలను ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అధ్యయనం చేస్తున్నారు. ముఖ్యంగా ఆయన ప్రతిపాదించిన అంత్యోదయఆలోచన మేధావులను విశేషంగా ఆకట్టుకొంటున్నది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చ అధ్యక్షులలు అడపా శోభారాణి,బిజెపి ఉంగుటూరు మండల అధ్యక్షులు వాంజరపుదుర్గారావు ,బిజెపి ఉంగుటూరు మండల ప్రధానకార్యదర్శి నూకల.రోహిత్ నాయుడు జి.నమ్మరావు ,చిలకాంటి.జయరాజ్ ఆర్ఎస్ఎస్ ఉంగుటూరు ఖండ్ కార్యవాహ రాజని.సతీష్,మట్ట సత్యనారాయణ,తేకి.వెంకటేష్,సుబ్బు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# హెలిపాడ్ నుపరిశీలించిన ధర్మరాజు

నిడమర్రు ప్రభాతవార్త : ఉంగుటూరు నియోజవర్గం పరిధిలో మరికొద్ది రోజుల్లో జరగనున్న ఎలక్షన్ కి.జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ బహిరంగ సభకి ఈ రోజు భీమడోలు, సభస్థలాన్ని మరియు హెలిపే డ్ ని పరిశీలించిన ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు ,పశ్చిమగోదావరి జిల్లా జోన్ 2 కమిటీ కో కన్వీనర్ చిక్కాల వేణు ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు తోట పవన్ అనిల్ కుమార్ మరియు భీమడోలు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు పత్తి మధన్ జనసేన నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.



# పవన్ అభిమాని పాదయాత్ర



నిడమర్రు ప్రభాతవార్త : కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజకవర్గం నుండి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కలిసేందుకు ఒక అభిమాని పాదయాత్ర చేస్తూ ఈ రోజు పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అవ్వాలని ఆకాంక్షతో ఆయనను కలవాలని పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు ని జనసేన కార్యాలయంలో కలవటం జరిగింది ఈ సందర్భంగా ధర్మరాజు అతని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు అభినందించారు.

## ఏలూరు జిల్లా యాదవ సంఘం భవనానికి బూరుబోయిన లక్ష విరాళం

కైకలూరు ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త) ఏలూరులో నూతనంగా నిర్మించినటువంటి జిల్లా యాదవ సంఘం భవనానికి ప్రజా సేవకుడు దినేష్ ఇన్ ప్రా మేనేజింగ్ డైరెక్టర్, బిఎస్సార్ ఆక్వా ట్రేడర్స్ అధినేత బూరుబోయిన శ్రీనివాసరావు రూ 1 లక్ష 11 వేల 116 లు విరాళం ఇచ్చారు. ఆదివారం ఏలూరులో నూతనంగా నిర్మించినటువంటి యాదవ సంఘం భవన ప్రారంభోత్సవంలో బి ఎస్ ఆర్ పాల్గొని ముఖ్య అతిథులుగా ఉన్న పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఏలూరు ఎమ్మెల్యే నాని, ఎంపీ బీదా మస్తాన్ రావు, దెందులూరు ఎమ్మెల్యే అబ్బాయి చౌదరి, వైసిపి ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ సమక్షంలో సంఘ భవనానికి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా బి ఎస్ ఆర్ మాట్లాడుతూ సంఘానికి గాని పేద ప్రజలకు గాని ఎప్పుడు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అడగ్గానే కాదు అనకుండ ఇంత పెద్ద ఎత్తున విరాళం ఇచ్చిన బోరు బోయిన శ్రీనివాసరావుని సంఘ నాయకులు అభినందించారు.కార్యక్రమంలో బుర్ల పోతురాజు, చావల రజనీకాంత్, బోడావుల రాజు, మాడపాటి నాగ శ్రీను, బోయిన రాజేష్, తలారి సురేష్, గంగుల నరసింహస్వామి,బోయిన శివాజీ, బోడావుల ప్రభాస్ బాబు, నాగన బోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తోకలపల్లిలో భవనం ప్రారంభం

నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం తోకలపల్లి గ్రామంలో 47.60 లక్షల రూపాయలతో అంచనా వ్యయంతో తోకలపల్లి గ్రామంలో నిర్మించిన భవనాన్ని ప్రారంభించిన ఉంగుటూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పుప్పాల వాసు బాబు తోకలపల్లి గ్రామ సర్పంచి గంటసాల కృష్ణకుమారి అధ్యక్షత ఊహించారు వాసు బాబు మాట్లాడుతూ జగనన్న ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా అమలు చేశారని రాబోయే ఎలక్షన్ లో ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసే పార్టీని గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆముదాలపల్లి సర్పంచి ఓగిరాల ప్రభాకర రావు. బైనేపల్లి సర్పంచ్ పంజరపు సత్యనారాయణ వైయస్సార్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# గ్రామీణ సమస్యలు పరిష్కారానికి ప్రాధాన్యత

నరసాపురం రూరల్ ప్రభాతవార్త : ప్రజలు అవసరాలు మేరా గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని నరసాపురం శాసనసభ్యులు మరియు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు మండలంలోని తీర ప్రాంతమైన వేముల దీవి ఈస్ట్ గ్రామంలో ఆదివారం ఉదయం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పర్యటించారు. గ్రామంలోని ప్రజలతో మమేకమై పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న నిర్భయంగా తన దృష్టికి తేవాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కోట్లాది నిధులు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని ఆయన అన్నారు. నగరాలు పట్టణాలతో పాటు గ్రామాలు అభివృద్ధితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతున్న అని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రధాన ఉద్దేశం అన్నారు. ఇప్పటికే ఈ గ్రామంలో సచివాలయ భవనము రైతు భరోసా కేంద్ర వైయస్సార్ హెల్త్ క్లినిక్ అంగన్వాడి భవనము తో పాటు పలు రోడ్లు నిర్మించు కొన్నామన్నారు. వచ్చే వేసవికాలంలో ఎటువంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలను తీసుకున్నామని గ్రామంలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమని నాగరాజు, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, గ్రామ సర్పంచి తిరుమని శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొల్లాబత్తుల రవికుమార్, సచివాలయం కన్వీనర్ తిరుమని శ్రీనివాస్, పోతుల రమేష్,అడ్డాల నరసింహారావు, మామిడి శెట్టిశ్రీను,తిరుమని అర్జునరావు, తదితరులు ఉన్నారు.

# సామజిక వర్గానికి అన్యాయం చేస్తున్నా వైస్సార్సీపీ

పాలకొల్లు (పోడూరు), ఫిబ్రవరి-11, ప్రభాతవార్త: పాలకొల్లు నియోజకవర్గం లో మాదిగలకు సామాజిక వర్గానికి అన్యాయం చేస్తుందని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జి కె. సువర్ణ రాజు మాదిగ అన్నారు. ఆదివారం ఇలకపూరు గ్రామంలో అరుంధతి పేట వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ రత్న రాజు మాదిగ మాట్లాడుతూ పాలకొల్లు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ లో నలుగురు డైరెక్టర్లను మాల సామాజిక వర్గం వారిని నియమించి, కనీసం మాదిగలకు చోటు ఇవ్వకపోవడం అన్యాయమని అయన ఆవేదన వ్యక్తం చేశారు. పాలకొల్లులో పాలకొల్లు టౌన్, అదే విధంగా పాలకొల్లు రూరల్, ఎలమంచిలి, పోడూరు మండలాలకు వైకాపా ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నలుగురిని మాల సామాజిక వర్గానికి చెందిన వారిని వైకాపా పాలకొల్లు ఇంచార్జ్ గుడాల గోపి నియమించారని, ఈ స్థానాల్లో కూడా మాదిగలకు చోటు లేకుండా గోపి అన్యాయం చేశారని అన్నారు. ఇంకా రాష్ట్ర పదవులకు, నామినేటెడ్ పదవుల్లో కూడా మాదిగలకు ప్రాతినిధ్యం లేదని అన్నారు. వైకాపా



ప్రభుత్వంలో మాదిగలకు ఇచ్చే గౌరవం ఇదేనా? అని ఆయన ప్రశ్నించారు. గుడాలకు మాదిగల ఓట్ల అక్కర్లేద అని, మాదిగల పట్ల గుడాల వివక్షత చూపుతున్నారని విమర్శించారు. మాదిగలకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తుంచుకొని రానున్న ఎన్నికల్లో వైకాపాకు బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎన్ యలమంచిలి మండలి కార్యదర్శి యు.బుల్లబ్బులు,మండల ప్రచార కార్యదర్శి తానేటి శ్రీను,ముప్పిడి అబ్రహం,లంక శ్రీను, ఎమ్. వెంకటరమణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# సూర్యనారాయణ స్వామి కి అభిషేకాలు

అత్తిలి – ఫిబ్రవరి 11( ప్రభాత వార్త ): మాఘ మాసం తోలి ఆదివారం సందర్భంగా తణుకు సూర్యాలయం వీధిలో గల సూర్యనారాయణ స్వామి కి , ఉషా , ఛాయా పద్మిని సౌమ్య లకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు . ఈ నెల 16 న రధ సప్తమి సందర్భంగా స్వామి వారికీ కళ్యాణం పుష్పయాగం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ముత్యాల సత్యనారాయణ తెలిపారు . 16 న అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు .

# సూపర్ సిక్స్ పథకాలు ప్రచారం చేయాలి

నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రుమండలం పెదనింద్రకొలను మనఇంటికిమనగన్ని రచ్చబండ పెదనింద్రకొలను గ్రామంలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో భాగంగా పెద్ద నింద్రకొలను తెలుగుదేశం గ్రామ అధ్యక్షుడు ఉదిచే రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన సభకు.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండల మరియు గ్రామ ముఖ్య నాయకులు ఇతర తెలుగుదేశం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గన్ని మాట్లడుతూ త్వరలో జరగున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం కుటుంబ సభ్యులందరూ సమిష్టిగా కష్టపడి తెదెపా జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటుకు కృషిచేయాలని సూచించారు. తెదెపా హయాంలో మండలంలో కోట్ల రూపాయలతో ఎన్నొ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. కాని నేడు అభివృద్ధి అనేది ఎక్కడా మచ్చుకు కనపడటలేదు. పాలన అంతా అస్తవ్యస్తమయం. గుంతలు రోడ్లు వెదుక్కోవలసిన పరిస్తితి. వైసిపి గద్దె దిగకపోతే రాష్ట్రం అన్నివిధాలా నష్టపోతుందని రాబోయే రోజుల్లో యువత భవిష్యత్తు అంధకార మవుతుందని అన్నారు. జగన్ పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ ను గంజాయాంధ్రప్రదేశ గా జగన్ మార్చాడని అన్నారు. మహానాడులో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను విస్తృతంగా



ప్రచారం చేయాలని నిరుద్యోగ యువతకు ప్రతి నెల 3వేల రూపాయలు నిరుద్యోగ భృతి హామిని తెదెపా జనసేన ప్రభుత్వం అమలు చేస్తుందని చెప్పారు. రైతుకు సంవత్సరానికి 20000 రూపాయులు అన్నదాత పథకం ద్వారా వస్తుందని అన్నారు. నిరుద్యోగులకు యువగళం నిధి నుంచి నెలకు రూ.3000 లు నిరుద్యోగ భృతి వస్తుందని అన్నారు. తెదెపా జనసేన ప్రభుత్వంవస్తే ప్రతి చదువుకునే పిల్లకు తల్లికి వందనం పేరిట సంవత్సరానికి 15000 అందిస్తుందని18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఆడబిడ్డనిధికింద నెలకు 1500 రూపాయలు మన ప్రభుత్వం ఇస్తుందన్నారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం అధ్యక్షుడు ముత్యాల స్వామి సత్యనిడి నాని. సంపంగి రంగారావు ఎండి గఫర్ ఖాన్ అంబళ్ళ నాగబాబు అంబల్ల భాస్కరరావు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆటోను టాక్టర్ ఢీ కొనడంతో ఒకరు మృతి

### మరో ఇద్దరికి గాయాలు

పోలవరం ప్రభాతవార్త...11: పోలవరం మండలం ప్రగడపల్లి పాత షుగర్ ఫ్యాక్టరీ వద్ద ఆటోను ట్రాక్టర్ ఢీకొనడంతో ఒక మహిళ మృతి చెందింది. పవన్ కుమార్ కథనం ప్రకారం నిడదవోలు గ్రామానికి చెందిన రవణమ్మ (45) సంవత్సరాలు గత రాత్రి పోలవరం మండలం ప్రగడపల్లి గ్రామం నుండి తమ బంధువులకు అనారోగ్యంగా ఉండడంతో ఆటో మాట్లాడుకుని తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి ప్రైవేట్ ఆస్పత్రికి బయలుదేరారన్నారు. అయితే కనీసం రెండు కిలోమీటర్లు కూడా దాటకుండానే ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఒక్కసారిగా ఆటోను ఢీకొనడంతో ఆటోలో ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే పోలవరం ప్రభుత్వ వైద్య వైద్యశాలకు తరలించి అక్కడ వైద్యులపై చికిత్స చేయించారు. తీవ్రంగా గాయాలైన ఆ వ్యక్తులను మెరుగైన వైద్యం కోసం రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారన్నారు. ముగ్గురిలో రవణమ్మకు సీరియస్ గా ఉ ఒడడంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు

# బిజెపితోనే దేశం సుభిక్షం

## తపన చౌదరి



జీలుగుమిల్లి, ఫిబ్రవరి-11, ప్రభాతవార్త: :భారతీయ జనతా పార్టీతోనే దేశ సుభిక్షంగా ఉంటుందని ఆ పార్టీ ఏలూరు పార్లమెంటరీ అభ్యర్థి తపనా చౌదరి అన్నారు. ఆదివారం మండల కేంద్రం జీలుగుమిల్లిలో కక్కిరాల అప్పారావు ఇంటివద్ద మండలంలో తాటి యాకుల గూడెం, పి రాజవరం, సి ఆర్ ఆర్ కాలనీకి చెందిన పలువురు తపన చౌదరి సమక్షంలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా తపన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశము అన్ని రంగాల్లో దూసుకు వెళుతుందని అన్నారు. దేశంలో రైల్వేలను, జాతీయ రహదారులు, రైతులకు, మహిళలకు ఎన్నో ప్రభుత్వ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత బిజెపికి దక్కుతుందన్నారు. రానులే ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసి దేశ ప్రగతి తోడ్పాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బొల్లిన నిర్మల కిషోర్, కట్టా సత్యనారాయణ, మొడియం శ్రీనివాసరావు, రేపాక గోపాలరావు, కక్కిరాల మురళి, మధు, రాము, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పంచనాగులు ప్రతిష్ట



ఆగిరిపల్లి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త : స్థానిక శ్రీ దుగ్గిరాల బాల రావమ్మ ఆలయంలోని నాగేంద్ర స్వామి పుట్ట వద్ద పంచ నాగులు జంట నాగులు ప్రతిష్ట కార్యక్రమము ఆదివారం ఉదయం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయం వద్ద విఘ్నేశ్వర పూజ పుణ్యాహవాచనం నవగ్రహ పూజ నవగ్రహ సుదర్శన సుబ్రహ్మణ్య మూల మంత్ర హెూమాలు పూర్ణాహుతి కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మాదల శివరాం ప్రసాద్ పలువురుకమిటీ సభ్యులు అదిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## కన్నుల విందుగా హనుమంత వాహనోత్సవం

ఆగిరిపల్లి ఫిబ్రవరి11 ప్రభాతవార్త : ఈ శోభనాచల వ్యాగ్ర లక్ష్మీ నరసింహ స్వామి వారి రథసప్తమి కళ్యాణ మహెూత్సవంలో భాగంగా ఆదివారం ఉదయం శాంతి కల్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవానికి కైంకర్యపరులుగా శ్రీ లక్ష్మీ జువెలరీ మార్టు వారు వ్యవహరించారు. సాయంత్రం హనుమంత వాహన ఉత్సవము నిత్య కళ్యాణము గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామ ఉత్సవంలో నిర్వహించిన జానపద నృత్య కార్యక్రమాలు విశేషంగా ఆకర్షించాయి .ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కేంద్రంలో మూడోసారి బిజెపి రావటం ఖాయం

## ఏలూరు నుండి బిజెపి అభ్యర్థి గెలిస్తే డబుల్ ఇంజన్ అభివృద్ధి ఖాయం..

### - ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్



కైకలూరు ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త): కేంద్రంలో మూడోసారి మోడీ ప్రధాని కావడం ఖాయమని ఏలూరు ప్రాంత అభివృద్ధికి గారపాటి చౌదరిని ఏలూరు పార్లమెంటు సభ్యునిగా గెలిపించుకుంటే డబుల్ ఇంజన్ అభివృద్ధి సాధ్యమవుతుందని సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు. జబర్దస్త్ టీమ్, సినీ గాయకులతో కూడిన బృందం ఆదివారం కైకలూరు మండలంలోని పలు గ్రామాల్లో బిజెపి తరుపున ప్రచారం నిర్వహించి సందడి చేసింది. కైకలూరు మండలంలోని భుజబలపట్నం, వరాహపట్నం, తామరకొల్లు, కైకలూరు పట్టణ పరిధిలో పర్యటించి ప్రధాని మోడీ చేస్తున్న అభివృద్ధి గురించి, 16 సంవత్సరాలుగా తపన ఫౌండేషన్ ద్వారా గారపాటి చౌదరి చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. జబర్దస్త్ కళాకారులు అదిరే అభి, అప్పారావు, బాబీ, వినోద్ (వినోదిని), ఇమ్మాన్యుయేల్ లు కామెడీ షోతో అలరించారు. సినీ గాయని గాయకులు లాస్య ప్రియ, అరుణ్ కౌండిన్య లు పాడిన పాటలు స్థానికులల్లో ఉత్సాహం నింపాయి. ప్రధాని మోడీ భారతదేశాన్ని అన్ని రంగాల్లో ప్రపంచ దేశాలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నారని ఆయనకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు. మోడీ పాలన,తపన చౌదరి సేవలు పైన పలు ప్రశ్నలు స్థానికులను అడిగి సమాధానం చెప్పిన వారికి బహుమతులు అందజేశారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వీక్షించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కిసాన్ మోచ జిల్లా అధ్యక్షులు కీర్తి రామ్ ప్రసాద్, మండల అధ్యక్షులు కట్ట వీర రాఘవులు, పెరుగు సత్యనారాయణ, వినయ్ వర్మ, నాగ సాయి, షేక్ బాషా,బి. బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# విశ్వకర్మ శిక్షణను పరిశీలించిన బీజేపీ నేతలు



అత్తిలి – ఫిబ్రవరి 11( ప్రభాత వార్త ):ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ట్రైనింగ్ క్యాంప్. తణుకు ఆకుల శ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు నార్ని తాతాజీ ,పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెదమల్లు అవినాష్ కాంత్, బి. నాగరాజు, మణిదీప్ పరిశీలించారు. శిక్షణ తీసుకుంటున్నతాపీ మేస్త్రులను,. టైలరింగ్ శిక్షణ పొందుతున్న వారిని , మహిళలను. కలిసి శిక్షణ వివరాలను వారికి ఇస్తున్న భోజన సదుపాయాలు, ఇతర సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. నరేంద్ర మోడీ 18 రకాల వృత్తులు వారికి కల్పించిన విశ్వకర్మ యోజన ప్రయోజనాలు వివరించారు.

# టీడీపీ లోకి చేరికలు

అత్తిలి – ఫిబ్రవరి 11( ప్రభాత వార్త ):తణుకు మండలం కొమరవరం వైసిపి ఉప సర్పంచ్ గొళ్ళ ప్రసాద్ ,పలువురు వైసీపీ నాయకులు ,యువకులు తెలుగుదేశం పార్టీ లోకి చేరారు. తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ వారికి పార్టీలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలలో యువత భవిష్యత్తును నాశనం చేశాడని అన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఇద్దరు కలిసి ఏర్పాటు చేసే ప్రభుత్వంలో వీరందరికీ న్యాయం జరుగుతుందని నమ్మి తెలుగుదేశం పార్టీలోకి చేయటం జరిగిందన్నారు . గొళ్ళ ప్రసాద్ ఒక యువ నాయకుడిగా అనుచరులతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరడం చాలా సంతోషమని



అన్నారు. ఈ కార్యక్రమంలో తణుకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పితాని మోహన్ ,కొమరవరంహొగ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మాది రెడ్డి శ్రీరామచంద్రమూర్తి,పాల నాగేశ్వరరావు,ముత్యాల వాసు,తోట బుల్లిరాజు,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనసేన లోకి చేరిన యువత

అత్తిలి – ఫిబ్రవరి 11( ప్రభాత వార్త ):తణుకు నియోజవర్గం జనసేన పార్టీ కార్యాలయం లో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు ,సేవా కార్యక్రమాలు నచ్చి పార్టీలోకి తణుకు టౌన్ , ఇరగవరం మండలం ఇరగవరం , ఏలేటిపాడు, పేకేరు,నుండి 100 మంది యువకులు జనసేన పార్టీలోకి చేరారు. వీరికి తణుకు నియోజవర్గం ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఇరగవరం మండలం బూత్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. రానున్న 2024 ఎన్నికల్లో ఏ విధంగా ముందుకు వెళ్ళాలనే దానిపై దిశానిర్దేశం చేశారు. తణుకు టౌన్ అధ్యక్షులు కొమ్మిరెడ్డి శ్రీనివాస్ , ఇరగవరం మండల అధ్యక్షులు ఆకేటి కాశి, తణుకు టౌన్ యూత్ ప్రెసిడెంట్ గరే తులసిరామ్ ,తణుకు నియోజకవర్గం ఐటీ టీం కోఆర్డినేటర్ అకేటి పవన్, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# లయన్స్ జోన్ సోషల్ కార్యక్రమం

అత్తిలి – ఫిబ్రవరి 11( ప్రభాత వార్త ): అత్తిలి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్తికేయ జోన్ సోషల్ కార్యక్రమం జోనల్ చైర్మన్ యాతం రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. అత్తిలి , రేలంగి . పైడిపర్రు , తేతలి , తణుకు మైత్రి , వెలివెన్ను , తణుకు ఉజ్వల క్లబ్ ల ప్రతినిధులు పాల్గొన్నారు. క్లబ్ ల సేవలను గుర్తించి మెమెంటోలు అందచేశారు. క్లబ్ అధ్యక్షుడు సింగులూరి చంద్రశేఖర్ , పట్నాల బాబు , మద్దాల రమణ , దండమూరి వెంకటేశ్వరరావు , సన్నిధి సూర్యనారాయణ గుప్తా , పంజా ప్రసాద్ , వడ్డీ కొండబాబు , తదితరులు పాల్గొన్నారు.



## మద్ది ఆంజనేయస్వామిని దర్శించిన దేవాదాయ శాఖ అధికారులు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామి వారిని ఆదివారం అన్నవరం ఏఈవో, తలుపులమ్మ వారి దేవస్థానం డిప్యూటీ కమిషనర్ పెనుమత్స విశ్వనాథరాజు (శివ) దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి, చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేశారు.

## కరాటేలో పతకాలు సాధించిన జంగారెడ్డిగూడెం విద్యార్థులు




జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : కరాటేలో జంగారెడ్డిగూడెంకు చెందిన విద్యార్థులు పతకాలు సాధించారు. అమలాపురంలో జరిగిన నాల్గవ ఏపీ స్టేట్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో జంగారెడ్డిగూడెంకు చెందిన ఐదుగురు బంగారు, ఇరువురు సిల్వర్, ముగ్గురు బ్రాంజ్ మెడల్స్ సాధించారు.

## 14న సామూహిక అక్షరాభ్యాసాలు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం శ్రీహరిహర సుత అయ్యప్ప స్వామివారి దేవస్థానంలో ఉపాలయమైన జ్ఞాన సరస్వతీ అమ్మవారి సన్నిధిలో ఈ నెల 14న వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ అధ్యక్షుడు తమ్మన వెంకటేశ్వరరావు తెలిపారు. ఆ రోజు ఉదయం 7 గంటల నుంచి అక్షరాభ్యాసాలు జరుగుతాయన్నారు. భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## 16న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16వ తేదిన నిర్వహించతలపెట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఇఫ్టూ జంగారెడ్డిగూడెం డివిజన్ ప్రధాన కార్యదర్శి మంచిలి రాజు కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. ఆదివారం జంగారెడ్డిగూడెం మసీదు సెంటర్‌లో జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంచిలి రాజు మాట్లాడుతూ సార్వత్రిక సమ్మెలో అన్నివర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో తమ్మ సోమలింగ మల్లిఖార్జునరావు, కే.నాగమోహన్‌రావు, దిర్శిపాము చంద్రయ్య, నల్లా వెంకటేశ్వరరావు, మర్రి సుబ్బారావు, కొత్తూరు నాగయ్య, ముప్పిడి రామకృష్ణ, గోతియ్య, చిలక ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిని ప్రాథమిక హక్కుగా మార్చాలి




పెనుమంత్ర, ఫిబ్రవరి–11, ప్రభాతవార్త: భారత రాజ్యాంగంలో ఉన్న పని హక్కును ప్రాథమిక హక్కుగా మార్చాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జె ఎన్ వి గోపాలన్ డిమాండ్ చేశారు. ఆదివారం సిద్ధాంతం గ్రామంలో అంగన్వాడి వర్కర్ల రెండొవ రోజు జిల్లా శిక్షణా తరగతులలో ఆయన ప్రసంగిస్తూ పాలక వర్గాలు శ్రామిక మహిళల ఐక్యతను విచ్ఛిన్నం చేసే దిశగా ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. ఐక్యత పోరాటం లక్ష్యంగా దేశంలో సిఐటియు పని చేస్తున్నదని అన్నారు. దేశంలో ఉన్న 40 కోట్ల మంది కార్మికులను ఏకం చేయడానికి సిఐటియు 1970వ సంవత్సరంలో ఏర్పడిందని తెలిపారు. దేశంలో సుమారు కోటి మంది ఉన్నారని వీరందరి మధ్య సిఐటియు ఐక్యత సాధించే దిశలో కృషి చేస్తుందన్నారు. కార్మిక వర్గాన్ని ప్రాంతం, కుల, మతాల వారీగా చీల్చుతున్న పాలకవర్గాల పట్ల అప్రమత్తంగా ఉండాలని గుర్తు చేశారు. వృత్తిపరమైన సమస్యలు కార్మికులందరికీ ఒకే విధంగా ఉంటాయని తెలిపారు. శ్రామిక మహిళల సమస్యలు భిన్నంగా ఉంటాయని అన్నారు. పని ప్రాంతంలో లైంగిక వేధింపులు, లింగ వివక్ష, అసమాన వేతనాలు, ప్రసూతి సెలవులు వంటి పలు మహిళలను వేధిస్తున్నాయని అన్నారు. పై సమస్యల పరిష్కారానికి సమస్యల పోరాటాలు సిఐటియు నిర్వహిస్తుందని కార్మికలోకం ఐక్యంగా కలిసి రావాలని పిలుపునిచ్చారు. అంగన్వాడి లీడర్ అధ్యక్షుతన జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు కే ఝాన్సీ లక్ష్మి కార్యదర్శి డి కళ్యాణి, సిఐటియు నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు, కప్పల రత్నరాజు, కే పుల్లారావు అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాల కోసమే నిధి సేకరణ...



ఉండి .ఫిబ్రవరి11. ప్రభాత వార్త : ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ చేసే ప్రజా పోరాటాల కోసమే నిధి సేకరణ చేస్తున్నట్లు సిపిఐ భీమవరం ఏరియా కార్యదర్శి కలిసెట్టి వెంకట్రావు తెలిపారు. మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో ఇంటింటికి తిరిగి పేదలు బడుగు బలహీన వర్గాల ప్రజలు నుండి వస్తు ధన రూపంలో విరాళాలను సేకరించారు. గ్రామంలో నెలకొన్న వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రజా సమస్యలు పరిష్కారానికి సిపిఐ నిరంతరం పోరాటాలు చేస్తుందని ప్రజలకు, గ్రామస్తులకు వివరించారు. ఈ సందర్భంగా కలిశెట్టి వెంకట్రావు మాట్లాడుతూ సిపిఐ ఆధ్వర్యంలో అనేక ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేశామని తెలిపారు. సిపిఐ పోరాటాలు ఫలితంగా అనేక సమస్యలు పరిష్కారం అయ్యాయని వివరించారు. భూమికోసం, భూక్తి కోసం పేద ప్రజల వె టి సాకిరి ముక్తి కోసం, అనేక పోరాటాలు చేసిన ఘనత సిపిఐ కి దక్కుతుందని వెల్లడించారు. ప్రజల సహకారంతో ప్రజల అందించే విరాళాలతోనూ ప్రజా కార్యక్రమాలు చేయటం జరుగుతుందని తెలిపారు. నిధి విరాళాలు అందించడంలో ప్రజలందరూ సహకారాలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సన్నపాల శ్రీనివాసు, గొల్లయ్య, రామారావు, రమేష్, దుర్గారావు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ ధరకే జనరిక్ మందులు..

## డి .సి. సి. బి. చైర్మన్ నరసింహ రాజు వెల్లడి...

ఉండి. ఫిబ్రవరి11. ప్రభాత వార్త.: పేదలకు తక్కువ ఖర్చుకి మందుల అందించేందుకు జనరిక్ మందుల షాపులు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ పివిఎల్ నరసింహ రాజు అన్నారు. ఎండగండి కోపరేటివ్ రూరల్ బ్యాంక్ లో జనరిక్ మందుల షాపును ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా మందులు గ్రామస్తులకు అందించి జనరిక్ మందులు వాడాలని సూచించారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఆధ్వర్యంలో ఐదు చోట్ల జనరిక్ మందుల షాపులు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే మూడు చోట్ల ఏర్పాటు జరిగిందన్నారు. మరో రెండు ప్రాంతాలలో త్వరలో ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. సహకార సంఘాలు రైతు సంక్షేమంతో పాటు రైతు ఆరోగ్యానికి కూడా పెద్దపేట వేయాలని ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వ సహకారంతో జనరిక్ మందుల షాపులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. మార్కెట్లో ఎక్కువ ధరకు పలికే మందులు కూడా అతి తక్కువ ధరకే ఇక్కడ లభ్యమవుతాయి అన్నారు. ప్రజలు వీటిని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటే మరింతగా విస్తరించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. ప్రత్యేకంగా ఫార్మసిస్ట్ పర్యవేక్షణలో మందుల షాపు ఉండటం వలన రైతులకు ఇబ్బంది లేకుండా అవసరమైన మందులు అందించేందుకు ఆస్కారం ఏర్పడుతుందన్నారు. ఈ సందర్భంగా డిసిసిబి బ్రాంచ్



ఆధ్వర్యంలో బ్యాంకు ప్రాంగణంలోని ఏర్పాటు చేసిన ఏటీఎం ను ఆయన ప్రారంభించారు. ఖాతాదారులకు ఇది ఎంతో అనువుగా ఉంటుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. ఈ సందర్భంగా బ్యాంకు కార్యదర్శి సిహెచ్ రవికుమార్ మాట్లాడుతూ గతంలో మొబైల్ ఏటిఎం గా దీన్ని వాడే వాళ్ళమని ప్రస్తుతం రైతులకు నిరంతరం అందుబాటులో ఉండే విధంగా బ్యాంకు ప్రాంగణంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జనరిక్ మందులను కూడా ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బ్యాంకు పాలకవర్గానికి చెందిన దాట్ల కామరాజు, పైడి రామారావు, ఖాతాదారులు, రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం హర్షణీయం

పెనుమంత్ర, ఫిబ్రవరి–11, ప్రభాతవార్త: : ఆచంట డైలీ మార్కెట్ నందు జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ బొడ్డు విక్టర్ బాబు దివ్య ఆశీస్సులతో వృద్ధులకు ప్రముఖ సమాజ సేవకులు మదర్ థెరిసా హెల్పింగ్ అసోషియేషన్, వ్యవస్థాపకులు డాక్టర్ సాకా రాజు ఆధ్వర్యంలో మమత స్వచ్ఛంద సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కోరుకొండ జాన్ చేతులు మీదుగా వృద్ధులకు పండ్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సాక రాజు మాట్లాడుతూ దీనుల పట్ల ప్రేమ కరుణ ఆదరణ చూపించడం కోరుకొండ జాన్ ఉదార మనసు కలిగి ఉండడం అభినందనీయం అని అన్నారు. ఇలాంటి వైవిధ్యమైన సేవలు ఎన్నో మరెన్నో పేద ప్రజలకు జాన్ అందించారని అన్నారు. ఎన్నో ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ సమాజంలో విలువలతో కూడిన సేవలందిస్తున్నటువంటి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం



చేశారు. రాబోయే రోజుల్లో సమాజ సేవకులను గుర్తించి సముచిత గౌరవాన్ని అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సరెళ్ల శివాజి పాల్గొన్నారు.

# మోదీ పాలనలో భారతదేశం సురక్షితం

పెనుమంత్ర, ఫిబ్రవరి–11, ప్రభాతవార్త: భారత ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో భారతదేశం సురక్షితంగా ఉందని భారతీయ జనతాపార్టీ మహిళా మోర్చా పశ్చిమ గోదావరి జిల్లా మాజీ అధ్యక్షురాలు బలుసు మాధవీలత అన్నారు. బిజెపి పల్లెకు పోదాం కార్యక్రమం ఆదివారం ఆచంట మండలం భీమలా పురం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భముగా మాధవీలత మాట్లాడుతూ 9 సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం ప్రధానమంత్రి నరేంద్రమోడీ వేలాది రూపాయలు ఖర్చు చేశారని అన్నారు. కేవలం ఇండ్ల కోసమే రూ.18,645 కోట్లు ఖర్చు చేశారని అన్నారు. ఆహార భద్రతలో బాగంగా రాష్ట్రంలో 2.68 కోట్ల మందికి 2023 జనవరి నుండి పూర్తి ఉచితంగా ఆహార ధాన్యాలు పంపిణీ చేశారని అన్నారు. మహిళల కోసం మాతృవందన కార్యక్రమంలో బాగంగా 14 లక్షల 32వేల 329 మంది మాతృమూర్తులకు రూ. 647 కోట్లు నేరుగా వారి ఖాతాలోకి జమ చేసారని తెలిపారు. ఇటువంటి అనేక మంచి కార్యక్రమాలు



చేపడుతున్నా భారతీయ జనతాపార్టీ నీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ను మరలా గెలిపించి ఆశీర్వదించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలలో ఆచంట అసెంబ్లీ బిజెపి కో– కన్వీనర్ కొత్త నాగభూషణం (పనస పండు), మండల మహిళ మోర్చా అధ్యక్షురాలు గుబ్బల బేబి, ఉప్పలపాటి శ్రీదేవి, గుబ్బల రామకృష్ణ, చల్లా సుబ్బలాల్ (శివ), కొత్త బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## భీమవరం హాస్పిటల్స్ లో విజయవాడ రమేష్ హాస్పిటల్స్ గుండె వైద్య సేవలు ప్రారంభం

భీమవరం,ఫిబ్రవరి11 ప్రభాతవార్త భీమవరంలో ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్(విజయవాడ) భీమవరం హాస్పిటల్స్ సంయుక్తంగాజిల్లా వాసులకు పూర్తి స్థాలుపై గుండె వైద్య సేవలు అందిస్తున్నట్టు అస్టర్ రమేష్, భీమవరం హాస్పిటల్స్ యాజమాన్యం ప్రకటించించింది. ఈమేరకు సెంటర్ ఫర్ కార్డియాక్ సైన్సెస్ ను ఆదివారం ప్రారంభించారు. భీమవరం హాస్పిటల్స్ ప్రాంగణంలో గుండె వైద్య విభాగంను ప్రముఖ వైద్యులు, మాజీ శాసన సభ్యుడుడాక్టర్ సత్యనారాయణ మూర్తి(బాబ్జి ) చేతుల మీదుగా ప్రారంభమైంది.



డాక్టర్ బాబ్జి మాట్లాడుతూ గుండి వైద్యంలో 35 సంవత్సరములుగా ఎంతో పేరెన్నికగన్న రమేష్ హాస్పిటల్స్ ప్రజలకు వైద్య సేవలందించడానికి ముందుకు వచ్చినందుకు రెండు హాస్పిటల్స్ యాజమాన్యాలను అభినందించారు. రమేష్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పోతినేని రమేష్ బాబు మాట్లాడుతూ గుండె జబ్బులలో వైద్యం అత్యవసరంగా అందవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రతి క్షణం ఎంతో అమూల్యమైనదని ఆలస్యం ప్రాణాంతకం కావచ్చని దీనిని దృష్టిలో ఉంచుకుని సువిశాల ప్రాంగణంలో, అత్యున్నత ప్రమాణాలతో వైద్యం అందిస్తున్న భీమవరం హాస్పిటల్స్ నందు పూర్తిస్థాయి గుండె వైద్య సేవలు లభ్యమయ్యేల ఏర్పాట్లు చేశామన్నారు . ఇద్దరు కార్డియాలజిస్టులు, ముగ్గురు క్లినికల్ కార్డియాలజిస్టుల వైద్య బృందంతో యాంజియోగ్రామ్, స్టెంట్ యాంజీయోప్లాస్టి, పేస్ మేకర్,హార్ట్ ఎటాక్ మరియు అన్ని గుండె సమస్యలకు అత్యవసర వైద్యం అందించే విధంగా ఇక్కడ ఏర్పాట్లు చేశామన్నారు. భీమవరం హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణంరాజు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు అన్ని రకముల స్పెషాలిటీ , సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను ఒకే గొడుగు క్రింద అందించే ప్రయత్నంలో భాగంగా గుండె వైద్యాన్ని ఆ రంగంలో అపారమైన అనుభవం కలిగిన రమేష్ హాస్పిటల్స్ భాగస్వామ్యంతో నెలకొల్పామని 24 గంటలూ నిపుణులైన గుండె వైద్య బృందంతో అధునాతన వైద్య పరికరాలతో సేవలందిస్తామని తెలియచేసారు. భీమవరం హాస్పిటల్స్ ఎక్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ గోపాల రాజు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు గుండె వైద్య సేవలు అందించడానికి ముందుకు వచ్చిన డాక్టర్. పోతినేని రమేష్ బాబును అభినందిస్తూ ఈ రెండు వైద్య సంస్థల అపారమైన అనుభవం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్డియాలజిస్టులు డాక్టర్ మహేష్, డాక్టర్ జి.వి. సత్యనారాయణ రాజు, రమేష్ హాస్పిటల్స్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ పావులూరి శ్రీనివాస రావు, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాయపాటి మమత,బిజినెస్ డెవలప్మెంట్ హెడ్ డాక్టర్ కార్తీక్ చౌదరి,పట్టణ ప్రముఖులు, డాక్టర్లు పాల్గొన్నారు.

## బలమైన ఉద్యమ నిర్మాణానికై మూడు విప్లవ పార్టీల ఐక్యత!

వేలేరుపాడు, ఫిబ్రవరి 11 ప్రభాత వార్త : సిపిఐ ఎంఎల్ వేలేరుపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో వేలేరుపాడు మండలం కోయమాధవరంలో మేడిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ కట్టం రాంబాబు అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా రాష్ట్ర నాయకులు ఎస్కే గౌస్ మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా,పీసీసీ సిపిఐ ఎంఎల్, సిపిఐ ఎంఎల్ రెవల్యూషనరీ ఇన్సియేటివ్ 3 విప్లవ పార్టీలు ఐక్యమై సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా గా ఏర్పడి జాతీయ యూనిటీ మహాసభలు మార్చి 3,4,5 తేదీలలో జరగనున్నాయి. ఖమ్మం లో జరిగే భారీ ప్రదర్శన బహిరంగ సభకు అత్యధికంగా పార్టీ శ్రేణులు



పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా నాయకులు సిరికొండ రామారావు మాట్లాడుతూ మూడు వ్యవసాయ నల్ల చట్టాల రద్దు పై మోదీ లిఖిత పూర్వక హామీని ఎం ఎస్ పి చట్టం అమలు చేయాలని 44 లేబర్ కోడ్ ల రద్దుకు వ్యతిరేకంగాకార్మిక కర్షక ఉద్యోగ అన్ని వర్గాల ప్రజలు భారతదేశ గ్రామీణ బందులో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో మేడేపల్లి ఎంపీటీసీ తురుం తమ్మయ్య పార్టీ గ్రామ కమిటీ నాయకులు రాజారావు కుంజరామయ్య కొండ పిచ్చయ్య తుర్రం రామ్మూర్తి తుర్రం వెంకటేష్ కుంజా ప్రసాద్ కట్టం కన్నయ్య ముట్టు ధర్మయ్య పాతపాట స్వామి కొట్టే రాజు కారం భాస్కర్ పాయం లక్ష్మణరావు కుంజా దూలయ్య కుంజ మల్లయ్య కట్నం సత్తిరాజు మీడియం ధర్మయ్య కట్టం పోతయ్య కట్నం కన్నయ్య కొరివి వీరయ్య తుర్రం గోపి మందోటి సత్యనారాయణ ఏ సూరిచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు

## జనం లోకి టిడిపి– జనసేన

వీరవాసరం, ప్రభాత వార్త, ఫిబ్రవరి 11: వీరవాసరం గ్రామంలో తెలుగు దేశం జనసేన పార్టీల ఉమ్మడి మేనిఫెస్టో తో జనంలోకి కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక పెద్దపేట, బొంతువారివీధి, బొక్కావారి వీధి లలో నాయకులు ఇంటింటికి తిరిగి మేనిఫెస్టో లోని అంశాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టే కార్యక్రమాల గురించి ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షుడు జవ్వాది బాలాజీ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొల్లేపర శ్రీనివాసు, జిల్లా రైతు ప్రధాన కార్యదర్శి తమ్మినీడి నాగేశ్వరరావు, భీమవరం తెలుగు యువత కౌరు శివకృష్ణ, హరిబాబు, దొడ్డి శ్రీనివాస్, కరింశెట్టి సూరిబాబు, కనకారావు, భూషణం, బొక్కా సత్యనారాయణ, గోపాల రాజు, తెలుగు దేశం జనసేన పార్టీల నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ముత్యాలపల్లి గ్రామంలో శంఖారావం విజయవంతం కావాలని కోరుతూ ర్యాలీ

మొగల్తూరు ఫిబ్రవరి 11 ప్రభాతవార్త : జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రవేశపెట్టిన శంఖారావం కార్యక్రమాన్ని మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు కలిసి శంఖారావం విజయవంతం కావాలని కోరుతూ గ్రామములో ప్రత్యేక పూజలు నిర్వహించారు ముందుగా ఎన్టీరామా రావు విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం గ్రామంలో ర్యాలీగా వెళ్లి ప్రజలకు అనువాదం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమంతో మళ్లీ ప్రజల్లోకి టీడీపీ జాతీయ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ రోజు 11 నుంచి నారా లోకేష్ కార్యక్రమం కార్యకర్తలుప్రజలతో మమేకం కానున్న నారా లోకేష్ పాదయాత్రలో కవర్ చేయని ప్రాంతాల్లో పర్యటనకు శంఖారావం 120 అసెంబ్లీ నియోజకవర్గాల్లో శంఖారావం



పేరుతో పర్యటన ప్రతిరోజు 3 నియోజకవర్గాల్లో పర్యటించనున్న లోకేష్ శ్రీకాకుళంలోని ఇచ్ఛాపురం నుంచి ప్రారంభం కానున్న శంఖారావం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైసీపీ నాయకుల అరాచకాలను ఎండగడుతూ లోకేష్ శంఖారావం ప్రారంభమైందని అన్నారు ఈ కార్యక్రమంతో అధికార పార్టీ అడ్రస్ గల్లంతని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కొప్పాడి రవీంద్రనాథ్ ఠాగూర్ రాష్ట్ర జోగి వెంకట రాధా కృష్ణ వాతాడ ఉమా కొల్లు పెద్దిరాజు రామకృష్ణ కొల్లాటి పెంటయ్య దొంగ శ్రీను అడ్డాల సూరిబాబు కౌరు నాగేశ్వరరావు కొల్లాటి బుల్లబ్బాయి కొల్లాటి బాలరాజు నాగిడి రాంబాబు నరసాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమం



లింగపాలెం – ప్రభాతవార్త : బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పల్లెకు పోదాం పల్లె కు పోదాం కార్యక్రమంలో భాగంగా లింగపాలెం గ్రామంలో 251 బూత్ నెంబర్లులో 11 మంది తో ఉన్న కమిటీసభ్యులను వెరిఫికేషన్ చేయడమైనది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ ఏలూరు పార్లమెంటు ఇంచార్జ్, బొండాడ నరేంద్ర ప్రకాష్ గారు ఏలూరు జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు, చౌటుపల్లి విక్రమ్ కిషోర్ గారు, రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు ఆర్ఎస్ఎస్ చక్రధరరావు గారు లింగపాలెం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కుర్ర వెంకట సుబ్రహ్మణ్యేశ్వర వరప్రసాద్, లింగపాలెం మండల భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి%ూ,ు%, నాగేశ్వరావు, లింగపాలెం మండలం కిసాన్ మోర్చా అధ్యక్షులు తాతిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు,

## వేలేరుపాడులో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి తపన చౌదరి పర్యటన

వేలేరుపాడు:ఫిబ్రవరి 11 ప్రభాత వార్త : బీజేపీ పల్లె నిద్రలో భాగంగా తపన ఫౌండేషన్,బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి వేలేరుపాడు మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. మండలంలోని భూదేవిపేట గ్రామంలో ఉన్న చాముండేశ్వరి ఆలయం మరియు శివాలయం ఆలయాలను సందర్శించినారు. ఆలయాల అభివృద్ధి కి తపన ఫౌండేషన్ తరుపున సహరిస్తామని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం హిందూ దేవాలయాల అభివృద్ధి కి పెద్ద పీఠ వేయడం జరిగింది అని అన్నారు. మండలంలోని సీనియర్ పాత్రికేయులు అయినా తుమ్మల నాగేశ్వరావు ను మాచర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కలిసి వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బీజేపీ మండల అధ్యక్షులు అయినా ములకలపల్లి నరసింహరావు గ్రామం అయినా రుద్రంకోట గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశాన్ని ప్రగతి పదంలో నడుపుతున్న వ్యక్తి మోడీ అని కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు వివరించారు. పోలవరం ప్రాజెక్ట్ ఖర్చు మొత్తం కేంద్ర ప్రభుత్వమే భరిస్తున్నది అని అన్నారు. నిర్వాసితుల సమస్యలను కేంద్రం ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తాన్నని తెలపడం జరిగింది. అదేవిదంగా



పోలవరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ ప్రభావం వలన నీరు కలుషితం అవుతున్నది అని ప్రతి రోజు నీళ్లు కొనుక్కొని త్రాగడం జరుగుతుంది అని గ్రామస్థులు చెప్పడంతో తపన ఫౌండేషన్ తరుపున వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేస్తామని అన్నారు. 2024 లో జరిగే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి అని అన్నారు. ఇ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జట్ల రాంబాబు, బీజేపీ ఎస్టీ మోర్చా మొడియం శ్రీనివాస్, తపన ఫౌండేషన్ సభ్యులు కుంజా వెంకట నర్సయ్య, బోద్దుల శివరాం, సారే బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

# బైక్ పై నుండి జారిపడి మహిళ మృతి

జీలుగుమిల్లి, ఫిబ్రవరి–11, ప్రభాతవార్త: బైక్ పై నుండి జారిపడి మహిళ మృతి చెందిన సంఘటన మండలంలో గంపలగూడెం వద్ద ఆదివారం చోటుచేసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట దొంతికుంటకు చెందిన పచ్చి నీల రాజా అతని భార్య జ్యోతి జంగారెడ్డిగూడెం నుండి అశ్వరావుపేటకు బైక్ పై వస్తున్నారు. మీరు మండలంలోని గంపలగూడెం వద్దకు వచ్చే సరికి జ్యోతి బైక్ నుండి కిందకు జారి పడిపోయింది. దీంతో ఆమెకు తలకు బలమైన గాయం అయ్యింది. సమాచారం అందుకున్న 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరే సరికి జ్యోతి అక్కడికక్కడే మృతి చెందింది.



## ఏపీ కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా సోడా దాసి గంగయ్య

ఉండి. ఫిబ్రవరి11 ప్రభాత వార్త : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా కాళ్ల మండలానికి చెందిన సోడా దాసి గంగయ్య నియామకం అయ్యారు. ఈ మేరకు గంగయ్య ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఏఐసిసి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో మాజీ పిసిసి గిడుగు రుద్దరాజు మాజీ ఎం.పీ. కనుమూరి బాపిరాజు ,ఉండి నియోజకవర్గ ఇన్చార్జ్ గోపాలకృష్ణరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకర పద్మశ్రీ ,మర్నీడు బాబ్జి, సూచనల మేరకు అధికారం ప్రతినిధిగా ఎంపిక కావటం తనకు ఎంత ఆనందంగా ఉందని గంగయ్య తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ పటిష్టతకు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికలకు అధికార ప్రతిపక్ష పార్టీలకు కాంగ్రెస్ పార్టీ ధీటుగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజులు కాంగ్రెస్ ఏపీలో షర్మిల రెడ్డి సారధ్యంలో అధికారం చేపట్టడం ఖాయమని తెలిపారు.



## పండిట్ దిన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి

చింతలపూడి ప్రభాతవార్త ఫిబ్రవరి 11.... భారతీయ జనతా పార్టీ టౌన్ ఆఫీస్ లో భారతీయ జనతా పార్టీ సిద్ధాంతకర్త, జన సంఘం జాతీయ అధ్యక్షులు, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా ఆ మహానీయడని స్మరించుకుంటూ ఇదే మా ఘన నివాళి ఈ కార్యక్రమానికి హాజరైన నరేంద్ర ప్రకాష్ గారు, ఏలూరు జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్. కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు ఆర్ఎస్ఎస్ చక్రధరరావు గారు చింతలపూడి టౌన్ అధ్యక్షులు సింగం ప్రసాద్ రూరల్ అధ్యక్షులు శ్రీనివాసరావు, స్టేట్ కౌన్సిల్ సభ్యులు తోట నారాయణరావు, స్వచ్ఛభారత్ జిల్లా కో కన్వీనర్ దూదిగంమోహన్ రావు మహిళా కోశాధికారి కొత్తపల్లి విజయ కుమారి, చింతలపూడి రూరల్ ప్రధాన కార్యదర్శి పొదిలి రఘురాం, తిమ్మిరెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ గంగవల్లిశ్యామ్ శేఖర్ లింగపాలెం మండలం బిజెపి అధ్యక్షులు కుర్ర వెంకట సుబ్రహ్మణ్యేశ్వర వరప్రసాద్, తపన ఫౌండేషన్ ప్రతినిధులు ఇతర నాయకులు పాల్గొన్నారు.



## కవిటం లో ఘనంగా అతి రుద్ర మహాయాగం ప్రారంభం

పోడూరు, ఫిబ్రవరి 11, ప్రభాత వార్త :మండలం లోని నెలమూరు కు చెందిన ఉమా రామలింగేశ్వర వేద పాఠశాల, శర్వాణి స్కూల్ ఆధ్వర్యంలో కవిటంలో ఆదివారం అతి రుద్ర మహాయాగం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జంద్యాల శ్రీనివాసశర్మచే గోమాత, మంగళ వాయిద్యాలు, వేద మంత్రాలతో గ్రామ ప్రదక్షిణ చేశారు. గణపతి పూజ, హెూమం తదితర పూజాధికార్యక్రవ మాలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు, భాజాపా జాతీయ నాయకులు రఘురాం పూజల్లో పాల్గొన్నారు. కర్రి శ్రీనివాసరెడ్డి, జి.రామకనకరెడ్డి, ఎం.కాశీవిశ్వనాథరెడ్డి, సత్తి రామచంద్రారెడ్డి తదితరులు ఏర్పాట్లను. పర్యవేక్షించారు.




# కమ్మని కాఫీ కలల వ్యాపారం

వ్యాపారం యువతరం జపిస్తోన్న మంత్రం ఈమెదీ అదే కల. దాన్ని నెరవేర్చుకోవడానికి 'కెఫే'ని ఎంచుకుంది. స్థానిక, విదేశీ సంస్థలతో పోటీపడుతూ నెలకు లక్షల్లో ఆర్జించే స్థాయికి ఎదిగింది. కస్తాల దివ్య! ఈ 21 ఏళ్లమ్మాయి ప్రయాణమిది!

అమ్మానాన్నలది వ్యాపార నేపథ్యం. వాళ్లని చూసే దివ్యకీ వ్యాపారంపై ఆసక్తి కలిగింది. వీళ్లది హైదరాబాద్. చదువుతున్నప్పుడే ఏం చేస్తే బాగుంటుందని ఆలోచించేది. ఐబిఎస్‌లో బిబిఎ చేసిన తను మాస్టర్స్ కోసం యూకె వెళ్లింది. అప్పటికే 'కెఫే' ప్రారంభించాలనుకుంటున్న తనకు అది ఎలా ఉండాలన్న స్పష్టత అక్కడే వచ్చింది.




'కాఫీ ప్రతి ఒక్కరి జీవితంలో భాగం. తాగామని అనిపించడం వేరు. ఆస్వాదించడం వేరు. నేను రెండో అనుభూతి కలినపంచాలనుకున్నా. అందుకే 'టేక్ అవే' విధానానికి ప్రాధాన్యమిచ్చా. పేరు దగ్గర్నుంచి.. ఏమేం అందించాలన్న దానపై సొంతంగా పరిశోధన చేశా. పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టాలని అనుకోలేదు. అందుకే ఎక్కడ పెట్టాలన్న దానిపై చాలా వెదికా. చివరికి ఐబిఎస్ క్యాంపస్‌లో 9 నెలల క్రితం 'హికే కేఫ్' తొలి అవుట్‌లెట్ ప్రారంభించా. అందుబాటు ధర, మార్కెట్‌లో దొరికే బ్రాండ్ తరహా రుచి ఈ రెంటికి ప్రాధాన్యమిచ్చా. నేను చదివిన కాలేజీనే కాబట్టి, జూనియర్లు, స్నేహితుల సాయం తీసుకోవడం.. కాలేజ్ క్లబ్స్‌లో పోస్టర్లు పెట్టడం ద్వారా మార్కెటింగ్ చేయించుకున్నా అంటోన్న దివ్య మరో మూడు నెలల్లోనే నగరంలో మరో అవుట్‌లెట్ ప్రారంభించింది.



## చెలి చిట్కా

ఒక చెమ్చా బైకార్బొనెట్ పొడిపి మరోచెమ్చా సర్ఫ్ పొడిని పావు లీటరు నీటిలో కరిగించుకొని ఆ ద్రవంలో వజ్రాల్ని ముంచి మెత్తని బ్రిజిల్స్ వున్న పాత బ్రష్‌లతో శుభ్రం చేసుకోవచ్చు. అలా శుభ్రపరచిని ఆభరణాల్ని ఎండలో వుంచకుండా కాటన్ క్లాత్‌లో తుడవాలి.

# అరుదైన స్టాంపుల సేకరణ చేస్తూ..

**రామాయణమంతా రామయ్య గొప్పతనం చెబితే.. సుందరకాండ మాత్రం హనుమ సాహసాల్ని వివరిస్తుంది. సంకల్పం ఉంటే సాగరాలనే జయించ వచ్చని చెబుతుంది. సుందర కాండపై ఇష్టంతో రామాయణాన్ని ప్రేమించి అరుదైన స్టాంపుల సేకరణ మొదలుపెట్టారు కర్ణాటకకు చెందిన శ్రీదేవి. వీటిని ప్రస్తుతం బెంగళూరులో ప్రదర్శిస్తున్న సందర్భంగా ఆ విశేషాలని పంచుకున్నారిలా..**

రామాయణాన్ని అమ్మ నోట వినడం అంటే మహా ఇష్టం. అందులోనూ సుందరకాండ చెబుతుంటే మైమరిచి వినేదాన్ని. తను చనిపోయినా.. ఆ లోటు లేకుండా చేశాయీ స్టాంపులు. అందుకే 20 ఏళ్లుగా వాటినీ ప్రేమించడం మొదలుపెట్టా. చాలామంది రామాయణాన్ని భారతీయ ఇతిహాసాలకే పరిమితం చేస్తారు. కానీ కెనడా, ఇండోనేషియా, మలేసియా, ఫిలిప్పీన్ దేశాల సంస్కృతిలోనూ రామాయణ పాత్రలని పూజిస్తారు. గౌరవిస్తారు. 2004లో మా మేనకోడల్ని పలకరించడానికని కెనడా వెళ్లా. అక్కడ లంకలో బందీ అయిన సీతను హనుమ కలిసిన సందర్భానినన ఓ స్టాంపుగా ముద్రించారు. ఆశ్చర్యపోయాను! చెడుపై మంచి విజయానికి గుర్తుగా కెనడా ప్రభుత్వం ఆ స్టాంపులను ముద్రించిందట. అది కూడా అచ్చంగా భారతీయశైలిలో ఉండటం చూసి ముచ్చటేసింది. వెంటనే అక్కడి పోస్టాఫీసులో రూ.5 నుంచి రూ. 20 వేల విలువైన స్టాంపులను కొన్నా. అలా నా 45వ ఏట నుంచీ స్టాంపుల సేకరణ మొదలు పెట్టా.

**రామాకిన్ వారి పాఠ్యాంశం...** ఇండోనేసియా సంప్రదాయ నృత్యాలు, నాటకాల్లో.. రామాయణానినన కథాంశంగా ప్రదర్శిస్తుంటారు. థాయ్‌లాండ్ జాతీయ పురాణ పుస్తకంగా రామాకిన్ (రామాయణం)ను నేటికీ పాఠ్యపుస్తకాల్లో భోధిస్తుంటారు. ఇలాంటి పుస్తకాలను ఆన్‌లైన్‌లో సేకరించి, వాటిల్లోని చిత్రాలనూ స్టాంపుల సేకరణలో ఉంచా. మరికాస్త వెనక్కి వెళ్లి.. స్వాతంత్ర్యానికి పూర్వి రాచరిక పాలనలోని స్టాంపులూ సేకరించా. రాజస్థాన్‌లోని హనుమగఢ్‌లో గ్రామాలన్నీ తిరిగి హనుమాన్ ఉన్న స్టాంపులను సేకరించా ఇప్పటివరకూ నా వద్ద రూ.5ల నుంచి వేల రూపాయల విలువైన స్టాంపులున్నాయి. ఏ దేశంలో వీటిని వేలం వేసినా కొంటూ ఉంటా. వీటికోసం ప్రతినెల రూ.10వేల వరకూ ఖర్చు చేస్తుంటా. మరో పక్క నాణేలూ సేకరిసునతన్నా. తాజాగా మలేసియా ప్రభుత్వం ముద్రించిన రూ.10 నాణేన్ని రూ12 వేలకు కొన్నా.

**అమ్మ గుర్తుగా...** మా అమ్మ చనిపోయినప్పుడు ఏడుపురాలేదు. ఎందుకంటే ఆమె ఇచ్చిన స్ఫూర్తి నాకు స్టాంపుల రూపంలో కనిపిస్తూనే ఉంది. అశోకవనంలో ఉన్న సీత స్టాంప్‌ని చూస్తే.. ఎంతటి కష్టంలోనైనా విశ్వాసాన్ని కోల్పోని అమ్మే గుర్తుకు వస్తుంది. నేటికీ సంస్కృతులు, సంప్రదాయాలు పాటించే ఏ దేశమైనా రామాయణాన్ని ఓ జీవన సారంగా అనుసరిసూనతనే ఉంది. అలాంటి రామాయణాన్ని స్టాంపుల ద్వారా ప్రచారం చేయటమే నా ఆశయం. ఇప్పటివరకూ దాదాపు 12 వేలకు పైగా స్టాంపులు ప్రదర్శనకు ఉంచా. కేంద్ర తపాలా కార్యాలయం ఇస్కాన్ వంటి సంస్థలూ గౌరవ సభ్యురాలిగా నన్ను గుర్తించడం సంతోషంగా అనిపిస్తోంది.







# ఒత్తిడికి రెండు నిమిషాల వ్యాయామం



ఒత్తిడి మనకు పెద్దగా పరిచయం అక్కర్లేని పేరు. నిద్రలేమి, నెలసరి సమస్యలు.. ఇలా దీనికి కారణాలు బోలెడు. కాబట్టి ఓ రెండు నిమిషాలు ఇలా చేస్తే అది కాస్తా మటు మాయం.

కళ్లు మూసుకొని దీర్ఘశ్వాస తీసుకొని వీలైనంత సేపు అలా పట్టి ఉంచండి. తర్వాత నెమ్మదిగా వదలాలి. ఈ ప్రక్రియలో ధ్యాసంతా పొట్ట మీదే ఉంచాలి. ఇలా రెండు నిమిషాలు చేస్తే చాలు. ఈ వ్యాయామం నాడీవ్యవస్థను నెమ్మదింపజేసి.. ఒత్తిడిని దూరం చేస్తుంది.

◆ చిన్న చిన్న వార్మప్‌లు.. నడుముపై చేతులు ఉంచి వెనక్కి వాలడం, జాగింగ్, స్ట్రెచింగ్ వంటివీ చేయొచ్చు. వేగంగా కొద్దిసేపు నడిచినా ఫలితం కనిపిస్తుంది. ◆. నేల మీద కాళ్లు ముడుచుకొని కూర్చోవాలి. కళ్లు మూసి, మీరు ప్రేమించే వాళ్లనో.. మీకు ఆనందాన్నిచ్చే సందర్భాన్నో గుర్తు తెచ్చుకోండి. మనసు ఇతర అంశాల మీదకి మళ్లి ఆందోళన దూరం అవుతుంది. మనసు లగ్నం కావట్లేదనిపిస్తే ఎదురుగా ఉన్న వస్తువుని తదేకంగా చూడండి. కళ్లు మూసి మరోసారి ప్రయత్నించండి. మనసు తేలిక పడుతుంది. ◆. ఇతరులతో పోలిస్తే మీరు ఏ అంశాల్లో మెరుగ్గా ఉన్నారో ఆలోచించుకోండి. కనీసం మూడు అంశాలను ఎతుక్కున్నా చాలు. జీవితం మీద సానుకూల భావన ఏర్పడుతుంది. ఇదీ ఒత్తిడిని తగ్గించే మార్గమే. పోనీ.. మంచి జోక్‌ని గుర్తుతెచ్చుకోండి. లేదా చదవండి.. నవ్వు ఎండార్ఫిన్లను విడుదల చేసి, ఒత్తిడిని దూరం చేస్తుంది.

◆ మొక్కల మధ్యకు వెళ్లండి. ఆ పూల సువాసనలు చూడండి. ఆ అవకాశం లేకపోతే ఆరోమా ఆయిల్‌ని వాసన చూడటమో.. సెంటెడ్ క్యాండిల్‌ని వెలిగించడమో చేసినా చాలు. ఇవి మనసును తేలికపరిచి ఒత్తిడిని తగ్గిస్తాయి.

# సిరిమువ్వల సందడితో..



వర్ణభరితమైన వస్త్రంతో తయారు చేసిన కల్హాపూరి పాదరక్షలకు అదనపు హంగులద్దుతున్నారు డిజైనర్లు. వెండి లాకెట్లకు చివర్లలో మువ్వలద్ది మరీ.. కొత్త సోగసులిస్తున్నారు. వీటిని ధరించిన పాదాల అందం రెట్టింపు అవుతుంటే వేసే ప్రతి అడుగూ.. ఉత్సాహం మోసుకొస్తుంది. ఈ సిరిమువ్వల చప్పుడు మీ మనసునూ, దోచేయడం ఖాయం.



# ఇంటి పనులు చేసి పెట్టే సంస్థలు

**పండుగలకు, వేడుకలకు ఇల్లు శుభ్రం చేయటం, పిండి వంటలు.. ఇలా ఎన్నో పనులుంటాయి. అన్ని పనులూ మనమే చేసుకునేంత సమయం, ఓపిక ఉండకపోవచ్చు. ఇక ఉద్యోగినుల గురించి చెప్పక్కరలేదు. కానీ ఇప్పుడు ఆ పనులన్నింటినీ సులువుగా చేసిపెట్టే ఆన్‌లైన్ సేవా సంస్థలూ బోలెడు వచ్చేశాయి.**



- ఇంటి మొత్తాన్ని డీప్‌క్లీన్ చేయాలంటే కొంచెం కష్టమే. కొందరిని డస్ట్ అలర్జీ వంటి సమస్యలూ వేధిస్తాయి. ఈ ఇబ్బంది లేకుండా 'నో బ్రోకర్', 'అర్బన్ కంపెనీ, 'సఫాయివాలే', క్వాలిటీ వంటి ఆన్‌లైన్ సర్వీసులని బుక్ చేసుకుంటే వారే వచ్చి వంటగది, బాత్‌రూమ్‌లు, బాల్కనీలు లేదా ఇల్లంతా అయినా సరే శుభ్రం చేసేస్తారు. శ్రమ తగ్గుతుంది. పండగ సమయాన్ని పిల్లలతో కలిసి ఆనందించొచ్చు.
- పండగంటే బంధువుల రాక తప్పనసరి.. వాళ్లు వచ్చే సమయానికి ఇంట్లో ఫ్యాన్లు, ఫ్రిజ్‌లు, సోఫాలు, ఏసిలు రిపేర్ అయి ఉంటే బాగుంటుందా? ఆ సమయానికి ఇబ్బంది పడకూడదంటే.. 'హెల్పర్, మిస్టర్ రైట్ వంటి ఆన్‌లైన్ యాప్స్‌లో సర్వీస్ బుక్ చేసుకోవచ్చు. పండగకి ఇంటికి కొత్త పెయింటింగ్ వేయించాలంటే 'పెయింట్ మై వాల్స్', 'నిపాన్ పెయింట్స్', 'డెక్కన్ క్లాప్' వంటి సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. ఇంట్లో చెదలవల్ల ఇబ్బంది పడుతుంటే హాయ్‌కేర్,రెంటోకిల్, జిమ్‌బర్ వంటి పెస్ట్ కంట్రోల్ సర్వీసులని ఆశ్రయించవచ్చు.
- . ఈ సమయంలో ప్రత్యేకంగా కనిపించాలనుకుంటే, పెడిక్యూర్, మానిక్యూర్, ఫేషియల్, స్పా, హెయిర్ కట్ వంటి సేవలను అందించే 'యస్ మేడమ్', మేక్ ఓ, గ్లామెరా వంటి యాప్‌లు ఎన్నో అదుబాటులో ఉన్నాయి. అలానే బాల్కనీని అందంగా తయారుచేసే ఆన్‌లైన్ సంస్థలూ అనేకం ఉన్నాయి. కావాలనుకుంటే ఆన్‌లైన్లో వెతికేయండి.

# మూడు పదులు దాటాయా !



మూడు పదుల్లోకి అడుగుపెడితే చాలు.. చాలామంది మహిళలకు జీవితంపై బోలెడు సందేహాలూ, భయాలూ మొదలవుతుంటాయి. అయితే, తమని తాము తెలుసుకోవడానికీ, భవిష్యత్తు ప్రయాణాన్ని మరింత ఆనందంగా గడపడానికీ ఇదే మంచి సమయం అంటారు మానసిక నిపుణులు.

**మిమ్మల్ని మీరు ప్రేమించుకోండి:** 30లోకి వచ్చారో లేదో జీవితమంతా చూసేశామన్నంత నిరాశ కొందరిలో కనిపిస్తుంది. బరువు పెరగడం, వయసుతో పాటు వచ్చే హార్మోన్ల సమస్యలు, ఇతరత్రా ఆసక్తులను కోల్పోవడం వంటివెన్నో దీనికి కారణం. అలాగని ఇతరులూ అదే దృష్టితో చూస్తున్నారని అనుకోవద్దు. భవిష్యత్తు సంతోషంగా సాగిపోవాలంటే..మిమ్మల్ని మీరు ప్రేమించుకోవాలి. అందుకు ఇదే మంచి సమయం మరి.

**అభిరుచులు అలవరుచుకోండి :** యవ్వనంలో ఏదో సాధించాలన్న తపన. కారణాలేవైనా.. అప్పుడది చేయలేకపోయి ఉండొచ్చు. మూడు పదులు దాటేసరికి వ్యక్తిగతంగానే కాదు, వృత్తినైపుణ్యంలోనూ మంచి స్థాయిలోనే ఉంటాం. కాబట్టి.. తీరిక చేసుకుని మరీ మీదైన అభిరుచిని పెంచుకోవడానికి ప్రయత్నించండి. సంగీతం వినడం, నేర్చుకోవడం, పుస్తకం చదవడం, రాయడం.. ఏదైనా కావొచ్చు. లేదంటే ఒకప్పుడెప్పుడో మిమ్మల్ని ఆకట్టుకునన అంశాలేవైనా ఉంటే వాటిపై పట్టు చేజిక్కించుకుంటే మానసిక సంతృప్తి మిగులుతుంది.

**ఆరోగ్యమూ ముఖ్యమే:** భవిష్యత్తులో ఎముకలు గుల్లబారకుండా కాల్షియంతో గట్టిపడేలా చేయా ల్సిందీ ఇప్పుడే కాబట్టి ఆరునెలలు లేదా ఏడాదికో వైద్య పరీక్షలు చేయించుకోండి. ఏ మాత్రం అనుమానం వచ్చినా నిర్ధరించుకోండి. బరువు మీద ఓ కన్నేసి ఉంచండి. వ్యాయామం మీద దృష్టిపెట్టండి.

# చేతులు కాలవిక !

కూర, చారు లాంటివి ఏం చేస్తున్నా.. మధ్యమధ్యలో కలియతిప్పడం తప్పనిసరి. లేదంటే.. అడుగంటుతుంది. అలా కలియబెట్టడానికి మూత తీసినప్పుడు.. దాన్ని మరో పాత్ర మీద పెడితే జిడ్డు అంటుతుంది. మరో చేత్తో పట్టుకుందామంటే సౌఖ్యంగా ఉండదు. ఈ ఇబ్బందిని తొలగించడానికి వచ్చిందే మల్టీ ఫంక్షనల్ లిడ్



హోల్డర్. ఈ స్టాండ్‌లో మూత, గరిటె రెండూ పెట్టేయొచ్చు. బాగుంది కదూ.. నచ్చితే మీరూ

# ఉల్లిపొట్టుతోఆరోగ్యం..

**ఇంట్లోవంటచేసేటప్పుడుకచ్చితంగా ఉల్లిపాయ వేయాల్సిందే. తర్వాత వాటి పొట్టుని పారేస్తాం. కానీ దాంతో ఇతరత్రా ఆరోగ్య ప్రయోజనాలూ ఉన్నాయి. అవేంటో చూసేద్దాం.**

◆ కొన్ని సార్లు అలర్జీల కారణంగా పాదాలు దురద పెడుతుంటాయి. అలాంటప్పుడు ఉల్లి, వెల్లుల్లి పొట్టును గోరువెచ్చని నీటిలో వేసి పాదాలను ఆ నీటిలో ఉంచితే చాలు. దీనిలోని యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఇన్‌ఫెక్షన్లను దూరం చేస్తాయి.

◆. చాలామందిలో నిద్రలేమి సమస్య ఉంటుంది. దాన్ని తగ్గంచడానికి ఉల్లిపొట్టు ఉపయోగపడుతుంది. దీనిలోనూ పోషకాలూ, ఖనిజాలూ నిండుగా ఉంటాయి. ఒక కప్పు నీటిని వేడి చేసి అందులో ఉల్లిపొట్టు వేసి మూడు నిమిషాలు మరగనివ్వాలి. అందులో కాస్త నిమ్మకాయరసం, తేనె జోడించి ఆరోగ్యకరమైన టీని ఆస్వాదించవచ్చు. ఇది ఇంద్రియాలను శాంతపరిచి, కమ్మని నిద్రని అందిస్తుంది.

ఆ. పొట్టు మరిగించిన నీళ్ల క్రిమిసంహారకంగా పనిచేస్తాయి. గొంతులో నొప్పి, మంటను తొలగిస్తాయి. శ్వాసకోశ సమస్యలు రాకుండా ఉంటాయి. గొంతు ఇన్‌ఫెక్షన్లు రావు.

# ప్రకృతి

భూమిరాపోనలో
వాయుః ఖం
మనోబుద్ధిరేవచ !
అహంకార ఇతీయం మే భిన్నా
ప్రకృతిరష్టధా !!

ఇది భగవత్గీత ఏడవ అధ్యాయములోని నాలుగవ శ్లోకం. దీని అర్థం భూమి నీరు, అగ్ని, వాయువు ఆకాశము, మనస్సు బుద్ధి, అహంకారము అని నా ప్రకృతి ఎనిమిది విధములుగా కలదు దీన్ని అపరా ప్రకృతి అని లేక జడ ప్రకృతి అని అంటారు. ఇది కాక ఈ సంపూర్ణ జగత్తును ధరించునట్టి మరొక ప్రకృతి కలదు అదేయేనా జీవరూప 'పరాప్రకృతి' లే చేతన ప్రకృతి అని తెలిసికో అని శ్రీకృష్ణుడు తదుపరి శ్లోకంలో అర్జుననకు చెబుతాడు. అంటే దేవడిని ఒక నాణెంగా భావిస్తే దాని ఒక వైపు అపరా ప్రకృతి, మరొక్కవైపు పరా ప్రకృతి అపరాప్రకృతిలో భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశము, మనస్సు బుద్ధి, అహంకారము ఉన్నాయి. అవి ఉన్నట్టు అందరూ అంగీకరిస్తారు. అంటే దైవం ఉన్నట్టు అందరూ అంగీకరిసూనతన్నట్లే కదా? ఇక రెండవ వైపు అంటే దైవం కున్న పరాప్రకృతిని కొందరు అంగీకరింపకపోవచ్చు. అంత మాత్రాన వారు నాసికులవుతారా? తమకు తాము నాసికులుగా వారు పేర్కొనవచ్చు, కానీ దైవానికి ఉండే రెండు వైపులనూ చూసినవారు వారిని నాస్తికులుగా పేర్కొని వారిని అవహేళన చేయవచ్చా? దైవానికున్న మరోవైపుని కూడా వారు గ్రహించే విధంగా కృషి చేయాలి. భగవద్గీతా సారాన్ని గ్రోలినవారంతా ప్రతి దాన్ని గుడ్డిగా నమ్మటం కన్నా నాస్తికులుగా ఉండటమే మంచిదంటాడు. ప్రపంచ ప్రఖ్యాత హిందూ ప్రబోధకుడు స్వామి వివేకానంత. నాస్తికులపట్ల ఎంతో ఉదారంగా వనయవహరించి ప్రేమను పంచాడు భగవాన్ సత్యసాయి. దేవుడున్నాడని నమ్మే వారిలో ఎంతరో మోసగాళ్ళున్నారు. దేవడు లేడనే నాస్తికుల్లో ఎందరో పరోపకార పరాయణులున్నారు. హేతువాదులు, నాస్తికులు, ఆస్తికులు ఎవరైతే నేమి? అందరూ భగవంతుని పిల్లలే మేము ఆసికులం అంటూ ఇతరులను మోసగిస్తున్న వారిని ఆయన ప్రేమించాడు. మేము నాస్తికులం అంటూ పరోపకారం చేస్తున్న వారిని ఆయన శిక్షించడు. ఎవరి కర్మకు తగిన ఫలం వారికిస్తాడు.



- రాచమడుగు శ్రీనివాసులు.

ఆధ్యాత్మికం

# మేలు చేసే మునగాకు !

**మునగాకు తింటే ఎముకలు బలంగా మారతాయి. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. ఆహారం చక్కగా జీర్ణమవుతుంది. ఇలా ఈ ఆకు వల్ల బోలెడు ప్రయోజనాలు ఉన్నాయంటూన్నరు నిపుణులు.**



◆ మునగాకులో బీటా కెరోటిన్ దండిగా ఉంటుంది. ఇది కంటి ఆరోగ్యాన్ని కపాడుతుంది.

◆. ఈ ఆకుల నుంచి ఇనుము పుష్కలంగా లభిస్తుంది. కూర, పప్పు, వేపుడు, పొడి.. ఇలా వివిధ రకాలుగా మునగాకును ఆహారంలో చేర్చుకుంటే రక్తహీనత సమస్య ఎదురుకాదు.

◆. పాలతో పోలిస్తే మూడొంతుల క్యాల్షియం ఇందులో అధికంగా ఉంటుంది. 100 గ్రాముల మునగాకు నుంచి దాదాపు నాలుగు వందల మైక్రోగ్రాముల క్యాల్షియం అందుతుంది. దీనినన పొడిలా, కూరల్లో వేసుకుని తీసుకుంటే ఎముక సంబంధ సమస్యలు తలెత్తవు.

◆. మునగాకులోని కొన్ని రసాయనాలు రక్తనాళాలు గట్టిగా మారకుండా చూస్తాయి. వీటిలో ఇన్సులిన్ రెసిస్టెన్స్‌ను తగ్గించే ఔషదగుణాలుంటాయి.

◆. దీనిలోని పీచు ఆహారం త్వరగా జీర్ణమయ్యేందుకు తోడ్పడుతుంది. అంతేకాదు బయటకు పంపేస్తుంది. కాబట్టి ఊబకాయులు తమ ఆహారంలో దీన్ని చేర్చుకోవచ్చు.

◆ ఈ ఆకుల్లో విటమిన్-సి కూడా రక్తపోటును తగ్గిస్తుంది. పీచు రక్తస్థాయిలను క్రమబద్ధీకరిస్తుంది. మధుమేహులు ఎక్కువగా తీసుకుంటే మంచిది. మలబద్ధకంతో బాధపడేవారు ఈ ఆకులను తరచూ తీసుకుంటే సమస్య తగ్గుతుంది.

◆. మునగలోని పైటోకెమికల్స్, పాలీఫినాల్స్ శరీరంలోని మలినాలను బయటకు పంపించి రక్తంలోని ఫ్రీరాడికల్స్‌ను నిర్మూలిస్తాయి.




# అథ్లెట్ నిర్మలా షోరాన్‌పై ఎనిమిదేళ్ల నిషేధం

**న్యూఢిల్లీ:** భారత అథ్లెట్ నిర్మలా షోరాన్‌కు షాక్ తగిలింది. గత ఏడాది డోప్ పరీక్షలో పట్టుబడినందుకు జాతీయ డ్రగ్‌నస నిరోధక సంస్థ ఆమెపై ఎనిమిదేళ్ల నిషేధం విధించింది. గత ఏడాది డోప్ పరీక్షలకు హాజరైన నిర్మల నిషేధిత డ్రగ్స్ తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు. ఆమె రక్తనమూనాను పరీక్షించగా అనబాలిక్ ఆండ్రోజెనిక్ స్టిరాయిడ్స్‌తోపాటు టెస్టోస్టిరాన్ పాజిటివ్ వచ్చినట్లు అధికారులు తెలిపారు. దాంతో నాడాకు చెందిన క్రమశిక్షణ కమిటీ అథ్లెట్‌పై కఠిన చర్యలకు ఉపక్రమించింది. అందువల్లనే ఎనిమిదేళ్ల నిషేధం విధించింది. 2023 ఆగస్టు ఏడవ తేదీనుంచి 2031వరకూ నిర్మలపై నిషేధం కొనసాగుతుందని నాడా తెలిపింది. 400 మీటర్లలో పోటీపడే నిర్మల సస్పెన్షన్‌కు గురికావడం మొదటిసారి కాదు. 2018లో కూడా ఆమె డోప్‌పరీక్షలో చిక్కింది. నిషేధం ముగిసాక ఆ ఏడాది భువనేశ్వర్‌లోనిర్వహించిన జాతీయ అంతర్‌రాష్ట్ర ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంది. 2016లో హైదరాబాద్‌లోజరిగిన 56వ నేషనల్ ఇంటర్‌స్టేట్ సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంది. 41.48 సెకన్ల టైమింగ్‌తోరేసును పూరినతచేసి 2016లో రియో ఒలింపిక్స్ బెర్త్‌ను సాధించింది.

## ఎస్ఎ టి20లో సన్‌రైజర్స్ టీమ్

# ఛాంపియన్




### కావ్య మారన్‌కు అంతులేని ఆనందం

**జోహాన్స్‌బర్గ్:** దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లో సన్‌రైజర్స్ ఈస్టర్న్‌కేప్ ఛాంపియన్‌గా నిలతవడంపై ఆజట్టు ఓనర్ కావ్య మారన్ హర్షం వ్యక్తంచేసింది. వరుసగా రెండు టైటిళ్లు గెలవడం అసాధారణమని తమ ఆటగాళ్లపైన ప్రశంసలు కురిపించింది. ఏకపక్షంగాజరిగిన ఫైనల్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ సన్‌రైజర్నసఈస్టర్న్ కేప్ 89 పరుగులతో డర్బన్ సూపర్‌జెయింట్స్‌ను చిత్తుచేసి టైటిల్‌ను నిలబెట్టుకుంది. ఈ మ్యాచ్‌కు హాజరైన కావ్యమారన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ మ్యాచ్ ఆసాంతం తన జట్టుకు మద్దతు తెలుపుతూ గానయలరీలో సందడిచేసింది. సన్‌రైజర్స్ బ్యాటర్లు బౌండరీలు బాదినపుడు బౌలర్లు వికెట్లు తీసినపుడు ఎగిరి గంతేసింది. చిరునవ్వులతో అభిమానుల మనసులు గెలుచుకుంది. ఇది మాకు రెండో టైటిల్ అని వరుసగా రెండుట్రోఫీలు గెలవడం చాలా ఆనందంగా ఉందని, బ్యాట్, బంతితో మా జట్టు మంచి ప్రదర్శన కనబరిచిందని తెలిపింది. సమిష్టిప్రదర్శనలతో ఈసీజన్ మొత్తం ఆధిపత్యం చెలాయించింది. అదే తీరుతో టైటిల్‌ను సాధించిందని, వరుసగా రెండు టైటిళ్లు అందుకోవడం అసాధారణ మని, ఈ విజయం పట్ల కుర్రాళ్లకూడా ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పింది. బలమైన జట్టుతోనే తలపడ్డామని, చ ఇవరకు విజయాన్ని అందుకుని ఛాంపియన్‌గా నిలవడం సంతోషంగా ఉందని కావ్య చెప్పింది. మ్యాచ్‌లోముందు బ్యాటింగ్‌చేసిన సన్‌రైజర్స్ ఈస్టర్న్‌కేప్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 204 పరుగులు స్కోరుచేసింది. ట్రిస్టన్ స్టబ్స్ 30 బంతుల్లో నాలుగుఫోరులన మూడు సిక్స్‌లతో 56, టామ్ అబెల్ 34 బంతుల్లో ఎనిమిదిఫోర్లు, రెండు సిక్‌నసలతో 55, అర్ధసెంచరీలతో సత్తాచటారు. కెప్టెన్ ఎయిడెన్ మార్క్‌రమ్ 26 బంతుల్లో మూడు ఫోర్లు, రెండుసిక్స్‌లతో 42 పరుగులుచేస్తేజోర్డాన్ హెర్మెన్ 26 బంతుల్లో నాలుగుఫోర్లు సిక్స్‌తో 42పరుగులు చేసాడు. డర్బన్ సూపర్‌జెయింట్స్ బౌలర్లలో కేశవ్‌మహరాజ్ రెండు వికెట్లు, రీస్ టోప్లీ ఒక వికెట్‌తీసాడు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన డర్బన్ సూపర్‌జెయింట్స్ మార్కో జాన్సెన్ 5/30 పరుగులుచేసాడు. ఆ తర్వాత 115పరుగులకే కుప్పకూలి ఘోర పరాజయం చవిచూసింది. జాన్సెన్‌తోపాటు డేనియల్ వోర్రల్, బార్ట్‌మన్ రెండేసి వికెట్లు తీయగా సిమన్ హార్మర్ ఒక వికెట్ తీసాడు.



# మ్యాక్స్‌వెల్ విధ్వంసం

### విండీస్‌తో సిరీస్ గెలిచిన ఆసీస్

**సిడ్నీ:** ఆస్ట్రేలియా విధ్వంసకర బ్యాటర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ చరిత్ర సృష్టించాడు. విధ్వంసకర శతకంతో టి20ల్లో అత్యధిక శతకాలు బాదిన బ్యాటర్‌గా టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ సరసన నిఇచాడు. వెస్టిండీస్‌తో రెండో టి20లో మ్యాక్స్‌వెల్ 50 బంతుల్లోనే తొమ్మిది ఫోర్లు ఏడు సిక్స్‌ల సాయంతో మెరుపుశతకం అందుకున్నాడు. మ్యాక్స్‌వెల్‌కు కెరీర్‌లో ఐదో అంతర్జాతీయ టి20 సెంచరీ. దాంతో అత్యధిక సెంచరీలతో టాప్‌లో ఉన్న రోహిత్‌శర్మ సరసన చేరాడు. అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన బ్యాటర్‌గా మ్యాక్సీ చరిత్రకెక్కాడు. 143 ఇన్నింగ్స్‌లో రోహిత్‌శర్మ ఐదు సెంచరీలు నమోదుచేస్తే గ్లెన్‌మ్యాక్స్‌వెల్ 94 ఇన్నింగ్స్‌లోనే ఈ ఘనత అందుకున్నాడు. టీమిండియా స్టార్ బానయటర్ సూర్యకుమార్ యాదవ్ 47 ఇన్నింగ్స్‌లో నాలుగుసెంచరీలు బాది ఈ జాబితాలోమూడోస్థానంలోకొనసాగుతున్నాడు. ఈ మ్యాచ్‌లో గ్లెన్ మ్యాక్స్‌వెల్ 109 మీటర్ల భారీ సిక్సర్ బాదాడు. ఈ విడియో నెట్టింట వైరల్ అయింది. మ్యాక్స్‌వెల్ 55 బంతుల్లో 12 ఫోర్లు, ఎనిమిది సిక్స్‌లతో 120 నాటౌట్‌గా నిలిచాడు. ముందుగా బ్యాటింగ్‌చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లతకు 241 పరుగుల భారీ స్కోరుచేసింది. టిమ్ డేవిడ్ 14 బంతుల్లో రెండుఫోర్లు, రెండబు సిక్స్‌లతో 31 పరుగులచేసి నాటౌట్‌గానే కొనసాగాడు. మిచెల్‌మార్ష్ 12 బంతుల్లో మూడు ఫోర్లు రెండు సిక్స్‌లతో 29 మెరుపులు మెరిపించాడు. విండీస్ బౌలర్లలో జాసన్ హోల్డర్ 42 పరుగులిచ్చి రెండు వికెట్లు తీస్తే అల్జారీ జోసెఫ్, రొమారియో షెపర్డ్‌లు తలో వికెట్‌తీసారు. లక్ష్యఛేదనకుద ఇగిన వెస్టిండీస్ 110 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లోపడింది. కెప్టెన్ రోవ్‌మన్ పోవెల్ 31 బంతుల్లో ఐదు ఫోర్లు మూడు సిక్స్‌లతో 53 పరుగులుచేసి ఒంటరిపోరాటంచేసాడు. రెండో మ్యాచ్‌లోకూడా విండీస్ లక్ష్యనికి దగ్గరగా వచ్చినా కీలక సమయంలో వికెట్లు నష్టపోయి సిరీస్‌ను కోల్పోయింది. రెండో టి20లో ఆసీస్ నిర్దేశించిన 242 పరుగుల ఛేదనలో విండీస్ 20ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 207 పరుగులుచేసింది. పలితంగా ఆసీస్ 34 పరుగుల తేడాతో విజయం సాధించింది.

## రంజీట్రోఫీని రద్దు చేయాలి

### -బెంగాల్ మంత్రి మనోజ్‌తివారి

**కోల్‌కత్తా:** దేశాళీ క్రికెట్‌లో అత్యంత పురాతనమైన ప్రాముఖ్యత కలిగిన రంజీట్రోఫీని రద్దుచేయాలని బెంగాల్‌క్రీడాశాఖ మంత్రి మనోజ్‌తివారి డిమాండ్‌చేస్తున్నారు. ప్రస్తుతం బెంగాల్‌రంజీజట్టు కెప్టెన్‌గా ఉన్న తివారి కేరళతో రంజీమ్యాచ్ ఆడుతున్న క్రమంలోనే ఎక్స్‌వేదికగా ఆసక్తికర కామెంట్స్‌చేసాడు. వచ్చే సీజన్‌నుంచి రంజీ సీజన్‌ను తొలగించాలని ఈటోర్నీలో అనేక తప్పులు జరుగుతున్నాయని అన్నాడు. ఘనచరిత్రకలిగిన రంజీట్రోఫీలో లోపాలున్నాయని, ఈటోర్నీ ప్రాముఖ్యతను క్రమంగా కోల్పోతున్నదని ఆవేదన వ్యక్తంచేసాడు. వచ్చే కేలండర్ ఇయర్‌నుంచి రంజీట్రోఫీని రద్దుచేయాలి. రంజీట్రోఫీ నిర్వహణ తీరునుచూస్తే అసహనం పెరుగుతోందని అన్నాడు. ఇదే విషయమై తివారి తన ఫేస్‌బుక్‌లైవ్‌లోకూడా ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. బెంగాల్ కేరళతో మానయచ్‌ను ఔట్‌డోర్‌లో ఆడుతోంది. ఈ స్టేడియంలో రెండుజట్ల డ్రెస్సింగ్‌రూమ్‌లు పక్కపక్కనే ఉన్నాయి. దీనితో రెండు జట్లు తమ వ్యూహాలుచర్చించుకోడానికికూడా వీలులేదు. ప్రత్యర్థి టీమ్ ఏం మాట్లాడుతున్నారో ఆవలివైపు ఉన్న డ్రెస్సింగ్‌రూమ్‌లో వినిపడుతోంది. అసలిక్కడ గోప్యత అనేదే లేదన్నాడు. రంజీలు ఆడుతున్న తివారి దేశవాళీతోపాటు అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్‌ప్రకటించినా వారంరోజుల్లోపే యూటర్న్ తీసుకున్నాడు. తివారికి ఇదే ఆఖరి రంజీసీజన్.

## ప్రేయసిని పెళ్లాడిన కివీస్ ఫెర్గుసన్

**ఆక్లాండ్:** న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ లాకీ ఫెర్గుసన్ పెళ్లి చేసున్నాడు. తన గర్ల్‌ఫ్రెండ్ ఎమ్మా కొమోకితో మూడుముళ్ల బంధంలోకి ప్రవేవించాడు. కుటుంబసభునయలు అత్యంత సన్నిహితుల సమక్షంలో ఫెర్గుసన్ కొమోకిల వివాహం ఈనెల రెండోతేదీనే జరిగింది. తన వివాహ ఫోటోలను ఈ కివీస్‌క్రికెటర్ తాజాగా సోషల్‌మీడియాలో పోస్ట్ చేసాడు. మిసెస్ ఫెర్గుసన్‌ను పరిచయం చేస్తున్నా అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. దాంతో న్యూజిలాండ్‌క్రికెటర్లతోపాటు పలువురు మాజీ ఆటగాళ్లు కొత్త జంటకు శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టులు హోరెత్తించారు. సైకోథెరపిస్ట్ అయిన కొమోకి ఫెర్గుసన్‌లు కొంతకాలంనుంచి డేటింగ్‌చేస్తున్నాడు. ఈ ఇద్దరూ ఎట్టకేలకు కొత్త ఏడాదిలో పెళ్లిచేసుకున్నారు. ఇప్పటివరకూ ఫెర్గుసన్ కివీస్ తరపున ఒకే ఒక టెస్టు 65 వన్డేలు, 36 టి20లు ఆడాడు.

## మెస్సీ ఆడకపోవడంతో చైనాలో అర్జెంటీనా మ్యాచ్ రద్దు!



బ్యూనస్ ఏరీస్: ఫుట్‌బాల్ స్టార్ లియోనల్ మెస్సీ నేతృత్వంలోని అర్జెంటీనాకు భారీ షాక్ తగిలింది. హాంకాంగ్‌తో ఎగ్జిబిషన్ మానయచ్‌లో మెస్సీ ఆడకపోవడంతో ఇపుడు ఆజట్టు పెద్దమూల్యమే చెల్లించుకుంది. మెస్సీ గైర్హాజరీని సీరియస్‌గా తీసుకున్న చైనా మార్చిలో జరగాల్సిన అర్జంటీనా పర్యటనను రద్దుచేసింది. ఆదివారం బీజింగ్‌లోని ఫుట్‌బాల్ అసోసియేషన్ ఒక ప్రకటన కూడా విడుదలచేసింది. మార్చిలో ఐవరీ కోస్ట్‌తో జరగాల్సిన అర్జెంటీనా ఫ్రెండ్లీ మ్యాచ్‌లనుమేంనిర్వహించడంలేదని, ఆమ్యాచ్‌లకోసం మేం ప్లాన్‌చేయలేదని మెస్సీ ఆడాల్సిన మ్యాచ్ నిర్వహణకు మేం సిద్ధంగా లేమని బీజింగ్‌ఫుట్‌బాల్ అసోసియేషన్ తెలిపింది. చైనా క్రీడాశాఖ అధికారులు అర్జెంటీనా, నైజీరియా ఫ్రెండ్లీ మ్యాచ్‌ను రద్దుచేసిన మరుసటిరోజే బీజింగ్ ఫుట్‌బాల్ ఈనిర్ణయం తీసుకుంది. షెడ్యూలులో మార్చి 18నుంచి 26 మధ్య అర్జెంటీనా జట్టు చైనాలోఫ్రెండ్లీ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. హాంకాంగ్‌తో జరిగిన ఎగ్జిబిషన్ మానయచ్‌లో ఇంటర్ మియామి కెప్టెన్ మెస్సీ బరిలోకి రాలేదు. ఆతడినిచూసేందుకు వచ్చిన అభిమానులు తీవ్ర నిరాశకు లోనయ్యారు. మెస్సీ ఆడకపోవడంతో టికెట్ డబ్బులు వాపస్ ఇవ్వాలని డిమాండ్‌చేసారు. దాంతోమెస్సీ నొప్పికారణంగా రాలేదని మేనేజ్‌మెంట్ వివరణ ఇచ్చినా ఫ్యాన్స్ మాత్రం సంతృప్తిచెందలేదు. మెస్సీ వెస్సెల్ కోబె క్లబ్‌తో ఆడినాకూడా బీజింగ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ అర్జంటీనా పర్యటనను రద్దుచేసేందుకు మొగ్గుచూపింది.

# కెవైసి ఛీటింగ్ కట్టడికి ఆర్‌బిఐ కొత్త గైడ్‌లైన్స్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** ఇటీవలి కాలంలో పెరిగిపోతున్న బ్యాంకింగ్‌మోసాలపై ఆర్‌బిఐ స్పందించింది. కెవైసి అప్‌డేట్ చేయాలనే పేరుతో జరుగుతున్న సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు పలు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా బ్యాంకు ఖాతాదారులను అప్రమత్తం చేసేందుకు పలు సూచనలు చేసింది. సైబర్ నేరస్థుల బారినపడకుండా ఉండేందుకు ఏం చేయాలి,




ఏం చేయకూడదంటూ గైడ్‌లైన్స్ విడుదల చేసింది. బ్యాంకు ఖాతాదారుడు తన వ్యక్తిగత వివరాలు, గుర్తింపును బ్యాంకుతో పంచుకోవడమే 'నో యువర్ కస్టమర్ (కెవైసి)'. ఖాతా తెరిచినప్పుడు వ్యక్తిగత గుర్తింపు కార్డు, చిరునామా తదితర వివరాలు బ్యాంకుకు సమర్పించాల్సి ఉంటుంది. ఎప్పటికప్పుడు మారే రూల్స్ కారణంగా మరోసారి ఈ వివరాలు సమర్పించాలంటూ బ్యాంకులు కోరే అవకాశం ఉంటుంది. కెవైసి వివరాలు సమర్పించడంలో ఆలస్యం చేస్తే ఖాతాను తాత్కాలికంగా సీజ్ చేయొచ్చు. ఈ నిబంధనను అడ్డుపెట్టుకుని సైబర్ నేరస్థులు రెచ్చిపోతున్నారు. వివిధ మార్గాలలో ఖాతాదారుల వివరాలు తెలుసుకుని వల విసురుతున్నారు. బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పి కెవైసి వివరాలు సమర్పించకపోవడంతో మీ ఖాతాను సీజ్ చేస్తున్నామని బెదిరిస్తారు. వెంటనే కెవైసి అప్‌డేట్ చేసుకోకుంటే ఖాతా నిలిచిపోతుందంటూ అత్యవసర పరిస్థితిని సృష్టిస్తారు. మీరు ఆలోచించుకునేందుకు సమయం ఇవ్వకుండా కన్ఫ్యూజ్ చేసి వ్యక్తిగత వివరాలు లాగేస్తారు. లేదా ఫలానా యాప్ డౌన్ లోడ్ చేసుకుని కెవైసి అప్ డేట్ చేయాలని తొందరపెడతారు. యాప్ డౌన్ లోడ్ చేశారంటే మీ ఖాతాలోని సొమ్మంతా మాయం అవుతుంది. ఎస్ఎంఎస్, ఇ-మెయిల్ ద్వారా కూడా ఈ సందేశాలు పంపించి బోల్తా కొట్టిస్తున్నారు. కెవైసి అప్ డేట్ గురించి ఎటువంటి ఫోన్ కాల్ వచ్చినా వెంటనే రియాక్ట్ కాకుండా నేరుగా మీ బ్యాంకును సంప్రదించాలని ఆర్‌బిఐ సూచిస్తోంది. ఫోన్‌లోనే కెవైసి పూర్తి చేద్దామని అనుకోకుండా బ్యాంకు వరకూ వెళ్లి నిజమో కాదో తెలుసుకోవాలి. అవసరమైన గుర్తింపు పత్రాలతో బ్యాంకులోనే కెవైసి అప్ డేట్ చేసుకోవడం ఉత్తమమని చెబుతోంది. ఆన్‌లైన్ లావాదేవీలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని ఆర్‌బిఐ పేర్కొంది. ఎల్లప్పుడూ మీ బ్యాంకు అధికారిక వెబ్‌సైట్, యాప్‌లలోనే లాగిన్ కావాలని సూచించింది. కస్టమర్ కేర్ ప్రతినిధులతోమాట్లాడేందుకు గూగుల్‌లో కనిపించిన నంబర్లకు కాకుండా బ్యాంకు అధికారిక వెబ్‌సైట్‌లోని నంబర్లను కాంటాక్ట్ కావాలని చెప్పింది. ధ్రువీకరించని మొబైల్ యాప్, అనధికారిక వెబ్ సైట్‌లకు దూరంగా ఉండాలని ఆర్‌బిఐ పేర్కొంది. ఇలాంటి వాటితో మీ వ్యక్తిగత, ఆర్థిక వివరాలు చోరీ అయ్యే అవకాశం ఉందని తెలిపింది.

# పేటిఎం ఇ-కామర్స్ సేవలన్నీ ఇక కొత్త పేరుతోనే..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** ఆర్‌బిఐ పరిమితుల కారణంగా పేటిఎం తీవ్ర సంక్షోభంలో చిక్కుకుపోయింది. వివిధ వ్యాపార సంస్థలు పేటిఎం పేమెంట్స్ బ్యాంకు అకౌంట్స్ వినియోగాన్ని హోల్డ్ చేశాయి. అయితే ఇదంతా జరిగే ముందు కంపెనీ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. పేటిఎం ఇ-కామర్స్ దాని పేరును పై ప్లాట్‌ఫారమ్‌లుగా మార్చుకుంది. ఆన్‌లైన్ రిటైల్ వ్యాపారంలో వాటాను పొందుతున్న ఒఎన్‌డిసిలో విక్రేత ప్లాట్‌ఫారమ్ అయిన బిట్సిలాను కొనుగోలు చేసింది. ఈ నేపథ్యంలో 3 నెలల క్రితమే కంపెనీ





పేరు మార్పుకోసం దరఖాస్తు చేసింది. దీంతో కంపెనీల రిజిస్ట్రార్ నుంచి అనుమతి కూడాలభించింది. 'కంపెనీ పేరు పేటిఎం ఇ-కామర్స్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి పై ప్లాట్ ఫారమ్స్ ప్రైవేట్‌లిమిటెడ్‌గా మార్చబడింది. కంపెనీ నిజానికి పేటిఎం ఇ-కామర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో విలీనం చేయబడింది' అని రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. పేటిఎం ఇ-కామర్స్‌లో ఎలివేషన్ కేపిటల్ అతిపెద్ద వాటాదారు. కాగా దీనికి పేటిఎం వ్యవస్థాపకులు విజయ్ శేఖర్ శర్మ, సాఫ్ట్‌బ్యాంకు, ఈబే మద్దతు కూడా ఉంది. 2020లో ప్రారంభించబడిన ఇన్నోబిట్స్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ని కంపెనీ ఇప్పుడు కొనుగోలు చేసింది. హైపర్‌లోకల్ కామర్స్ సామర్థ్యంతో ఒఎన్‌డిసి విక్రే ప్లాట్‌ఫారమ్‌గా అది పనిచేస్తుంది. ఒఎన్‌డిసిలో మొదటి 3 విక్రయదారుల ప్లాట్‌ఫారమ్‌లలో బిట్సిలా ఒకటి. ఇది ఒఎన్‌డిసిలో మెక్‌డొనాల్డ్స్, బిగ్‌బాస్కెట్ వంటి మార్క్యూ బ్రాండ్‌లకు మద్దతు ఇస్తుంది. 30 కంటే ఎక్కువ నగరాల్లోని 10 వేల స్టోర్‌లలో 600 మిలియన్లకుపైగా ఉత్పత్తులను నిర్వహించడానికి వీలు కల్పిస్తుంది. కిరాణా, ఆహారం, పానీయాలు, ఫ్యాషన్, అందం, వ్యక్తిగత సంరక్షణ, గృహాలంకరణతో సహా వివిధ రంగాల సేవలను ప్లాట్‌ఫారమ్ అందిస్తుంది.

# ఇన్సూరెన్స్ కంపెనీలకు సిబిడిటి షాక్..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** నిబంధనలు కఠినతరం చేయడం సహా టాక్స్ రిటర్నులను ఆదాయపు పన్ను శాఖ క్షుణ్ణంగా ఆడిట్ చేస్తోంది. ఏ చిన్న పొరపాటు చేసినా ఇట్టే పసిగట్టి నోటీసులు పంపిస్తోంది. ఇప్పటికే జిఎస్‌టి ఎగవేతకు

### 25వేల కోట్ల ట్యాక్స్ డిమాండ్‌కు నోటీసులు జారీ



సంబంధించి ఇన్సూరెన్స్ కంపెనీలకు డిజిజిఐ నుంచి నోటీసులు అందాయి. కాగా ఇప్పుడు ఐటి విభాగం వంతు వచ్చింది. ఏప్రిల్ 1, 2023కి ముందు ఏజెంట్లకు అధిక కమీషన్లు చెల్లించి, మినహాయింపులను క్లెయిమ్ చేసిన వివిధ బీమా కంపెనీలకు ఆదాయపు పన్ను విభాగం దిమ్మతిరిగే షాక్ ఇచ్చింది. ఈ వ్యవహారానికి సంబంధించి మార్చి చివరి నాటికి మొత్తం 25వేల కోట్ల విలువైన టాక్స్ డిమాండ్ నోటీసులను పంపే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. 'నిర్దిష్ట సంవత్సరాల్లో బీమా కంపెనీలు చెల్లించిన పన్నును సిబిడిటి తిరిగి మదింపు చేస్తోంది. అవకతవకలు కలిగి ఉన్నట్లు గుర్తించిన సంస్థలకు ఆదాయపు పన్ను శాఖ నోటీసులను పంపే ప్రక్రియలో ఉంది. మార్చి చివరి నాటికి అంద చేయబడతాయి' అని ఆ అధికారి ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్దేశించిన పరిమితికి మించి ఏజెంట్లు, మధ్యవర్తులకు చెల్లించిన అదనపు కమీషన్‌పై ప్రస్తుతం వివాదం నెలకొంది. వీటికి తోడు కొన్ని ఇతర ఖర్చుల రూపంలో బీమా కంపెనీలు చెల్లించే అదనపు కమీషన్‌పైనా కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (డిబిడిటి) విచారణ జరుపుతోంది. ఏప్రిల్ 1, 2023 నుంచి బీమా రంగంలో పారదర్శకతను నిర్ధారించడానికి ఏజెంట్లకు చెల్లించే కమీషన్‌లపై ఐఆర్‌డిఎఐ పరిమితులను ఎత్తివేసింది. అయితే ఇప్పుడు ఐటి విభాగం విచారణ జరిపేది అంతకుముందు యేడాదిల్లో చెల్లించిన వాటి గురించి కావడం విశేషం. ఇదే తరహా వివాదంలో జిఎస్‌టి ఎగవేతకు పాల్పడ్డారంటూ బజాజ్ అలయన్జ్, ఆదిత్య బిర్లా సన్ లైఫ్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్‌తో సహా 15 బీమా కంపెనీలకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జిఎస్‌టి ఇంటెలిజెన్స్ 2,350 కోట్ల మేర నోటీసులు పంపింది.

## వాణిజ్యం

# పేటిఎంకు ఇపిఎఫ్ఒ ఝలక్..ఆర్‌బిఐ ఆంక్షల అమలు..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** కరోనా విజృంభణ వేళ డిజిటల్ పేమెంట్స్ పేరిట పేటిఎం సునామీలా దూసుకొచ్చింది. తక్కువ సమయంలోనే అత్యంత ప్రజాదరణ పొందింది. అయితే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విధించిన ఆంక్షల వల్ల అంతే వేగంగా దాని ప్రతిష్ఠ మసకబారుతోంది. పేటిఎంపేమెంట్స్ బ్యాంకు ద్వారా లావాదేవీలను వివిధ సంస్థల అంగీకరించని పరిస్థితి ఏర్పడింది. పేటిఎం పేమెంట్ బ్యాంకు లిమిటెడ్ ఖాతాలు ఉపయోగించి చేసే డిపాజిట్లు, క్రెడిట్ లావాదేవీలను ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ పరిమితం చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరి 23 నుంచి ఆ బ్యాంకు ఖాతాలతో అనుసంధానించబడిన క్లెయిమ్‌లు ఆమోదించడాన్ని ఆపివేయాలని అన్ని ఫీల్డ్ ఆఫీస్‌లకు ఆదేశాలు జారీచేసింది. ఆర్‌బిఐ నిబంధనల మేరకు ఆంక్షలను అమలు చేయడానికి ఇపిఎఫ్ఒ సిద్ధమైంది. ఈ మేరకు ఓ సర్క్యులర్ జారీ చేసి తన అధికారిక వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. సదరు మార్పు గురించి ఉద్యోగులకు అవగాహన పెంచడానికి ప్రచారం ప్రారంభించాలని సూచించింది. ఫిబ్రవరి 29




తర్వాత పేటిఎం పేమెంట్స్ బ్యాంకు కస్టమర్ ఖాతాలలో డిపాజిట్స్, క్రెడిట్ లావాదేవీలపై ఆర్‌బిఐ పరిమితులు విధించింది. ఈ నేపథ్యంలో పిపిబిఎల్ ద్వారా జరిగే లావాదేవీలను తన నెట్‌వర్క్‌కు దూరంగా ఉంచాలని చూస్తోంది. తన నిర్ణయానికి ఉద్యోగులు సహకరించాలని కోరింది.

# అంబానీ చేతికి మరో కంపెనీ

**ముంబై, ఫిబ్రవరి 11:** దాదాపు యేడాది కాలం నుంచి రిలయన్స్ గ్రూప్ చాలా వేగంగా తన వ్యాపార విస్తరణను అన్ని విభాగాల్లో ముందుకు కొనసాగిస్తోంది. ఈ క్రమంలో అనేక పేరున్న కంపెనీలను విలీనం చేసుకుంటూ వేగంగా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో మరో డీల్ జరగడం విశేషం. ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ రిటైల్ కంపెనీ తాజాగా మరో భారీ డీల్ ఫైనల్ చేసింది. వాస్తవానికి కంపెనీ 82 యేళ్ల రావల్‌గావ్ షుగర్ ఫామ్‌కు చెందిన కాఫీ బ్రేక్ అండ్ పాన్ పసంద్ వంటి మిఠాయి బ్రాండ్‌లను కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించింది. రావల్‌గావ్ షుగర్ ఫామ్స్ మాంగో మూడ్, కాఫీ బ్రేక్, టుట్టి ఫ్రూటీ, పాన్ పసంద్, చోకో క్రీమ్, సుప్రీమ్ వంటి బ్రాంచ్‌లను కలిగి ఉంది. అంబానీ తాజా డీల్ ద్వారా వీటికి సంబంధించిన ట్రేడ్‌మార్క్‌లు, తయారీ రెసిపీ, ఇతర హక్కులను డీల్ కింద రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ (ఆర్‌సిపిఎల్) దక్కించుకుంది. ఆర్‌సిపిఎల్ అనేది రిలయన్స్ గ్రూప్ రిటైల్ యూనిట్ అయిన రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ అనుబంధ సంస్థ. తాజా డీల్ విలువ దాదాపు రూ.27 కోట్లకు జరిగింది. దీంతో కంపెనీకి చెందిన బ్రాండ్‌ల ట్రేడ్‌మార్క్‌లు, మేధో సంపత్తి హక్కులను అంబానీ సంస్థకు బదిలీ చేసేందుకు డైరెక్టర్ల బోర్డు ఆమోదించిందని స్టాక్ మార్కెట్‌కు ఇచ్చిన సమాచారంలో రావల్‌గావ్ షుగర్ ఫామ్ తెలిపింది. అయితే రావల్‌గావ్ షుగర్ ప్రతిపాదిత ఒప్పందం



తర్వాత కూడా ఆస్తి, భూమి, ప్లాంట్, భవనం, పరికరాలు, యంత్రాలు వంటి ఇతర ఆస్తులన్నీ తమ వద్దే ఉంటాయని తెలిపింది. ఇటీవలి సంవత్సరాల్లో మార్కెట్లో పెరిగిన పోటీ కారణంగా తమ మిఠాయి వ్యాపారాన్ని కొనసాగించడం కష్టతరంగా మారడంతో కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడైంది. అలాగే మార్కెట్లో చాలా వాటాను కంపెనీ కోల్పోయిన విషయం విదితమే. స్టాక్ మార్కెట్లో లిస్టెడ్ కంపెనీ అయిన రావల్‌గావ్ షుగర్ షేర్లు రూ.785 స్థాయి వద్ద కొనసాగుతున్నాయి. అంబానీకి చెందిన రిలయన్స్ ఈ కంపెనీని కొనుగోలు చేస్తున్నట్లు తెలియడంతో షేర్లలో ఒక్కసారిగా బూమ్ కనిపించింది. నవంబర్ నెలలో ఈ షేరు ధర రూ.1,157.25కి పెరిగింది. ఇది స్టాక్‌లో యేడాది గరిష్ట ధరగా నిలిచింది. అలాగే మారినచ 2023లో కంపెనీ షేరు ధర యేడాది కనిష్టమైన రూ.596.20కి చేరుకుంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.